పేజీలు :12
వెల :5/-
జాతీయ తెలుగు దినపత్రిక www.mediatodaydaily.com
# మీడియా టుడే
మన మీడియా - మన సమాజం
Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Rajamandri, Chittur, Visakhapatnam prakasham
సంపుటి : 01 సంచిక : 45 శనివారం 16-5-2026 పేజీలు 12 వెల 5/-

## భారత్‌కు నాలుగు కీలక లక్ష్యాలు: మోదీ

**ఒలింపిక్స్ నిర్వహణపై ప్రత్యేక ఆకాంక్ష**
**ప్రపంచ ఆర్థిక శక్తిగా ఎదగాలి**
**సాంకేతిక రంగంలో వేగంగా పురోగతి**



**న్యూఢిల్లీ మే 16 మీడియా టుడే**
భారత దేశ భవిష్యత్తు అభివృద్ధి, ప్రపంచ స్థాయిలో మరింత బలమైన స్థానాన్ని సంపాదించాలనే లక్ష్యంతో దేశానికి నాలుగు అతిపెద్ద ఆకాంక్షలు ఉన్నాయని ప్రధాని నరేంద్ర మోదీ వెల్లడించారు. నెదర్లాండ్స్‌లోని హేగ్ నగరంలో భారతీయులతో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో పాల్గొన్న ఆయన దేశ ప్రగతి, ఆర్థిక లక్ష్యాలు, సాంకేతిక అభివృద్ధి, ప్రజాస్వామ్య వ్యవస్థ బలోపేతం వంటి అనేక కీలక అంశాలపై విస్తృతంగా మాట్లాడారు. భారతీయుల ఆశయాలు అపరిమితమని, వాటిని సాధించేందుకు దేశం కూడా అదే స్థాయిలో కృషి చేస్తోందని ప్రధాని పేర్కొన్నారు. దేశ ప్రజల ఆశలు, యువత కలలు, సాంకేతిక అభివృద్ధి, ఆర్థిక ప్రగతి అన్నీ కలిసి భారత భవిష్యత్తును తీర్చిదిద్దుతున్నాయని అన్నారు. ప్రపం చంలో అభివృద్ధి చెందిన దేశాల సరసన భారత్ నిలవాలంటే పెద్ద లక్ష్యాలు అవసరమని వ్యాఖ్యానించారు. ఈ సందర్భంగా దేశానికి ఉన్న నాలుగు ప్రధాన లక్ష్యాలను ప్రధాని వివరించారు. భారతదేశంలో ఒలింపిక్ క్రీడలను నిర్వహించడం మొదటి లక్ష్యమని తెలిపారు. ప్రపంచ స్థాయి క్రీడా వేదికలను దేశంలో ఏర్పాటు చేసి అంతర్జాతీయ క్రీడలకు కేంద్రంగా భారత్ ఎదగాలని ఆకాంక్షించారు. క్రీడా రంగంలో యువత ప్రతిభను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం ఇప్పటికే అనేక కార్యక్రమాలు అమలు చేస్తోందన్నారు రెండో లక్ష్యంగా ప్రపంచ స్థాయి తయారీ కేంద్రంగా భారత్‌ను తీర్చిదిద్దడమేనని ప్రధాని చెప్పారు. ప్రపంచ వ్యాప్తంగా తయారీ రంగంలో భారత్ ప్రధాన పాత్ర పోషించే దిశగా అడుగులు వేస్తోందని పేర్కొన్నారు. పరిశ్రమల అభివృద్ధి, పెట్టుబడుల ఆకర్షణ, కొత్త సాంకేతికతల వినియోగం ద్వారా దేశ ఆర్థిక వ్యవస్థ మరింత బలోపేతం అవుతోందన్నారు. మూడో లక్ష్యంగా గ్రీన్ ఎనర్జీ రంగంలో ప్రపంచానికి మార్గదర్శక దేశంగా భారత్ ఎదగాలని ఆకాంక్షిస్తున్నట్లు మోదీ తెలిపారు. పర్యావరణ పరిరక్షణతో పాటు ప్రత్యామ్నాయ ఇంధన వనరుల వినియోగంపై దేశం వేగంగా ముందుకు సాగుతోందన్నారు. సౌరశక్తి, పవనశక్తి, హరిత విద్యుత్ ఉత్పత్తి వంటి రంగాల్లో భారత్ ఇప్పటికే గణనీయమైన పురోగతి సాధిం చిందని పేర్కొన్నారు. నాలుగో ప్రధాన లక్ష్యంగా ప్రపంచ ఆర్థిక శక్తిగా భారత్ ఎదగాలని ప్రధాని వివరించారు. ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో కీలక పాత్ర పోషించే దేశంగా భారత్ అభివృద్ధి చెందుతోందన్నారు.

# జైలుకు బండి భగీరథ్

**టీజీపీఏ వద్ద అరెస్టు చేశామన్న పోలీసులు.. పేట్‌బషీరాబాద్ పీఎస్‌కు తరలింపు**
**డీసీపీ ఆధ్వర్యంలో రెండున్నర గంటలపాటు విచారణ**
**వైద్య పరీక్షల అనంతరం మెజిస్ట్రేట్ ఎదుట హాజరు**
**14 రోజుల రిమాండ్.. చర్లపల్లి జైలుకు తరలింపు**
**ఉదయం నుంచే 'ఆపరేషన్ భగీరథ్' పేరిట వేట**
**లుకౌట్ నోటీసు జారీ.. విమానాశ్రయాల్లో అప్రమత్తం**
**భగీరథ్ బంధువులు, స్నేహితుల ఇళ్లలో సోదాలు**
**కేంద్ర మంత్రి బండి సంజయ్ ఇంట్లో గాలింపు**
**సంజయ్ బంధువులు, భగీరథ్ స్నేహితులను స్టేషన్‌కు పిలిపించి విచారించిన పోలీసులు**



**హైదరాబాద్, మే 16 మీడియా టుడే**
పోక్సో కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమారుడు బండి భగీరథ్‌ను సైబరాబాద్ పోలీసులు శనివారం రాత్రి అరెస్టు చేశారు. నార్సింగి పరిధిలోని టీఎస్‌పీఏ వద్ద రాత్రి 8:15 గంటలకు భగీరథ్‌ను అరెస్టు చేసినట్లు, విచారణ నిమిత్తం ఎస్‌వోటీ పోలీసుల బృందం అతణ్ని పేట్‌బషీరాబాద్ పోలీస్‌స్టేషన్‌కు తరలించినట్లు సైబరాబాద్ పోలీసు కమిషనర్ ఎం.రమేష్ తెలిపారు. శనివారం రాత్రి 9:05 గంటలకు బండి భగీరథ్ ముఖానికి మాస్కు, తెల్లని హుడీ ధరించి పేట్‌బషీరాబాద్ పోలీస్‌స్టేషన్‌కు చేరుకున్నాడు. మఫ్టీలో ఉన్న పోలీసుల సమక్షంలో నాలుగు వాహనాల్లో ఐదుగురు న్యాయవాదులతో కలిసి పోలీసుల ఎదుట హాజరయ్యాడు. భగీరథ్ వచ్చిన ఐదు నిమిషాలకు విచారణాధికారి, కూకట్‌పల్లి డీసీపీ రితిరాజ్ పోలీస్‌స్టేషన్‌కు చేరుకున్నారు. రెండున్నర గంటలపాటు భగీరథ్‌ను విచారించారు. అనంతరం వైద్య పరీక్షలు నిర్వహించి.. అర్ధరాత్రి మేడ్చల్ జిల్లా మెజిస్ట్రేట్ ఎదుట హాజరుపరిచారు. కేసు పూర్వాపరాలను, పోలీసుల రిపోర్టును పరిశీలించిన మెజిస్ట్రేట్ భగీరథ్‌కు 14 రోజుల రిమాండ్ విధించారు. అనంతరం పోలీసులు అతణ్ని చర్లపల్లి జైలుకు తరలించారు. దీంతో శనివారం ఉదయం నుంచి బండి భగీరథ్ అరెస్టుపై నెలకొన్న ఉత్కంఠ వీడింది. తొలుత తానే స్వయంగా పోలీసుల ఎదుట లొంగిపోతానన్న సంకేతాలు భగీరథ్ నుంచి పోలీసు వర్గాలకు అందినట్లు తెలిసింది. ఇందుకు తగ్గట్లుగానే ఉదయం పేట్‌బషీరాబాద్ పోలీస్‌స్టేషన్ వద్ద బారికేడ్లు ఏర్పాటు చేసి, రెట్టింపు సిబ్బందితో కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టారు. అయితే అనూహ్య రీతిలో పోలీసులే అతణ్ని అరెస్టు చేశారు. బండి భగీరథ్ పోలీసుల ఎదుట లొంగిపోతున్నాడని శనివారం ఉదయం నుంచి ప్రచారం జరిగింది. దాంతో పేట్ బషీరాబాద్ పోలీస్‌స్టేషన్ వద్ద తీవ్ర ఉత్కంఠ నెలకొంది. పోలీసులు ముందుగానే రోడ్డుపై ఎలాంటి ఇబ్బందుల్లేకుండా పీఎస్ ఎదుట బారికేడ్లు ఏర్పాటు చేశారు. భగీరథ్ పోలీసుల ఎదుట లొంగిపోతే పంచనామా నిర్వహించగానికిగాను కుత్బుల్లాపూర్ రెవెన్యూ కార్యాలయం రికార్డు అసిస్టెంట్ బాలప్రసాద్, వీఆర్ఏ.. మధ్యాహ్నం నుంచి పోలీస్‌స్టేషన్ వద్దే వేచి ఉన్నారు. వీరితోపాటు.. భగీరథ్‌ను మెజిస్ట్రేట్ ముందు హాజరుపరచడానికి తీసుకెళ్లే ముందు వైద్య పరీక్షలు నిర్వహించడానికిగాను ఇద్దరు ప్రభుత్వ వైద్యులు రాత్రి 8:00 గంటలకు (భగీరథ్ పోలీస్ స్టేషన్‌కు చేరుకోవడానికి అరగంట ముందే) వచ్చినట్లు తెలిసింది. మరోవైపు సాయంత్రం 6:30 నుంచి పోలీస్‌స్టేషన్ గేట్లు మూసివేశారు. మీడియాను లోపలికి అనుమతించలేదు. మొత్తమ్మీద శనివారం ఉదయం నుంచి రాత్రి 9 గంటల వరకు పోలీస్‌స్టేషన్ వద్ద మీడియా ప్రతినిధులు పెద్ద సంఖ్యలో వేచి ఉండటంతో తీవ్ర ఉత్కంఠ నెలకొంది. రాత్రి 9:05 గంటలకు మేడ్చల్ రోడ్డు మార్గం గుండా భగీరథ్ పీఎస్‌కు చేరుకున్నారు.

**రెండున్నర గంటలపాటు విచారణ..**
శనివారం రాత్రి పోలీస్‌స్టేషన్‌కు వచ్చిన బండి భగీరథ్‌ను విచారణ పర్యవేక్షణాధికారి రితిరాజ్ బృందం రెండున్నర గంటలపాటు విచారించారు. "పోక్సో కేసు బాధితురాలు ఎంతకాలంగా పరిచయం? ఎలా పరిచయం? మీ మధ్య ఎలాంటి స్నేహం ఉంది? బాధితురాలిపై అత్యాచారానికి పాల్పడ్డారా? ఆమె మైనర్ అని తెలియదా? ఘటనా స్థలంలో అసలేం జరిగింది? బాధితురాలు సమర్పించిన ఆధారాలకు మీ సమాధానమేంటి? కేసు నమోదైన విషయం తెలిసిన తర్వాత చట్టానికి దొరక్కుండా ఎందుకు తప్పించుకున్నారు?" అంటూ పోలీసులు భగీరథ్‌పై ప్రశ్నల వర్షం కురిపించి సమాధానాలు రాబట్టడంతోపాటు అతని స్టేట్‌మెంట్‌ను రికార్డు చేశారు. డీసీపీ రితిరాజ్ వెంట ఎస్‌వోటీ డీసీపీ శోభన్, పేట్‌బషీరాబాద్ ఏసీపీ శంకర్‌రెడ్డి, ఇన్‌స్పెక్టర్ విజయ్‌వర్ధన్ ఇతర పోలీస్ బృందం ఉన్నారు. కాగా, నిందితుడు నేరాన్ని అంగీకరించినట్లు పోలీసులు తెలిపారు. అతనికి వైద్య పరీక్షలు నిర్వహించి మేడ్చల్ జిల్లా మెజిస్ట్రేట్ ఇంటి వద్ద హాజరుపరిచారు. అయితే, భగీరథ్ న్యాయపోరాటం చేస్తున్నాడని అతని తరపు న్యాయవాది కరుణాసాగర్ అన్నారు. అతను ఎలాంటి తప్పు చేయలేదన్నారు. తామే భగీరథ్‌ను ఎస్‌ఓటీ పోలీసులకు అప్పగించామని, వారు పేట్‌బషీరాబాద్ పోలీసులకు అప్పగించారని తెలిపారు. పూర్తి విచారణకు సహకరిస్తామన్నారు. త్వరలోనే బెయిల్ పిటిషన్ వేస్తామని, భగీరథ్‌ను నిర్దోషిగా బయటకు తీసుకువస్తామని చెప్పారు. బండి భగీరథ్ పోలీసు విచారణకు హాజరు కాకపోవడం, అతనికి ముందస్తు బెయిల్ విషయంలో ఎలాంటి రక్షణ కల్పించని విధంగా శుక్రవారం హైకోర్టులో ఆదేశాలు రావడంతో శనివారం తెల్లవారుజాము నుంచే పోలీసులు అతని కోసం వేట ముమ్మరం చేశారు. ఆపరేషన్ భగీరథ్ పేరిట అతణ్ని పట్టుకోవడం కోసం దేశవ్యాప్తంగా పలు ప్రాంతాల్లో సైబరాబాద్ స్పెషల్ టీమ్స్ శనివారం ఉదయం నుంచి తీవ్ర స్థాయిలో గాలింపు చేపట్టాయి. హైదరాబాద్, ఢిల్లీ, కరీంనగర్, పుణె, బెంగళూరులో 14 పోలీసు బృందాలు భగీరథ్ కోసం రంగంలోకి దిగాయి.

## వాణిజ్య శాఖలకు ఒకే సమగ్ర కేంద్రం

**ముంబైలో కొత్త కార్యాచరణ దిశ**
**నలభై ఆరు సంస్థలకు ఒకే వేదిక**
**ఎగుమతుల లక్ష్యంపై కేంద్రం దృష్టి**



**ముంబై, మే 16 మీడియా టుడే**
దేశ వాణిజ్య, పరిశ్రమల వ్యవస్థను మరింత సమర్థవంతంగా తీర్చిదిద్దే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం కీలక చర్యలకు శ్రీకారం చుడుతోంది. ముంబైలో వాణిజ్య, పరిశ్రమలకు సంబంధించిన అన్ని కార్యాలయాలను ఒకే సమగ్ర కేంద్రం కింద తీసుకురావాలనే దూరదృష్టి ప్రణాళికను కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్ ప్రకటించారు. పరిపాలనా సామర్థ్యాన్ని పెంచడం, సమయం ఆదా చేయడం, వ్యయాలను తగ్గించడం ఈ కార్యక్రమ ప్రధాన ఉద్దేశమని తెలిపారు. ఈ ప్రతిపాదన ప్రకారం ప్రస్తుతం వేర్వేరు ప్రాంతాల్లో పనిచేస్తున్న మొత్తం నలభై ఆరు సంస్థలను ఒకే ప్రాంగణంలో ఏర్పాటు చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. ఈ విధానం ద్వారా పరిపాలనా వ్యవస్థ మరింత సులభతరం అవుతుందని అధికారులు అంచనా వేస్తున్నారు. ఒకే కేంద్రంలో కార్యాలయాలు ఉండటం వల్ల సంస్థల మధ్య సమన్వయం పెరుగుతుందని, పనుల నిర్వహణ వేగవంతం అవుతుందని కేంద్ర మంత్రి పేర్కొన్నారు. అధికారుల మధ్య పరస్పర సంబంధాలు మెరుగుపడటంతో నిర్ణయ ప్రక్రియ కూడా సులభతరం అవుతుందని అభిప్రాయపడ్డారు. పరిపాలనా వ్యయాలను తగ్గించడంలో ఈ నిర్ణయం కీలకంగా మారుతుందని తెలిపారు. వేర్వేరు కార్యాలయాల నిర్వహణకు అయ్యే ఖర్చులు తగ్గడంతో పాటు ప్రభుత్వానికి కూడా గణనీయమైన ఆదా కలుగుతుందని వెల్లడించారు. ప్రజలకు కూడా ఈ విధానం ప్రయోజనకరంగా ఉంటుందని మంత్రి వివరించారు. వేర్వేరు ప్రాంతాలకు ప్రయాణించాల్సిన అవసరం తగ్గిపోవడంతో సమయం, ఇంధనం ఆదా అవుతుందని పేర్కొన్నారు. ప్రజలకు అవసరమైన సేవలు ఒకే ప్రాంతంలో అందుబాటులోకి రావడం ద్వారా సౌలభ్యం పెరుగుతుందని తెలిపారు. ఇంధన వినియోగం తగ్గడంతో పాటు పర్యావరణ పరిరక్షణకు కూడా ఈ నిర్ణయం తోడ్పడుతుందని పేర్కొన్నారు. నగరాల్లో ట్రాఫిక్ ఒత్తిడి తగ్గే అవకాశం కూడా ఉందని అభిప్రాయపడ్డారు. దేశ ఎగుమతుల లక్ష్యాలను సాధించడంలో కూడా ఈ ప్రణాళిక కీలక పాత్ర పోషించనుందని కేంద్ర ప్రభుత్వం భావిస్తోంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో లక్ష కోట్ల డాలర్ల ఎగుమతుల లక్ష్యాన్ని చేరుకోవడంతో పాటు రెండు వేల ముప్పై నాటికి రెండు లక్షల కోట్ల డాలర్ల ఎగుమతుల లక్ష్యాన్ని సాధించేందుకు ఈ చర్యలు దోహదపడతాయని మంత్రి పేర్కొన్నారు. దేశ వాణిజ్య రంగాన్ని మరింత పోటీతత్వంతో ముందుకు తీసుకెళ్లేందుకు ప్రభుత్వం పలు సంస్కరణలు అమలు చేస్తోందని పీయూష్ గోయల్ తెలిపారు. భారత ఆర్థిక వ్యవస్థను ప్రపంచ స్థాయిలో మరింత బలోపేతం చేసే దిశగా చర్యలు కొనసాగుతున్నాయని వెల్లడించారు.

# తైవాన్ కోసం చైనాతో యుద్ధం చేయలేం!

**15 వేల కిలోమీటర్లు వెళ్లి శక్తిమంతమైన దేశంతో తలపడలేం..**
**అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటన**
**చైనా ఇచ్చిన బహుమతులను చెత్తబుట్టలో వేసి వెళ్లిన ట్రంప్ బృందం**
**వాటిని గూఢచర్యానికి చైనా వాడే ప్రమాదం ఉందనే ఈ చర్య**



**వాషింగ్టన్, మే 16: మీడియా టుడే**
చైనా–తైవాన్ వివాదంపై అమెరికా అధ్యక్షుడు ట్రంప్ కీలక ప్రకటన చేశారు. తైవాన్ కోసం 15 వేల కిలోమీటర్లు వెళ్లి చైనాతో యుద్ధం చేయలేమని పేర్కొన్నారు. ఈ విషయంలో పరిస్థితులన్నీ చైనాకే అనుకూలంగా ఉన్నాయని తెలిపారు. చైనాలో రెండురోజుల పర్యటన ముగించుకొని అమెరికా చేరుకొన్న ఆయన.. శుక్రవారం (స్థానిక కాలమానం) ఫాక్స్‌న్యూస్ వార్తా సంస్థకు ఇంటర్వ్యూ ఇచ్చారు. 'తైవాన్ అంశం చాలా క్లిష్టమైనది. చైనా చాలా శక్తిమంతమై, పెద్ద దేశం. తైవాన్ చాలా చిన్న ద్వీపం. అది చైనాకు 150 కిలోమీటర్ల దూరంలోనే ఉంది. మేము 15 వేల కిలోమీటర్ల దూరంలో ఉన్నాం. అదే అసలు సమస్య. ఒకదేశ స్వాతంత్ర్యం కోసం 15 వేల కిలోమీటర్లు వెళ్లి ఒక శక్తిమంతమైన దేశంతో యుద్ధం చేయలేం. చైనా, తైవాన్‌లు సంయమనంతో వ్యవహరించాలి' అని సూచించారు. చైనా పర్యటనలో ఆ దేశ నేతలతో తాను జరిపిన చర్చల్లో ఎక్కువ సమయం తైవాన్‌పైనే గడిచిందని తెలిపారు. అయితే, చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్‌తో చర్చలు జరిపిన తర్వాత కూడా తైవాన్ విషయంలో అమెరికా వైఖరి ఏమీ మారలేదని ట్రంప్ పేర్కొన్నారు. 'నేను అమెరికా అధ్యక్షుడిగా ఉన్నంతకాలం తైవాన్‌పై చైనా దాడి చేయకపోవచ్చు. నేను ఇక్కడ లేకపోతే.. దాడి జరగొచ్చు' అని పేర్కొన్నారు. జిన్‌పింగ్‌తో సుహృద్భావ వాతావరణంలో చర్చలు జరిగాయని తెలిపారు. 'అమెరికా–చైనా గొప్ప దేశాలు (జీ–2)' అని వ్యాఖ్యానించారు. గత అమెరికా అధ్యక్షుల తప్పుడు విధానాల వల్లే చిన్న ద్వీపమైన తైవాన్ నేడు చిప్‌ల తయారీకి హబ్‌గా మారిందని ట్రంప్ విమర్శించారు. అమెరికా చిప్‌ల పరిశ్రమను తైవాన్ దొంగిలించిందన్నారు. రెండు రోజుల చైనా పర్యటనలో ట్రంప్‌కు ఆతిథ్య దేశం ఇచ్చిన బహుమతులన్నీ అక్కడే చెత్తబుట్టలో వేసి స్వదేశానికి వెళ్లారు. ట్రంప్‌తోపాటు ఆయన అనుచర గణానికి, ఆయనతోపాటు వెళ్లిన అమెరికా పారిశ్రామిక దిగ్గజాలకు చైనా అధికారులు అందించిన బహుమతులు, గుర్తింపు కార్డులు, ఇతర వస్తువులన్నీ ట్రంప్ అధికారిక విమానం ఎయిర్‌ఫోర్స్ వన్ వద్ద ఏర్పాటుచేసిన చెత్తబుట్టలో పడేసినట్లు న్యూయార్క్ పోస్ట్ వార్తా సంస్థకు చెందిన వైట్‌హౌస్ ప్రతినిధి ఎమిలీ గూడిన్ తెలిపారు. 'చైనా అధికారులు ఇచ్చిన ప్రతి వస్తువును అమెరికా సిబ్బంది మా నుంచి తీసేసుకున్నారు. విమానాశ్రయంలో ఎయిర్‌ఫోర్స్ వన్ విమానం పక్కన ఉన్న చెత్తబుట్టలో వాటిని పడేశారు. ఆ వస్తువుల్లో చైనా గూఢచర్యం, హ్యాకింగ్‌కు సంబంధించిన డివైస్?లు అమర్చి ఉంటుందన్న అనుమానంతోనే ఇలా చేశారు' అని ఎమిలీ ట్వీట్ చేశారు. గతంలో కూడా ఇలాంటి ఘటనలు జరిగినప్పటికీ ఈసారి బహిరంగంగానే చైనా వస్తువులను చెత్తబుట్టలో వేసినట్లు తెలిపారు. మరోవైపు ట్రంప్ బృందం చైనాలో అడుగు పెట్టినప్పటి నుంచి తిరిగి వచ్చే వరకు వారి రెగ్యులర్ ఫోన్లను కాకుండా హ్యాకింగ్‌కు వీలు కాని బర్నర్ ఫోన్లను వాడారు.

## గ్రీన్ గాంధీనగర్ లక్ష్యంపై అమిత్ షా సమీక్ష


**వృక్షారోపణ పనులపై సమీక్ష సమావేశం**
**మూడేళ్లలో భారీగా మొక్కల నాటకం**
**చెరువుల అనుసంధానంపై విస్తృత చర్చ**



**గాంధీనగర్, మే 16 మీడియా టుడే**
గాంధీనగర్ లోక్‌సభ నియోజకవర్గంలో వృక్షారోపణ, చెరువుల పునరుద్ధరణ కార్యక్రమాలు కొత్త గుర్తింపుగా మారాయని కేంద్ర హోంమంత్రి అమిత్ షా పేర్కొన్నారు. గత మూడు సంవత్సరాలుగా నిరంతరంగా చేపడుతున్న పర్యావరణ కార్యక్రమాలు మంచి ఫలితాలు ఇస్తున్నాయని తెలిపారు. 'గ్రీన్ లోక్‌సభ – గాంధీనగర్ లోక్‌సభ' సంకల్పంలో భాగంగా కొనసాగుతున్న వృక్షారోపణ కార్యక్రమాలపై అమిత్ షా సమీక్ష సమావేశం నిర్వహించారు. పర్యావరణ పరిరక్షణ లక్ష్యంతో చేపడుతున్న చర్యల పురోగతిని అధికారులతో చర్చించారు. గత మూడు సంవత్సరాల్లో గాంధీనగర్ లోక్‌సభ పరిధిలో సుమారు ఒకటిన్నర కోట్ల మొక్కలు నాటినట్లు ఆయన వెల్లడించారు. విస్తృత స్థాయిలో చేపట్టిన ఈ కార్యక్రమాల కారణంగా నియోజకవర్గ సగటు ఉష్ణోగ్రతలో రెండు నుంచి మూడు డిగ్రీల వరకు తగ్గుదల నమోదైందని పేర్కొన్నారు. పర్యావరణ పరిరక్షణకు వృక్షారోపణ అత్యంత అవసరమని, దీర్ఘకాలిక ప్రణాళికలతో చేపడుతున్న కార్యక్రమాలు భవిష్యత్ తరాలకు మేలు చేస్తాయని అమిత్ షా అభిప్రాయపడ్డారు. ఈ సమావేశంలో గాంధీనగర్ లోక్‌సభ పరిధిలోని చెరువుల అనుసంధానంపై కూడా విస్తృతంగా చర్చించారు. నీటి వనరుల సంరక్షణ, భూగర్భ జలాల పెంపు, సాగునీటి సామర్థ్యం మెరుగుదల వంటి అంశాలపై అధికారులతో సమగ్ర సమీక్ష నిర్వహించారు. పర్యావరణ పరిరక్షణ, నీటి వనరుల అభివృద్ధి కలిపి ప్రాంత సమగ్రాభివృద్ధికి దోహదం చేస్తాయని అమిత్ షా పేర్కొన్నారు. గ్రీన్ గాంధీనగర్ లక్ష్యాన్ని మరింత విస్తృతంగా అమలు చేయాలని సూచించినట్లు సమాచారం.

# పాల్వంచలో మద్యం మాఫియా రాజ్యాం!

- ఒక్కో సీసాపై రూ. 60 అదనం.. సామాన్యుడి జేబుకు చిల్లు
- బెల్ట్ షాపుల దందా.. అధికారుల 'మామూళ్ల' రక్షణ కవచం
- 'నరసింహా' ఆజ్ఞ.. 'సు(రా)సుడు' అమలు - వెనుక మద్యం డాన్ (గ్రో)పరి(పా)టి రక్షణ




భద్రాద్రి కొత్తగూడెం: మే 16 మీడియా టుడే భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ ప్రాంతంలో మద్యం సిండికేట్ ఆగడాలు హద్దులు దాటుతున్నాయి. చట్టం తన పని తాను చేసుకుపోవాల్సింది పోయి, సిండికేట్ ఆజ్ఞలకు తలొగ్గుతోందనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. "నరసింహా సు(రా)సుడు అమలు చేస్తారు. ఈ ప్రాంతంలో మద్యం అక్రమ దందాకు నిలువుటద్దంగా మారింది. ఈ మొత్తం వ్యవహారం వెనుక (గ్రో)పరి(పా)టి మద్యం సిండికేట్ డాన్ అండదండలు ఉన్నాయన్నది బహిరంగ రహస్యం.

**'నేనే రాజు.. నేనే మంత్రి'**

పాల్వంచ, పెద్దమగుడి, ములకలపల్లి మండలాలను తన గుప్పిట్లోకి తీసుకున్న ఈ సిండికేట్, ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కి సొంత చట్టాలను అమలు చేస్తోంది. ఊరు, వాడ అనే తేడా లేకుండా బెల్ట్ షాపులను విస్తరించి, మద్యం ఏరులై పారేలా చేస్తోంది. అడ్డుకోవాల్సిన యంత్రాంగం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తుండటంతో సిండికేట్ నిర్వాహకులు 'నేనే రాజు.. నేనే మంత్రి' అన్నట్లుగా వ్యవహరిస్తున్నారు.

**స్టిక్కర్ ఉంటేనే విక్రయం.. ఎంఆర్పీకి మంగళం!**

నిబంధనల ప్రకారం ఎంఆర్పీ ధరకు మద్యం విక్రయించాలి. కానీ ఇక్కడ సిండికేట్ బెల్ట్ షాపు లతో కూమ్మక్కు అయి ఒక్కో బాటిల్‌పై అదనంగా రూ. 60 వసూలు చేస్తూ సామాన్యులను నిలువు దోపిడీ చేస్తున్నారు. వైన్ షాపులు, బార్ల నుండి సరఫరా అయ్యే బాటిళ్లకు ప్రత్యేక 'స్టిక్కర్లు' ఉంటేనే గ్రామాల్లో విక్రయించేలా నిబంధన పెట్టారంటే పరిస్థితి ఎంత తీవ్రంగా ఉందో అర్థం చేసుకోవచ్చు. పాఠశాలలు, గుడులు, ఆసుపత్రుల పరిసరాల్లో కూడా మద్యం ఏరులై పారుతోంది.

**మామూళ్ల మత్తులో ఆబ్కారి శాఖ?**

ఈ అక్రమ దందా ఇంత బహిరంగంగా సాగుతున్నా అధికారులు ఎందుకు మౌనంగా ఉన్నారనే ప్రశ్నకు 'మామూళ్లు' అనే సమాధానం వినిపిస్తోంది. అధికారుల నెలవారీ వేతనాల కంటే ఈ మామూళ్ల ద్వారా వచ్చే ఆదాయమే పదిరెట్లు ఎక్కువగా ఉండటంతో, వారు సిండికేట్‌కు రక్షణ కవచంగా మారుతున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. అప్పుడప్పుడు నామమాత్రపు దాడులు చేసి చేతులు దులుపుకుంటున్నారే తప్ప, అసలు సూత్రధారులను మాత్రం టచ్ చేయడం లేదని ప్రజలు మండిపడుతున్నారు.

**ఏసీబీ రంగంలోకి దిగాల్సిందే!**

ఈ వ్యవస్థీకృత నేరాన్ని అరికట్టాలంటే కేవలం ఆబ్కారి శాఖపై ఆధారపడటం వృథా అని, అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) తక్షణమే రంగంలోకి దిగాలని బాధితులు డిమాండ్ చేస్తున్నారు. మద్యం సిండికేట్ వెనుక ఉన్న రాజకీయ, అధికారిక శక్తులపై సమగ్ర విచారణ జరిపించి, ప్రజల జేబులకు గండి కొడుతున్న దోషులను కఠినంగా శిక్షించాలని పాల్వంచ ప్రాంత ప్రజలు కోరుతున్నారు. యువత వ్యసనాల బారిన పడి నిర్వీర్యం కాకముందే ప్రభుత్వం స్పందించాల్సిన అవసరం ఎంతైనా ఉందని పట్టణ పాల్వంచ వాసులు కోరుకుంటున్నారు

# డెంగ్యూపై సమగ్ర పోరాటం చేయాలి

**ప్రజల భాగస్వామ్యంతోనే డెంగ్యూ రహిత సమాజం సాధ్యం**

**జాతీయ డెంగ్యూ దినోత్సవ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా దేవి పిలుపు..**



**వరంగల్ జిల్లా బ్యూరో మే 16, మీడియా టుడే.**

డెంగ్యూ వ్యాధి వ్యాప్తిని అరికట్టేందుకు ప్రజలు, వైద్య సిబ్బంది, స్థానిక సంస్థలు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా దేవి పిలుపునిచ్చారు. జాతీయ డెంగ్యూ దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం చింతల్, వరంగల్ పరిధిలో అవగాహన ర్యాలీతో పాటు సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కలెక్టర్ మాట్లాడుతూ, ఈ ఏడాది నినాదమైన "సమాజంలో అందరూ ఐక్యంగా నివారణ చర్యలు చేపట్టడం ద్వారా డెంగ్యూ వ్యాధిని నిర్మూలించడం" అనే సందేశాన్ని ప్రజల్లో విస్తృతంగా తీసుకెళ్లాలని సూచించారు. డెంగ్యూ నివారణలో ప్రజల భాగస్వామ్యం ఎంతో కీలకమని, ప్రతి ఒక్కరూ పరిసరాల పరిశుభ్రతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని అన్నారు. ఈ సందర్భంగా జిల్లా మలేరియా విభాగం ఏర్పాటు చేసిన ప్రదర్శనశాలను పరిశీలించిన కలెక్టర్, వ్యాధి నివారణ చర్యలపై ప్రజలకు విస్తృత స్థాయిలో అవగాహన కల్పించాలని అధికారులకు ఆదేశించారు. చికిత్స కంటే ముందస్తు జాగ్రత్తలు ముఖ్యమని పేర్కొంటూ, రానున్న వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని వ్యాధి ప్రభావిత ప్రాంతాల్లో ప్రత్యేక వైద్య శిబిరాలు నిర్వహించాలని సూచించారు. ఇంటింటి జ్వర సర్వేలు నిర్వహించి అవసరమైన చోట రక్తపరీక్షలు చేపట్టాలని వైద్య సిబ్బందికి సూచించిన కలెక్టర్, డెంగ్యూ బాధితులు పౌష్టికాహారం తీసుకోవడం ద్వారా త్వరగా కోలుకునే అవకాశం ఉందని తెలిపారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి. సాంబశివరావు మాట్లాడుతూ ప్రస్తుతం జిల్లాలో డెంగ్యూ పరిస్థితి అదుపులోనే ఉందని తెలిపారు. ప్రజలు వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రతను పాటించాలని, ఇంటి పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. జ్వరం వచ్చిన వెంటనే సమీప ప్రభుత్వ ఆసుపత్రులను సంప్రదించాలని కోరారు. జిల్లా మలేరియా అధికారి శ్రీమతి కే. రజిని మాట్లాడుతూ ప్రతి మంగళవారం, శుక్రవారం "డ్రై డే" పాటిస్తూ నీరు నిల్వ ఉండే ప్రదేశాలను శుభ్రపరచాలని సూచించారు. యాంటీ లార్వల్ ఆపరేషన్లను మరింత విస్తృతంగా నిర్వహించాలని వైద్య సిబ్బందిని కోరారు. వరంగల్ మహానగర పాలక సంస్థ వైద్యాధికారి రాజేష్ మాట్లాడుతూ మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలో చేపడుతున్న డెంగ్యూ నివారణ చర్యలను వివరించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డీఎం అండ్ హెచ్ఓ డాక్టర్ ప్రకాష్, ప్రోగ్రాం అధికారులు డాక్టర్ ఇఫ్తికార్ అహమ్మద్, డాక్టర్ అరుణ్, డాక్టర్ విజయకుమార్, స్థానిక వైద్యాధికారి డాక్టర్ బి. దిలీప్, డాక్టర్ వేద కిరణ్, డాక్టర్ శ్రవణ్, డాక్టర్ దిలీప్, డిప్యూటీ డెమో అనిల్ కుమార్, హెచ్ఈఓలు సదానందం, విజయేంద్ర కుమార్, మనోజ్, మున్సిపల్ సూపర్వైజర్ మధుకర్, వైద్య సిబ్బంది, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# వర్షాకాలానికి ముందస్తు చర్యలు

**ఖానాపూర్‌లో నూతన సైడ్ డ్రైనేజ్ పనులకు శ్రీకారం**

**గ్రామాభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తున్నాం : సర్పంచ్ దాసరి రమేష్**



**వరంగల్ జిల్లా బ్యూరో మే 16, మీడియా టుడే.**

ఖానాపూర్ మండల కేంద్రంలో గ్రామాభివృద్ధి పనులు వేగవంతంగా కొనసాగుతున్నాయి. వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని రోడ్లపై నీరు నిల్వ ఉండకుండా, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా గ్రామపంచాయతీ నిధులతో చేపట్టనున్న నూతన సైడ్ డ్రైనేజ్ పనులను మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ దాసరి రమేష్ శనివారం కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. మండల కేంద్రంలోని హనుమాన్ వీధిలో ఈ పనులను ప్రారంభించిన సందర్భంగా సర్పంచ్ దాసరి రమేష్ మాట్లాడుతూ గ్రామ ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించడమే తమ ప్రధాన లక్ష్యమని తెలిపారు. వర్షాకాలంలో రోడ్లపై నీరు నిల్వ ఉండడం వల్ల ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటారని, అలాగే అంటువ్యాధులు ప్రబలే ప్రమాదం ఉన్నందున ముందస్తు జాగ్రత్త చర్యగా సైడ్ డ్రైనేజ్ నిర్మాణాన్ని చేపడుతున్నట్లు వెల్లడించారు. గ్రామ అభివృద్ధిలో ప్రతి ఒక్కరి భాగస్వామ్యం అవసరమని పేర్కొన్న ఆయన, గ్రామస్తులు గ్రామపంచాయతీ అనుమతితోనే ర్యాంపులు నిర్మించుకోవాలని సూచించారు. గ్రామాన్ని పరిశుభ్రంగా, అభివృద్ధి దిశగా ముందుకు తీసుకెళ్లేందుకు ప్రజల సహకారం ఎంతో అవసరమని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఉప్పు రాజు, వార్డు సభ్యులు పల్నాటి నిర్మల, కందుల రమ, శాఖమూరి ముఖేష్, గుండ్లపల్లి విజయ్, వేములపల్లి వెంకట ప్రసాద్ రావు, చలిగంటి మల్లికార్జున్, ఈలపొంగు కొమురమ్మ, మహమ్మద్ అజహర్, గుండ్లపల్లి మంజుల పాల్గొన్నారు. అలాగే నాయకులు మచ్చిక అశోక్, డెంకల వెంకటేశ్వర్లు, రాగం సతీష్, కామిశెట్టి సుధీర్, భూక్య నవీన్, తోటకూరి రాజు, మద్రి రామస్వామి, నూనెల కుమారస్వామి, నరహరి, పల్నాటి శ్రీను, కందుల సాంబయ్య, ఓర్సు రవి తదితరులు హాజరై పనుల ప్రారంభోత్సవంలో పాల్గొన్నారు.

# గిరిజన గురుకుల ఇంటర్ ప్రవేశాల కౌన్సిలింగ్

- ఖమ్మం రీజియన్ పరిధిలో 480 మంది విద్యార్థులకు సీట్ల కేటాయింపు
- ఆరు గిరిజన గురుకుల బాలుర కళాశాలలో ప్రవేశాలు



**భద్రాచలం,మే16(మీడియా టుడే):**

తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ సెక్రటరీ శ్రీమతి సీతాలక్ష్మి ఆదేశాల మేరకు, ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ సూచనలతో ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల గిరిజన గురుకుల విద్యాలయాల ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం బాలుర కౌన్సిలింగ్‌ను పకడ్బందీగా నిర్వహించినట్లు ఖమ్మం రీజియన్ రీజినల్ కోఆర్డినేటర్ బి. అరుణ కుమారి తెలిపారు. శనివారం భద్రాచలం పట్టణంలోని గిరిజన సంక్షేమ గురుకుల బాలికల కళాశాలలో నిర్వహించిన కౌన్సిలింగ్‌లో మొత్తం 539 సీట్లకు గాను 480 మంది విద్యార్థులకు వివిధ కళాశాలలో సీట్లు కేటాయించినట్లు వెల్లడించారు. తెలంగాణ గిరిజన గురుకుల బాలుర కళాశాల కృష్ణసాగర్, కిన్నెరసాని, దమ్మపేట, గుండాల, సింగరేణి, తిరుమలాయపాలెం తదితర ఆరు కళాశాలలో కౌన్సిలింగ్ ద్వారా ప్రవేశాలు కల్పించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ గిరిజన విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు మెరుగైన వసతులు, పోటీ పరీక్షలకు ప్రత్యేక శిక్షణ అందిస్తున్నట్లు పేర్కొన్నారు. విద్యార్థులు గురుకులాల్లో లభిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకొని ఉన్నత లక్ష్యాలను సాధించాలని సూచించారు. కౌన్సిలింగ్ కార్యక్రమంలో ప్రిన్సిపాళ్లు బి.ఎల్. నారాయణరావు, జి. హరికృష్ణ, భాస్కర్, ఎం. దేవదాస్, రమేష్, సీతారాం నాయక్, భద్రాచలం గిరిజన గురుకుల కళాశాల ప్రిన్సిపాల్ పద్మావతి, స్కూల్ ప్రిన్సిపాల్ హేమలతతో పాటు వివిధ కళాశాలల అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

## లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీని కలిసిన ఎమ్మెల్యే డా. టి. రామ్మోహన్ రెడ్డి

**నూతన దంపతులకు ఆశీస్సులు - రాష్ట్ర అభివృద్ధి అంశాలపై స్నేహపూర్వక భేటీ**

**పరిగి మీడియా టుడే మే 15 :-**





లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ గారిని ఎమ్మెల్యే డా. టి. రామ్మోహన్ రెడ్డి కుటుంబ సమేతంగా న్యూ ఢిల్లీలోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆత్మీయ వాతావరణంలో పరస్పరం అభివాదాలు పంచుకుని వివిధ అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. ఇటీవల వివాహం జరిగిన ఎమ్మెల్యే గారి కుమార్తె మేఘన మరియు శ్రీ సంతోష్ రెడ్డి దంపతులను రాహుల్ గాంధీ గారు హృదయపూర్వకంగా ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. వారి దాంపత్య జీవితం సుఖశాంతులతో నిండాలని, కుటుంబం అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. అలాగే భారత జాతీయ కాంగ్రెస్ పార్టీకి కేరళ రాష్ట్రంలో ఇటీవల లభించిన విజయంపై ఎమ్మెల్యే డా. టి. రామ్మోహన్ రెడ్డి గారు ప్రత్యేకంగా అభినందనలు తెలియజేశారు. ఈ విజయంతో దేశవ్యాప్తంగా పార్టీ కార్యకర్తల్లో నూతన ఉత్సాహం నెలకొన్నదని పేర్కొన్నారు. తదనంతరం తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజా సంక్షేమ పథకాలు, మౌలిక వసతుల విస్తరణ వంటి అంశాలపై సమగ్రంగా వివరించారు. ప్రజల సంక్షేమం కోసం చేపడుతున్న కార్యక్రమాలు దేశానికి ఆదర్శంగా నిలుస్తాయని తెలిపారు.

## "ఆపరేషన్ చేయూత"తో కొత్త జీవితానికి ప్రోత్సాహం- జిల్లా ఎస్పీ రోహిత్ రాజు

**లొంగిపోయిన మావోయిస్టులకు రూ.55.60 లక్షల రివార్డులు అందజేసిన ఎస్పీ**




**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బ్యూరో వాసు,మే16(మీడియా టుడే):**

మావోయిస్టు పార్టీలో పనిచేసి ఇటీవల జనజీవన స్రవంతిలో కలిసిన 10 మంది మాజీ మావోయిస్టులకు తెలంగాణ ప్రభుత్వం మంజూరు చేసిన రివార్డులను జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్ చెక్కుల రూపంలో అందజేశారు. వివిధ క్యాడర్లకు చెందిన ఈ సభ్యులకు మొత్తం రూ.55.60 లక్షల నగదును పంపిణీ చేశారు. రివార్డులు అందుకున్న వారిలో ఒక స్టేట్ కమిటీ మెంబర్, ఒక డివిజనల్ కమిటీ మెంబర్, ఆరు ఏరియా కమిటీ సభ్యులు, ఇద్దరు దళ సభ్యులు ఉన్నారు. మావోయిస్టు పార్టీలో పనిచేసిన స్థాయి ఆధారంగా తెలంగాణ ప్రభుత్వం ఈ రివార్డులను మంజూరు చేసినట్లు అధికారులు తెలిపారు. లొంగిపోయిన వారికి ప్రభుత్వం తరపున రావాల్సిన ప్రోత్సాహకాలను ప్రత్యేక చొరవతో అందజేస్తున్నామని ఎస్పీ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ రోహిత్ రాజు మాట్లాడుతూ,హింసా మార్గాన్ని విడిచిపెట్టి సాధారణ జీవితంలోకి వచ్చిన వారికి ప్రభుత్వం అండగా ఉంటుందని తెలిపారు. రివార్డు నగదును విలాసాలకు వినియోగించకుండా, కుటుంబ భవిష్యత్తు మరియు జీవనోపాధి కోసం సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. చిన్న వ్యాపారాలు, వ్యవసాయం, ఉపాధి అవకాశాల కోసం ఈ నగదును వినియోగిస్తే భవిష్యత్తు మరింత మెరుగ్గా ఉంటుందని పేర్కొన్నారు. జిల్లా పోలీసులు చేపట్టిన "ఆపరేషన్ చేయూత" కార్యక్రమానికి ఆకర్షితులై మరికొందరు కూడా లొంగిపోవాలని ఎస్పీ పిలుపునిచ్చారు. లొంగిపోయిన వారికి పునరావాసం, భద్రత, ప్రభుత్వ పథకాల ద్వారా పూర్తి సహకారం అందిస్తున్నామని తెలిపారు. సమాజంలో గౌరవప్రదమైన జీవితం గడపడానికి పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని స్పష్టం చేశారు.

## విద్యార్థుల భవిష్యత్తు కోసం ల్యాప్‌టాప్ కంప్యూటర్ అందజేత

**డాక్టర్ ఎం.ఎఫ్ గోపీనాథ్ సేవలు అభినందనీయం**

**ఖమ్మం మే 16(మీడియా టుడే)**



ఖమ్మం జిల్లా ఎరుపాలెం మండలం: అయ్యవారిగూడెం గ్రామంలో ఉన్న సావిత్రిబాయి పూలే - రమాబాయి అంబేద్కర్ మెమోరియల్ లైబ్రరీలో చదువుతున్న విద్యార్థుల విద్యాభివృద్ధి సాంకేతిక నైపుణ్యాల పెంపొందిం పునకు ప్రముఖ వైద్యులు సామాజిక చైతన్యవేత్త డాక్టర్ ఎం.ఎఫ్ గోపీనాథ్ ల్యాప్‌టాప్, కంప్యూటర్‌ను అందజేశారు .ప్రపంచ వ్యాప్తంగా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రస్తుత కాలంలో గ్రామీణ ప్రాంతాల విద్యార్థులు కూడా సాంకేతిక రంగంలో ముందుకు రావాలని ఆధునిక విద్యను అందిపుచ్చుకొని జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షిస్తూ ఈ పరికరాలను విద్యార్థులకు అందించినట్లు తెలిపారు. డాక్టర్ ఎం.ఎఫ్ గోపీనాథ్ సొంత గ్రామమైన అయ్యవారిగూడెంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో సామాజిక కార్యకర్తలు తెలగమళ్ళ గోవింద్, వనం వెంకటేశ్వరరావు పాల్గొని మాట్లాడుతూ గ్రామీణ విద్యార్థులకు సాంకేతిక పరిజ్ఞానం అందించడం సమాజ అభివృద్ధికి ఎంతో అవసరమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమాన్ని గ్రామ ప్రజలు విద్యార్థులు యువత అభినందించారు.

## మంత్రి పొన్నం ప్రభాకర్ కార్యాలయంలో కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని నియోజకవర్గ ఇంచార్జిలు, అబ్జర్వర్ల కీలక సమావేశం

**కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , మే 16 :**



కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని నియోజ కవర్గాల ఇంచార్జ్ లు, అబ్సర్వర్ ల సమావేశంలో పాల్గొన్న కరీంనగర్ పార్లమెంట్ కోఆర్డినేటర్ కూన శ్రీశైలం గౌడ్,మంత్రి పొన్నం ప్రభాకర్,ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ,కరీంనగర్ డిసిసి అధ్యక్షుడు ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం,ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ,సిరిసిల్ల డిసిసి అధ్యక్షుడు,సంగీతం శ్రీనివాస్ , కరీంనగర్ కార్పొరేషన్ కాంగ్రెస్ అధ్యక్షుడు, అంజన్ కుమార్ ,కెకె మహేందర్ రెడ్డి,ఒడితల ప్రణవ్ నియోజకవర్గ కోఆర్డినేటర్స్ గడ్డం చంద్రశేఖర్ రెడ్డి, దుధం వెంకట రమణ,బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి, కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, మహమ్మద్ ఖాజా ఫక్రుద్దీన్, ఆదేం రాజ్ దేఖపతి,సౌజన్య గౌడ్ పాల్గొన్నారు. కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో పార్టీ సంస్థాగత అభివృద్ధి పై చేయాల్సిన కార్యక్రమాల పై చర్చ.. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అభివృద్ధి కార్యక్రమాలు కార్యక్రమాలు ప్రజల్లోకి వృస్థంగా తీసుకెళ్లడం లాంటి అంశాలపై చర్చ. కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో డిసిసి అధ్యక్షులు మండలాల వారిగా పార్టీ సమావేశాలు ఏర్పాటు చేయాలని సమావేశంలో చర్చ. ఎస్ఐఆర్ ఓటరు జాబితా సవరణ పై నియోజకవర్గ ఇంచార్జిలు,కోఆర్డినేటర్ లు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. నియోజకవర్గాల వారిగా వరి ధాన్యం కొనుగోలు లో ఇబ్బందులు లేకుండా పార్టీ నేతలు క్రియాశీలకంగా పని చేసేలా చర్యలు. పార్టీలో ముందు నుండి క్రియాశీలంగా ఉన్న వారికి గుర్తింపు ఇవ్వాలినామినేటెడ్ పార్టీ పదవుల్లో పార్టీ నిర్ణయించిన విధంగా మూడు సంవత్సరాలు

మీడియా టుడే

ఆదివారం, మే 17, 2026

## రోడ్ నిర్మాణ పనులు పరిశీలించిన: కలెక్టర్ కె. హైమావతి

**చిగురుమామిడి మండల రిపోర్టర్ : మీడియా టుడే , మే 16 :**



హుస్నాబాద్ నుండి కొత్తపల్లి వరకు 77.20కోట్లతో నాలుగు వరసల రోడ్ నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ కె. హైమావతి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. రోడ్ వెంబడి చెట్లు కటింగ్, పొదల తొలగింపు ప్రక్రియ దాదాపు పూర్తి అయిందని ఎలక్ట్రిక్ స్తంభాల షిఫ్టింగ్ పనులు సైతం వేగంగా కొనసాగుతున్నట్లు తెలిపారు. మున్సిపల్ కమిషనర్, కాంట్రాక్టర్ జాయింట్ పర్యవేక్షణ చేసి మున్సిపల్ ప్రాంతాల్లో పెండింగ్ లో ఉన్న చెట్లు కటింగ్,మార్కింగ్ చేసిన వరకు నివాసాలను తొలగించే ప్రక్రియ పూర్తి చెయ్యాలని ఆదేశించారు. రోడ్ పనులు నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ నిర్ణిత కాల వ్యవధిలోపు నిర్మాణం పూర్తి చేయాలని ఆదేశించారు.కలెక్టర్ వెంట ఆర్డీఓ రామ్మూర్తి, తహసిల్దార్ లక్ష్మా రెడ్డి, విద్యుత్ శాఖ డిఈ, తదితరులు ఉన్నారు.

## బీసీ లైజన్ ఆఫీసర్‌గా శ్రీనివాస చారికి ఘన సన్మానం.

**మణుగూరు,మే16(మీడియా టుడే):**



సింగరేణి బీసీ ఎంప్లాయీస్ అసోసియేషన్ మణుగూరు ఏరియా ఆధ్వర్యంలో ఎస్ఓ టు జీఎం బి. శ్రీనివాస చారిని బీసీ లైజన్ ఆఫీసర్‌గా నియమించిన సందర్భంగా మణుగూరు జీఎం కార్యాలయంలో ఘన సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మణుగూరు ఏరియాకు చెందిన బీసీ ఉద్యోగులు, నాయకులు, అసోసియేషన్ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అసోసియేషన్ అధ్యక్షుడు సాయిల సురేష్, జనరల్ సెక్రటరీ ఇందూరి శంకర్ ఆధ్వర్యంలో శ్రీనివాస చారిని శాలువాతో సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడిన శ్రీనివాస చారి, మణుగూరు ఏరియాలోని బీసీ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. బీసీ ఉద్యోగుల హక్కుల సాధన, సంక్షేమం కోసం బాధ్యతాయుతంగా పనిచేస్తానని హామీ ఇచ్చారు.వక్తలు మాట్లాడుతూ బీసీ ఉద్యోగుల అభ్యున్నతి, హక్కుల పరిరక్షణ కోసం అందరూ సమిష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు.

## కరీంనగర్ కేంద్రం నుండి అభివృద్ధికి 895 కోట్లు కేటాయింపు

**కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్**
**మీడియా టుడే , మే 16 :**



కరీంనగర్ నగరపాలక సంస్థ అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం 895 కోట్లతో ప్రతిపాదించిన మూడు ప్రాజెక్టులకు అర్బన్ చాలెంజ్ ఫండ్ కింద సూత్రప్రాయ ఆమోదం తెలిపింది. కేంద్ర మంత్రి సంజయ్ కుమార్ చొరవతో రహదారులు వరద నివారణ, వ్యర్థాల నిర్వహణ పనులకు ఈ నిధులు అందనున్నాయి. ప్రాజెక్టుల క్షేత్రస్థాయి పరిశీలనకు కేంద్ర అధికారుల బృందం నగరానికి రానుంది మంత్రి సంజయ్ కృషితో కరీంనగర్ మోడల్ సిటీగా మారనుందని అధికారులు తెలిపారు.

## టీయూడబ్ల్యూజే ఐజేయూ ములుగు జిల్లా అధ్యక్షుడిగా ఎమ్డీ షఫీ అహ్మద్, కార్యదర్శిగా చిదురాల వాసుదేవ్ ఎన్నిక

**ఘనంగా ములుగు జిల్లా ద్వితీయ మహాసభలు**

**జర్నలిస్టుల సంక్షేమానికి కృషి చేస్తాం నూతన కార్యవర్గం**

**ములుగు జిల్లా మే16(మీడియా టుడే)**



ములుగు జిల్లా కేంద్రంలోని డీఎల్ఆర్ గార్డెన్స్ లో తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ టియుడబ్ల్యూజే-ఐజేయూ అనుబంధ సంఘం ద్వితీయ మహాసభలు అత్యంత వైభవంగా నిర్వహించబడ్డాయి. రాష్ట్ర కమిటీ సారథ్యంలో మే 15న జిల్లా నూతన కార్యవర్గ ఎన్నికల ప్రక్రియను నిర్వహించారు. ఈ ఎన్నికల్లో జిల్లాలోని కోశాధికారి, సహాయ కార్యదర్శి, ఉపాధ్యక్షులు మరియు ఈసీ మెంబర్ల పదవులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.అత్యంత ఉత్కంఠభరితంగా సాగిన అధ్యక్ష, కార్యదర్శి పదవుల ఎన్నికలలో ములుగు జిల్లా వ్యాప్తంగా ఉన్న పది మండలాల జర్నలిస్టులు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ ఓటు హక్కును వినియోగించుకున్నారుఈ ఓటింగ్ ప్రక్రియలో అధ్యక్షునిగా పోటీ చేసిన ఎమ్డీ షఫీ అహ్మద్ 112 ఓట్ల భారీ మెజార్టీతో ఘన విజయం సాధించారు. అదేవిధంగా, జిల్లా కార్యదర్శిగా పోటీ చేసిన చిదురాల వాసుదేవ్ 120 ఓట్ల అత్యధిక మెజార్టీతో విజయం సాధించి ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్ష, కార్యదర్శులు ఎమ్డీ షఫీ అహ్మద్, చిదురాల వాసుదేవ్ సంయుక్తంగా మాట్లాడుతూ.. మహాసభలను విజయవంతం చేసిన ములుగు, వెంకటాపూర్ (రామప్ప), జేడీ మల్లంపల్లి, గోవిందరావుపేట, తాడ్వాయి, ఏటూరునాగారం, మంగపేట, కన్నాయిగూడెం, వాజేడు, నూగూరు వెంకటాపురం మండలాల జర్నలిస్టు మిత్రులకు పేరు పేరున ప్రత్యేక కృతజ్ఞతలు మరియు ధన్యవాదాలు తెలియజేశారు. సంఘ పటిష్టతకు తాము గతంలో చేసిన సేవలను గుర్తించి, మరోసారి తమపై నమ్మకంతో ఈ భారీ బాధ్యతలను అప్పగించినందుకు సంతోషం వ్యక్తం చేశారు. పది మండలాల జర్నలిస్టుల సంక్షేమమే ధ్యేయంగా, వారి హక్కుల సాధన కోసం నిరంతరం శ్రమిస్తామని వారు ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

## వరదల నిర్వహణ మాక్ ఎక్సర్సైజ్ ఏర్పాట్లను పరిశీలించిన ములుగు జిల్లా ఆర్డీవో వెంకటేష్

**ములుగు జిల్లా**
**ములుగు మే16( మీడియా టుడే)**



18వ తేదీ సోమవారం రోజున ములుగు జిల్లాలో నిర్వహించనున్న వరదల నిర్వహణ మాక్ ఎక్సర్సైజ్ ఏర్పాట్లను శనివారం ఆర్డీవో వెంకటేష్ పరిశీలించారు. ఈ సందర్భంగా వివేకానంద కాలనీ, కృష్ణన్ కాలనీ, పల్సాబ్‌పల్లి, ములుగు ప్రాంతాల్లో చేపట్టనున్న వాస్తవిక వరద మాక్ డ్రిల్‌కు సంబంధించిన ముందస్తు ఏర్పాట్లను ఆయన సమీక్షించారు.ఈ సందర్భంగా ఆర్డీవో వెంకటేష్ మాట్లాడుతూ మాక్ డ్రిల్ నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తిచేసి సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో విజయవంతం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అగ్నిమాపక శాఖ అధికారి నాగరాజు, సీపీఓ ప్రకాష్ జిల్లా నీటిపారుదల శాఖ అధికారి అప్పలనా యుడు, డిఎంహెచ్వో గోపాలరావు, మత్స్యశాఖ అధికారి సాల్మన్ రాజు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# హిందూ సంస్కృతి గొప్పది

**ఆర్ఎస్ఎస్ విభాగ్ ప్రచార ప్రముఖు తడిగుప్పుల శంకరయ్య**

**శ్రీపురంలో ఘనంగా హిందూ సమ్మేళనం**




**కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , మే 16 :**
హిందూ సంస్కృతి చాలా గొప్పదని ఆ సంస్కృతిని భావితరాలకు అందించాల్సిన అవసరం ఉందని ఆర్ఎస్ఎస్ విభాగ ప్రచార ప్రముఖుల శంకరయ్య అన్నారు. శ్రీపురంలో సిరిపురం తో పాటు సమీప బస్తీలకు చెందిన ప్రాంత వాసుల హిందూ సమ్మేళనం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ప్రధాన వక్తగా హాజరైన శంకరయ్య మాట్లాడుతూ భారతదేశ ఆధ్యాత్మిక నైతిక ధార్మిక విజ్ఞాన సంపదకు నిలయమని, ఎందరో మహనీయులు ఇక్కడ జన్మించి మన దేశ వైభవాన్ని సుసంపన్నం చేశారని అన్నారు. విదేశాలకు ఆధ్యాత్మిక విజ్ఞాన వైదిక ధార్మిక బిక్ష పెట్టింది మన దేశమేనని పేర్కొన్నారు. నేడు సమాజంలో లవ్ జిహాది మతమార్పిడులు గోవదలు హిందువులపై ఆకృత్యాలు పెరిగిపోతున్నా యని ఆవేదన వ్యక్తం చేశారు. దీనికంతటికీ కారణం అనైక్యత లోపమని తెలిపారు. హిందువులంతా ఏకమై హిందూ శక్తిని లోకానికి అందరం కలిసికట్టుగా ఉంటే ఏదైనా సాధించవచ్చునని తెలిపారు. అంతకుముందు పెద్దపల్లి డిగ్రీ కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ కంచర్ల శ్రీలత బోయినపల్లికి చెందిన ముక్తానంద స్వామి మాట్లాడారు. సామూహిక హనుమాన్ చాలీసా పారాయణం జరగగా పలు సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఈ కార్యక్రమంలో బల్మూరి రామచందర్ రావు, ఇంజనీర్ కోల అన్నారెడ్డి, మదాసు రామ రావు , చిందం శ్రీనివాస్, చావా నాగేశ్వర్ రావు, జయ రామ కృష్ణ, దాసరి అంజా రెడ్డి, కట్ట లక్ష్మన్ రెడ్డి, సి. హెచ్. సత్యనారాయణ, వెంకట రత్నం, శ్రీనివాస్ రెడ్డి, నల్ల రాజయ్య, మద్ది నారాయణ, మాడిశెట్టి అశోక్, గంధం నర్మద, నిమ్మనేని లక్ష్మణ్ రావు, మధుగంటి గంగ రెడ్డి, ఆనంద్ కుమార్, రావుల సమ్మయ్య , పుర ప్రముఖులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## షెడ్యూల్డ్ కులాల విద్యార్థులకు బెస్ట్ అవైలబుల్

# స్కూల్స్ స్కీం ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

**జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ అధికారి కొమురయ్య**


**ములుగు జిల్లా బ్యూరో మే16(మీడియా టుడే)**



ములుగు జిల్లాలోని షెడ్యూల్డ్ కులాలకు చెందిన విద్యార్థులకు 2026--27 విద్యా సంవత్సరానికి బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ పథకం ద్వారా 1వ తరగతి, 5వ తరగతిలో ప్రవేశాల కోసం దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ములుగు జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ అధికారి కొమురయ్య శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ పథకం కింద జిల్లాకు 1వ తరగతికి 20 సీట్లు, 5వ తరగతికి 22 సీట్లు కేటాయించబడినట్లు పేర్కొన్నారు.అర్హత కలిగిన విద్యార్థులు 15.05.2026 నుండి 06.06.2026 వరకు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు.ములుగు జిల్లాలో ఎంపిక చేయబడిన పాఠశాలలు: ఆదర్శ హై స్కూల్, కమలాపురం - ఇంగ్లీష్ మీడియం, దే స్కాలర్‌సాధన హై స్కూల్, ములుగు - దే స్కాలర్‌శ్రీ అరవింద విద్యా మందిర్ హై స్కూల్, ములుగు - దే స్కాలర్‌సన్ రైసర్స్ హై స్కూల్, ములుగు -- దే స్కాలర్ రెసిడెన్షియల్ అర్హతలు:ఒక కుటుంబం నుండి ఒక విద్యార్థి మాత్రమే ఈ పథకానికి అర్హుడు.తల్లిదండ్రుల వార్షిక ఆదాయం గ్రామీణ ప్రాంతాలకు రూ.1,50,000/- లోపు, పట్టణ ప్రాంతాలకు రూ.2,00,000/- లోపు ఉండాలి.కావాల్సిన ధ్రువీకరణ పత్రాలు :జనన ధృవీకరణ పత్రం (1వ తరగతి విద్యార్థులకు మాత్రమే) 1వ తరగతికి విద్యార్థులు 01.06.2020 నుండి 30.06.2021 మధ్య జన్మించి ఉండాలి.5వ తరగతికి దరఖాస్తు చేసే విద్యార్థులు 4వ తరగతి స్టడీ సర్టిఫికేట్ జతచేయాలి.రేషన్ కార్డు / ఆధార్ కార్డు జిరాక్స్ కాపీ.మీ-సేవ ద్వారా జారీ చేసిన కుల, ఆదాయ, నివాస ధృవపత్రాలు.మూడు పాస్‌పోర్ట్ సైజు కలర్ ఫోటోలు.గత విద్యా సంవత్సరపు మార్కుల మెమో జిరాక్స్ కాపీ.ఆసక్తి గల విద్యార్థులు ములుగు జిల్లా సంక్షేమ భవనంలోని జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ కార్యాలయం నుండి దరఖాస్తు ఫారములు పొందవచ్చని తెలిపారు. పూర్తి చేసిన దరఖాస్తులను 06.06.2026 సాయంత్రం 4.00 గంటలలోపు కార్యాలయంలో సమర్పించాలని ఆయన ఆ ప్రకటనలో కోరారు.

# మణుగూరు మనుగడకు చర్యలు తీసుకోవాలి - ఐఎఫ్‌టియు

**- సింగరేణి సీఎండీకి వినతిపత్రం అందజేత**



**మణుగూరు/హైదరాబాద్, మే 16 (మీడియా టుడే):**
మణుగూరు ఏరియా మనుగడ, సింగరేణి పరిరక్షణ, కార్మికుల సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు చేపట్టాలని కోరుతూ ఐఎఫ్‌టియు ఆధ్వర్యంలో శనివారం హైదరాబాద్‌లోని సింగరేణి భవన్‌లో సింగరేణి చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ బుద్ధ ప్రకాష్ జ్యోతి (ఐఏఎస్), జీఎం కోఆర్డినేషన్ టి. శ్రీనివాస్ గారికి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా గోదావరి లోయ బొగ్గు గని కార్మిక సంఘం (జీఎల్‌బీకేఎస్) రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్.డి. నాసర్ పాషా మాట్లాడుతూ, సింగరేణికే తలమానికంగా నిలిచిన మణుగూరు ప్రాంతం మనుగడ ప్రశ్నార్థకంగా మారుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. మణుగూరు పరిరక్షణ కోసం పీకే ఓసీ డిప్ సైడ్ గనిని సింగరేణికే కేటాయించేలా చర్యలు తీసుకోవాలని కోరారు.ఓపెన్‌కాస్ట్ గనుల్లో ఉత్పత్తి, ఉత్పాదకత పెంచేందుకు ఆధునిక భారీ యంత్రాలను కొనుగోలు చేయాలని, అవసరమైన విడిభాగాలు అందుబాటులో ఉంచాలని, నిర్వహణ వ్యవస్థను బలోపేతం చేయాలని విజ్ఞప్తి చేశారు. భారీ యంత్రాల్లో అగ్ని ప్రమాదాలు పునరావృతం కాకుండా పటిష్ట భద్రతా చర్యలు చేపట్టాలని కోరారు.2025 డిసెంబర్ నాటికి 190 మస్టర్లు పూర్తి చేసుకున్న జనరల్ అసిస్టెంట్ ట్రైనీలను క్రమబద్ధీకరించాలని, భూపాలపల్లి కేటీకే ఓసీ-3 భూగర్భ గనిలో 3వ సీమ్‌కు మ్యాన్ రైడింగ్ సౌకర్యం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ప్రస్తుతం కార్మికులు సుమారు మూడు కిలోమీటర్లు నడవాల్సి వస్తోందని, దీని వల్ల శ్రమతో పాటు గైర్హాజరు శాతం పెరుగుతోందని పేర్కొన్నారు. కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలపై కూడా స్పందిస్తూ, వేతనాల పెంపు, గైర్హాజరు పెనాల్టీ రద్దు, టీ-టిఫిన్-భోజనాల బడ్జెట్ కేటాయింపు, ఈఎస్ఐ వైద్య సదుపాయం అమలు, నర్సరీ కార్మికులకు సెంట్రల్ జీవో మరియు సీఎం పీఎఫ్ అమలు చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో సయ్యద్ హుమాయూన్ తదితరులు పాల్గొన్నారు.

# చట్టాన్ని చేతుల్లోకి తీసుకుంటే కఠిన చర్యలు

**కరీంనగర్ సిపి గౌష్ ఆలం**

**కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , మే 16 :**
రానున్న బక్రీద్ పండుగను పురస్కరించుకుని కమిషనరేట్ పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణే ధ్యేయంగా పోలీసులు కట్టుదిట్టమైన చర్యలు చేపడుతున్నారు. శనివారం నాడు కమిషనరేట్ కేంద్రంలోని కాన్ఫరెన్స్ హాలులో విశ్వ హిందూ పరిషద్ బజరంగ్ దళ్,గోరక్ష ప్రముఖ్ తదితర హిందూ మత సంఘాల ప్రతినిధులతో కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం ఒక ముఖ్యమైన సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా సీపీ గౌష్ ఆలం మాట్లాడుతూ.పండుగ వేళ ఎవరైనా చట్టాన్ని చేతుల్లోకి తీసుకుంటే సహించేది లేదని స్పష్టం చేశారు. పశువుల అక్రమ రవాణా లేదా గోవధకు సంబంధించి ఎలాంటి సమాచారం ఉన్నా,తక్షణమే పోలీసులకు తెలియజేయాలే తప్ప చట్టాన్ని ఉల్లంఘించ కూడదని హెచ్చరించారు. అలా కాదని చట్టాన్ని అతిక్రమిస్తే,తెలంగాణ గోవధ నిషేధ మరియు జంతు సంరక్షణ చట్టం,1977 ప్రకారం కఠినమైన చట్టపరమైన చర్యలు తప్పవని తేల్చి చెప్పారు.వ్యూహాత్మక ప్రాంతాలలో 6 చెక్‌పోస్టులుపశువుల అక్రమ రవాణాను అరికట్టేందుకు రాష్ట్రవ్యాప్తంగా 121 చెక్‌పోస్టులు,52 అంతర్రాష్ట్ర చెక్‌పోస్టులు పనిచేస్తున్నాయని..కరీంనగర్ కమిషనరేట్ పరిధిలో ప్రత్యేకంగా 6 చోట్ల చెక్‌పోస్టులను ఏర్పాటు చేసినట్లు సీపీ వెల్లడించారు.చెక్‌పోస్టుల వివరాలు: కరీంనగర్ రూరల్ లోని ముగ్ధంపూర్ కరీంనగర్ కొత్తపల్లి మండలం చింతకుంట, చొప్పదండి మండలం ఆర్నకొండ, గంగాధర మండలం తుర్కాసినగర్, తిమ్మాపూర్ మండలం రేణికుంట, హుజురాబాద్‌లోని పరకాల క్రాస్ రోడ్డు,రెండు వారాల పాటు ఆకస్మిక తనిఖీలు:ఈ చెక్‌పోస్టుల వద్ద శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా సరిపడా పోలీసు సిబ్బందిని కేటాయించామని, రానున్న రెండు వారాల పాటు నిరంతరం మరింత పటిష్ట భద్రతను కొనసాగిస్తామని సీపీ తెలిపారు. చెక్‌పోస్టుల వద్ద అధికారులు ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తారని చెప్పారు.చట్టాన్ని ఉల్లంఘించి పశువుల అక్రమ రవాణాకు పాల్పడితే సంబంధిత వ్యక్తులపై క్రిమినల్ కేసులు నమోదు చేయడంతో పాటు, రవాణాకు ఉపయోగించిన వాహనాలను కూడా సీజ్ చేస్తామని సీపీ హెచ్చరించారు. సమాజంలో శాంతిభద్రతల పరిరక్షణే పోలీసుల ప్రథమ ప్రాధాన్యతని, అందరూ పోలీసులకు సహకరించాలని ఈ సందర్భంగా సీపీ గౌష్ ఆలం కోరారు. ఈ కార్యక్రమంలో టౌన్ ఏసీపీ వెంకటస్వామి, ఇన్స్పెక్టర్లు రాంచందర్ రావు, సృజన్ రెడ్డి, హిందూ సంఘాల పెద్దలు ఉట్కూరి రాధాకృష్ణ రెడ్డి, రమేష్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.






# ఉట్నూరి భిక్షపతి కుటుంబానికి అండగా ఉంటాం

**బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు లక్ష్మణ్ బాబు**

**ములుగు జిల్లా (ఏటూరునాగారం)మే 16(మీడియా టుడే)**
ములుగు జిల్లా ఏటూరునాగారం పట్టణ ప్రముఖ గ్యాస్ సప్లయర్ ఉట్నూరి భిక్షపతి అకాల మరణం చెందడం పట్ల ములుగు జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు తీవ్ర దిగ్భ్రాంతిని, విచారాన్ని వ్యక్తం చేశారు. శనివారం ఏటూరు నాగారంలోని భిక్షపతి నివాసానికి వెళ్లిన లక్ష్మణ్ బాబు, ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం మృతుడి కుటుంబ సభ్యులను, పిల్లలను పరామర్శించి ఓదార్చారు. ఈ కష్టసమయంలో కుటుంబానికి పార్టీ పరంగా, వ్యక్తిగతంగా అన్ని విధాలా అండగా ఉంటానని, పిల్లల భవిష్యత్తుకు పూర్తి భరోసా కల్పిస్తానని ఆయన హామీ ఇచ్చారు. భిక్షపతి మరణం స్థానిక వ్యాపార రంగానికి, పార్టీకి తీరని లోటని పేర్కొన్నారు.ఈ పరామర్శ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు కాకులమర్రి ప్రదీప్ రావు, తుమ్మ మల్లారెడ్డి, ఎండి వలీ బాబా, కోనేరు నాగేష్, తాడూరి రఘు, ఎండి షఫీ, కుమ్మరి చంద్రబాబు, ఉప సర్పంచ్ పర్వతాల ఎల్లయ్య, కొండాయి చిన్ని, పెద్దబోయిన బాలకృష్ణ, ఎస్.కె బాబా, స్థానిక ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు



# ఆధ్యాత్మిక సాగరమైన చిట్కుల్

**వైభవంగా శ్రీ అలివేలు మంగ పద్మావతి సమేత శ్రీనివాస కళ్యాణం**

**లోక కళ్యాణార్థం నీలం కవిత మధు దంపతుల సంకల్పం**

**అర్చకుల వేద మంత్రోచ్ఛారణల మధ్య శాస్త్రోక్తంగా సాగిన వేడుక**

**భారీగా తరలివచ్చిన భక్తజనం, పాల్గొన్న ప్రముఖులు**

**గోవింద నామస్మరణతో మారుమోగిన పరిసరాలు**



**ఇస్నాపూర్ / పటాన్ చెరు ప్రతినిధి, మీడియా టుడే, మే 16 :**
ఆధ్యాత్మికత వెల్లివిరిసేలా, భక్తుల జయజయధ్వానాల మధ్య ఇస్నాపూర్ మున్సిపాలిటీ చిట్కుల్ లోని ఎన్ ఎం ఆర్ క్యాంపు కార్యాలయం ఒక మినీ తిరుపతిని తలపించింది. శుక్రవారం మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ నీలం మధు ముదిరాజ్, కవిత దంపతుల వివాహ వార్షికోత్సవం సందర్భంగా ఫసల్వాది జ్యోతిర్వస్తు పీఠం మహేశ్వర సిద్ధాంతి శర్మ, భూపతి స్వామి గార్ల ఆశీస్సులతో సిరిసిల్ల బీటుకూరి నవీన్ ఆచార్య గారి పర్యవేక్షణలో నిర్వహించిన శ్రీ అలివేలు మంగ పద్మావతి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం కన్నుల పండువగా, అత్యంత వైభవంగా జరిగింది. లోక కళ్యాణార్థం, తెలంగాణ రాష్ట్ర ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలనే సత్సంకల్పంతో నిర్వహించిన ఈ వేడుకకు భక్తజనం పోటెత్తింది. కళ్యాణ మహోత్సవం కోసం చిట్కుల్ లోని ఎన్ ఎం ఆర్ క్యాంప్ కార్యాలయం ఆవరణలో సర్వాంగ సుందరంగా భారీ వేదికను తీర్చిదిద్దారు. సిరిసిల్ల నుండి విచ్చేసిన పండిత బృందం ఈ క్రతువును శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఉదయం నుండే మంగళ వాయిద్యాలు, వేద పఠనాలతో ఈ ప్రాంతమంతా ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. శ్రీనివాసుడు, అమ్మవార్ల ఉత్సవ విగ్రహాలను పట్టువస్త్రాలు, విశేష ఆభరణాలతో అలంకరించి వేదికపైకి తీసుకురావడంతో భక్తుల గోవింద నామస్మరణతో ఆ ప్రాంతం మారుమోగిపోయింది. నీలం కవిత నీలం మధు దంపతులు సంప్రదాయబద్ధంగా పీఠంపై కూర్చుని కళ్యాణ క్రతువులో పాల్గొన్నారు. విఘ్నేశ్వర పూజతో ప్రారంభమైన ఈ వేడుకలో పుణ్యాహవాచనం, విష్వక్సేన ఆరాధన, అంకురార్పణ వంటి ఘట్టాలను అర్చకులు అత్యంత భక్తిశ్రద్ధలతో పూర్తి చేశారు. అనంతరం స్వామివారికి, అమ్మవార్లకు కంకణధారణ గావించి, ప్రవరను చదివి వినిపించారు. జీలకర్ర బెల్లం ఉంచే సమయానికి భక్తుల హర్షధ్వానాల మధ్య ఆధ్యాత్మిక ఉద్వేగం నెలకొంది. లోక రక్షకుడైన శ్రీనివాసుడు అమ్మవార్ల మెడలో మాంగల్యధారణ గావించిన ఘట్టం భక్తుల కళ్లకు కట్టినట్లుగా సాగింది. నీలం కవిత మధు దంపతులు స్వామివారికి ముత్యాల తలంబ్రాలను సమర్పించి తమ భక్తిని చాటుకున్నారు. ఈ సందర్భంగా నీలం మధు మాట్లాడుతూ.. "శ్రీవారి కృపాకటాక్షాలు రాష్ట్ర ప్రజలపై ఎల్లప్పుడూ ఉండాలని, పాడిపంటలు సమృద్ధిగా పండాలని, ప్రతి ఇంట్లో సుఖసంతోషాలు వెల్లివిరియాలని ఈ కళ్యాణాన్ని నిర్వహించామని తెలిపారు. రాజకీయాలకు అతీతంగా ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాడుతున్న మాకు ఈ ఆధ్యాత్మిక కార్యక్రమం ఎంతో మానసిక తృప్తిని ఇచ్చిందని వివరించారు. ఎన్నికలలో గెలుపోటములతో సంబంధం లేకుండా నిరంతరం ప్రజల చెంత ఉండి సేవలందిస్తామని వారు ఈ సందర్భంగా పునరుద్ఘాటించారు. ఈ వేడుకను వీక్షించేందుకు చిట్కుల్‌తో పాటు పటాన్‌చెరు, ఇస్నాపూర్ మున్సిపాలిటీ, ముత్తంగితో పాటు నియోజకవర్గంలోని పలు ప్రాంతాల నుంచి భక్తులు పెద్దఎత్తున తరలివచ్చారు. అంతకుముందు నీలం కవిత మధు దంపతుల వివాహ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని వారి నివాసంలో ప్రత్యేక పూజలు, యజ్ఞాధి కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమాలకు టీజీఐఐసీ చైర్మన్, డీసీసీ ప్రెసిడెంట్ నిర్మల జగ్గారెడ్డి, మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు, పటాన్ చెరు ఇంచార్జ్ కాటా శ్రీనివాస్ గౌడ్, మెదక్ డీసీసీ ప్రెసిడెంట్ ఆంజనేయులు గౌడ్, మహిళా కమిషన్ మెంబెర్ శశికళ యాదవ రెడ్డి, సిద్దిపేట ఇంచార్జ్ పూజల హరికృష్ణ, పటాన్ చెరు ఏఎంసీ చైర్మన్ శివానందం, ఇస్నాపూర్ మున్సిపాలిటీ కమీషనర్, కౌన్సిలర్లు, పటాన్ చెరు డీఎస్పీ ప్రభాకర్, సీఐ వినాయక్ రెడ్డి, ఐ ఎన్ టి యూ సి జిల్లా ప్రెసిడెంట్ నరసింహ రెడ్డి లు విచ్చేసి ప్రత్యేక పూజలో పాల్గొన్నారు. కళ్యాణం అనంతరం విచ్చేసిన భక్తజనానికి అన్నదాన కార్యక్రమం నిర్వహించి, స్వామివారి లడ్డుప్రసాదాన్ని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో భక్తులు, స్థానిక ప్రజాప్రతినిధులు, వివిధ రంగాల ప్రముఖులు, కాంగ్రెస్ మండల,బ్లాక్ అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని స్వామివారి ఆశీస్సులు తీసుకున్నారు.

# ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలి

**-జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్**



**కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ మీడియా టుడే , మే 16 :**
ధాన్యం సేకరణ ప్రక్రియలో నిమగ్నమైన అధికారులు అప్రమత్తంగా ఉండి క్షేత్ర స్థాయిలో కొనుగోళ్ళ ప్రక్రియ వేగవంతం అయ్యేలా పర్యవేక్షణ చేయాలని, ధాన్యం తరలింపు,ఆన్ లైన్ ట్యాబ్ ఎంట్రీలో జాప్యం లేకుండా చూడాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియ వేగవంతం,వాహనాల ద్వారా ధాన్యం తరలింపు, హమాలీల సంఖ్య పెంచి అన్ లోడింగ్ చేయడం,ఆన్ లైన్ ట్యాబ్ ఎంట్రీ, రైతులకు ఇబ్బందులు కలగకుండా తీసుకోవాల్సిన చర్యలు, తదితర అంశాలపై శనివారం అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ తో కలిసి ఆర్డీఓలు,పౌర సరఫరాలు,వ్యవసాయ, సహకార శాఖ,గ్రామీ ణాభివృద్ధి శాఖ, రవాణా,మెప్మా, మార్కెటింగ్,మార్క్ ఫెడ్,కార్మిక శాఖ అధికారులు,అన్ని మండలాల ప్రత్యేకాధికారులు, తహసీల్దార్లు, ఏపీఎం లు, ప్యాక్స్ సెక్రటరీలతో జిల్లా కలెక్టర్ టెలీ కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. జిల్లాలోని కొనుగోలు కేంద్రాల్లో ఉన్న ధాన్యం తూకం వేయడం, తూకం వేసిన ధాన్యాన్ని మిల్లులకు, గోదాములకు తరలించడంపై అధికారులు దృష్టి సారించి, క్షేత్ర స్థాయిలో అప్రమత్తంగా ఉండాలని, కొనుగోళ్ళ ప్రక్రియ సజావుగా పూర్తయ్యేలా చూడాలని కలెక్టర్ ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల నుండి తూకం వేసిన ధాన్యం బస్తాలను తరలించేందుకు సరిపడా వాహనాలు అందుబాటులో ఉండేలా చూడాలని,వాహనాలు సమకూర్చకపోతే సంబంధిత కాంట్రాక్టర్లపై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల్లో డిమాండ్ కు అనుగుణంగా వాహనాలు సమకూర్చాలని ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం లోడింగ్ కోసం, మిల్లులు, అపరల్ పార్క్ లో ధాన్యం అన్ లోడింగ్ చేయడం కోసం హమాలీల కొరత లేకుండా చూడాలని, హమాలీల సంఖ్యను డిమాండ్ కు అనుగుణంగా పెంచి, ఇబ్బందులు కలగకుండా పర్యవేక్షణ చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. హమాలీలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని సౌకర్యాలు కల్పించాలని సూచించారు. ముఖ్యంగా రైతులకు ఇబ్బందులు కలగకుండా రైతుల నుండి సేకరించిన ధాన్యానికి సంబంధించిన ఆన్ లైన్ ట్యాబ్ ఎంట్రీ జాప్యం చేయవద్దని ఆదేశించారు. ఏపీఎం లు ప్రత్యేకంగా దీనిపై దృష్టి సారించి తమ పరిధిలోని కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు ఆన్ లైన్ ట్యాబ్ ఎంట్రీ వేగవంతం చేసేలా పర్యవేక్షణ చేయాలన్నారు. కొనుగోలు కేంద్రాలు, మిల్లుల వద్ద ఉన్న పరిస్థితులను పర్యవేక్షణ చేయడానికి కేటాయించిన రెవెన్యూ, ఇతర శాఖల సిబ్బంది సమన్వయం చేసుకుని విధులు నిర్వర్తించాలని,క్షేత్ర స్థాయిలో ఏమైనా సమస్యలు తలెత్తితే వెంటనే జిల్లా యంత్రాంగం దృష్టికి తీసుకురావాలని కలెక్టర్ ఆదేశించారు.

# పద్మశాలి నిరుపేదలకు చేయూత

**గజ్వేల్- ప్రజ్ఞాపూర్ పద్మశాలి సేవా సంఘం అధ్యక్షులు బొల్లిబత్తుల దేవదాస్**



**గజ్వెల్ మే 16(మీడియా టు డే )**
సిద్దిపేట జిల్లా గజ్వేల్--ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని రాగట్లపల్లి గ్రామానికి చెందిన షేర్ల భూలక్ష్మి భర్త కృష్ణ గత రెండు సంవత్సరాలుగా అనారోగ్యంతో బాధపడుతూ రెండు కాళ్లు విరగడం మరియు వెన్నుపూస నొప్పితో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటూ కుటుంబ పోషణకు కష్టాలు పడుతున్నారని తెలిసిన వెంటనే, పద్మశాలి సేవా సంఘం గజ్వేల్--ప్రజ్ఞాపూర్ కులబాంధవులు మరియు యువజన సంఘం సభ్యులు స్పందించారు. పద్మశాలి నిరుపేదలకు చేయూత 7వ కార్యక్రమంలో భాగంగా బాధిత కుటుంబానికి రెండు నెలలకు సరిపడా నిత్యావసర సరుకులతో పాటు రూ. 8,000 నగదు సహాయం అందజేయడం జరిగింది. మొత్తం సుమారు రూ. 16,000 విలువైన సహాయాన్ని అందించినట్లు పద్మశాలి సేవా సంఘం గజ్వేల్--ప్రజ్ఞాపూర్ అధ్యక్షులు బొల్లిబత్తుల దేవదాస్ తెలిపారు. ఈ సేవా కార్యక్రమానికి తలకొక్కుల శ్రీలత--మధుసూదన్, దుడుక చక్రధరి, స్వర్గం శ్రీనివాస్, గాడిపల్లి అనూఫ్, దేవసాని హనుమాన్ దాస్, వడ్డేపల్లి సత్యనారాయణ, తలకొక్కుల ప్రేమ్ కుమార్ తదితరులు ఆర్థిక సహకారం అందించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు బొల్లిబత్తుల దేవదాసు మాట్లాడుతూ కుల బాంధవులు గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలో బాధిత కుటుంబాల వివరాలను కార్యవర్గ సభ్యులకు తెలియపరచి తమకు చేతనైనంత సహాయం అందించి భవిష్యత్తు కార్యక్రమాలకు సహకరించగలరని సంఘ సభ్యులను కోరడం జరిగింది. సిద్దిపేట జిల్లా యువజన సంఘం అధ్యక్షులు గాడిపల్లి అనూఫ్ మాట్లాడుతూ, తన ఆధ్వర్యంలో గజ్వేల్--ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిని దాటి, సభ్యుల స్వంత నిధులతో రాగట్లపల్లి తరహాలో సిద్దిపేట జిల్లాలోని ఇతర గ్రామాల్లో కూడా సేవా కార్యక్రమాలను జిల్లావ్యాప్తంగా విస్తరించనున్నట్లు తెలిపారు. సభ్యుల వ్యక్తిగత సహకారంతో మరింత విస్తృత స్థాయిలో సేవలను కొనసాగించేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు. సిద్దిపేట జిల్లా పద్మశాలి ఉద్యోగుల సంఘం ప్రధాన కార్యదర్శి దేవసాని వాసుదేవ్ మాట్లాడుతూ, గజ్వేల్--ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధికి బయట కూడా సేవా కార్యక్రమాలు నిర్వహించే ఈ ప్రయత్నానికి తమ సంఘం సంపూర్ణ సహకారం అందిస్తుందని తెలిపారు .యువజన సంఘం అధ్యక్షులు తలకొక్కుల ప్రేమ్ కుమార్ మాట్లాడుతూ బాధిత కుటుంబానికి మరింత సహాయం చేయాలనుకునే దాతలు ఫోన్‌పే ద్వారా బాధితురాలి చిన్న కుమార్తె వడ్డేపల్లి రమ్యకు సహాయం అందించాలని కోరారు. ఫోన్‌పే నంబర్: 91776 46387 ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మంతూరి సౌందర్య రాజు, గ్రామ మాజీ సర్పంచ్ మహేష్ని పాండు, వడ్డేపల్లి కరుణాకర్, నాగపురి చంద్రం, స్వర్గం చంద్రం సర్, దేవసాని వాసుదేవ్, గజ్వేల్ యువజన సంఘం ఉపాధ్యక్షులు షేర్ల నర్సింలు, మాదాసు కృష్ణ, మంగళపల్లి సత్యనారాయణ, పెండెం కృష్ణ, కంటి అద్దాల సుధాకర్, బండ్ల కోటి, గ్రామస్తులు షేర్ల రాములమ్మ, షేర్ల సంజీవులు, షేర్ల యాదగిరి, మహేషుని కృష్ణ (ఆర్.ఎం.పీ) తదితరులు మరియు గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## చిన్నారుల మరణాల నివారణకు సమగ్ర చర్యలు

**- డీఎంహెచ్‌వో డా. తుకారాం రాథోడ్**

**- జిల్లా డీఎంహెచ్‌వో కార్యాలయంలో చైల్డ్ డెత్ రివ్యూ నిర్వహణ.**

**మాతృ--శిశు ఆరోగ్య సేవల బలోపేతానికి సూచనలు.**




**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బ్యూరో వాసు,మే16(మీడియా టుడే):**
జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. తుకారాం రాథోడ్ ఆదేశాల మేరకు, జిల్లా చైల్డ్ హెల్త్ అండ్ ఇమ్యూనైజేషన్ అధికారి డా. ప్రతాప్ సమక్షంలో జిల్లా డీఎంహెచ్‌వో కార్యాలయంలో ఏప్రిల్ నెలకు సంబంధించిన చిన్నారుల మరణాలపై "చైల్డ్ డెత్ రివ్యూ" కార్యక్రమం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లాలో నమోదైన చిన్నారుల మరణాలకు సంబంధించిన వివరాలను సమగ్రంగా పరిశీలించి, మరణాలకు దారితీసిన కారణాలపై వైద్య అధికారులు చర్చించారు. భవిష్యత్తులో ఇలాంటి మరణాలు జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని అధికారులకు సూచనలు అందజేశారు. ఈ సందర్భంగా డీఎంహెచ్‌వో డా. తుకారాం రాథోడ్ మాట్లాడుతూ, మాతృ ,శిశు మరణాలను నివారించేందుకు ఆరోగ్య సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని సూచించారు. గర్భిణీలు, బాలింతలకు ప్రసవం అనంతరం పిల్లలు రెండేళ్ల వయస్సు వచ్చే వరకు ఆరోగ్య విద్య, పోషకాహార సూచనలు, టీకాలు, వైద్య సేవలపై నిరంతర అవగాహన కల్పించాలని తెలిపారు. గ్రామస్థాయిలో ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎంలు, ఆరోగ్య సిబ్బంది మరింత అప్రమత్తంగా పనిచేసి గర్భిణీలు, చిన్నారుల ఆరోగ్య పరిస్థితులను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని సూచించారు. ప్రతి చిన్నారి ఆరోగ్యవంతంగా ఎదగడానికి ప్రభుత్వ ఆరోగ్య సేవలను సమర్థవంతంగా వినియోగించుకోవాలని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్లు, సీహెచ్‌వో నాగభూషణం ,ఇతర ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## చెల్పూర్‌లో ఘనంగా మెగా రక్తదాన శిబిరం

**57 యూనిట్ల రక్తం సేకరణ యువత ఉత్సాహభరిత భాగస్వామ్యం**

**భూపాలపల్లి/ గణపురం మీడియా టుడే మే 16**




గణపురం మండలం చెల్పూర్ బస్టాండ్ కాంప్లెక్స్‌లో 'హెల్ప్ టు నీడీ' స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా రక్తదాన శిబిరం ఘన విజయాన్ని సాధించింది. కేటీపీపీ జెన్కో కానిస్టేబుల్స్ నిర్వహిస్తున్న ఈ సేవా సంస్థ ద్వితీయ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం నిర్వహించిన శిబిరంలో మొత్తం 57 యూనిట్ల రక్తం సేకరించారు. ప్రభుత్వ ఆసుపత్రి వైద్యాధికారుల పర్యవేక్షణలో ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు శిబిరం క్రమబద్ధంగా సాగింది. జెన్కో కానిస్టేబుల్స్, ఉద్యోగులు, స్థానిక యువతతో పాటు సంస్థ ద్వారా లబ్ధి పొందిన పేద కుటుంబాల సభ్యులు కూడా స్వచ్ఛందంగా రక్తదానం చేసి సేవాభావాన్ని చాటారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన జెన్కో విజిలెన్స్ అండ్ సెక్యూరిటీ ఆఫీసర్ ఊర్మిళ, ఫ్యాక్టరీ మేనేజర్ రఘుపతి రక్తదాతలకు ప్రశంసాపత్రాలు అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా సంస్థ ప్రతినిధులు మాట్లాడుతూ అత్యవసర పరిస్థితుల్లో ప్రాణాలను కాపాడే రక్తదానం మహాదానమని పేర్కొన్నారు. కార్యక్రమం విజయవంతానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులోనూ మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని వెల్లడించారు.

## భద్రగిరి మార్ట్ ఉత్పత్తులపై మంత్రికి వివరాలు

**పీఓ రాహుల్ కృషికి మంత్రి అభినందనలు**

**భద్రాచలం,మే 16,(మీడియా టుడే):**



ఆదివాసి గిరిజన మహిళలు, రైతులకు ఆర్థికంగా చేయూత అందించేందుకు ఐటిడీఏ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న భద్రగిరి మార్ట్ ఉత్పత్తులను గిరిజన సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కు అందజేసినట్లు ఐటిడీఏ ప్రాజెక్టు అధికారి రాహుల్ తెలిపారు. శుక్రవారం హైదరాబాద్ సచివాలయంలో నిర్వహించిన మహువ ఫ్లవర్ ప్రాజెక్ట్ వర్క్‌షాప్‌లో పాల్గొన్న ఆయన, భద్రాచలం ఐటిడీఏ తరపున భద్రగిరి మార్ట్ కార్యకలాపాలను వివరించారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని మహిళా సంఘాలు, గిరిజన మహిళలు తయారు చేస్తున్న మిల్లెట్ బిస్కెట్లు, ఇప్పపువ్వు లడ్లు, పచ్చళ్ళు, తృణధాన్యాలు, ఆర్గానిక్ ఉత్పత్తులు, అటవీ ఉత్పత్తులను మంత్రికి అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ, మార్కెట్ సౌకర్యం లేక ఇబ్బంది పడుతున్న గిరిజన మహిళలు, రైతులకు భద్రగిరి మార్ట్ ద్వారా మంచి వేదిక కల్పించారని అన్నారు. మధ్యదళారుల సమస్య లేకుండా గిరిజన ఉత్పత్తులను నేరుగా మార్కెట్‌కు అనుసంధానం చేసి ఆదివాసి కుటుంబాలకు ఆర్థిక బలం చేకూర్చుతున్న ఐటిడీఏ పీఓ రాహుల్‌ను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణలోని వివిధ ఐటిడీఏల పీఓలు, డీటీడీఓలు, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## అధిక జ్యేష్ఠ మాసం ఎఫెక్ట్

**జూన్ 18 వరకు శుభకార్యాలకు బ్రేక్**

**పండితులు బుసిగొండ సందీప్ చార్యులు**



**ములుగు జిల్లా ములుగు మండలం మే16(మీడియా టుడే)**
తెలుగు రాష్ట్రాల్లో ముగిసిన పెళ్లిళ్ల సందడితెలుగు రాష్ట్రాల్లో పెళ్లి బాజాలకు తాత్కాలికంగా విరామం లభించింది. మే 15 నుండి అధిక జ్యేష్ఠ మాసం ప్రారంభం కావడంతో జూన్ 18 వరకు ఎలాంటి శుభ ముహూర్తాలు లేవని ప్రముఖ పంచాంగ కర్త, పండితులు శ్రీ బుసిగొండ సందీప్ చార్యులు స్పష్టం చేశారు. ఈ శూన్య మాసం కారణంగా దాదాపు నెల రోజుల పాటు వివాహాలు, గృహప్రవేశాలు నిలిచిపోనున్నాయి .అధిక మాసంలో శుభకార్యాలు ఎందుకు చేయకూడదు? బుసిగొండ సందీప్ చార్యుల వివరణఈ కాలంలో శుభకార్యాలు నిషిద్ధం కావడానికి గల శాస్త్రీయ, జ్యోతిష్య కారణాలను పండిత బుసిగొండ సందీప్ చార్యులు గారు ఈ క్రింది విధంగా వివరించారు:సూర్య సంక్రమణం లేకపోవడం సూర్యుడు ఒక రాశి నుండి మరో రాశిలోకి మారకుండా ఒకే మాసంలో ఉండిపోవడాన్ని అధిక మాసం అంటారు. రవి సంక్రమణం లేని ఈ మాసాన్ని 'మల మాసం' లేదా 'శూన్య మాసం' అని పిలుస్తారు. శుభ ఫలితాల లోపం సూర్య గమనం సరిగ్గా లేని ఈ సమయంలో విశ్వంలో ఉత్పాదక శక్తి, అనుకూల తరంగాలు తక్కువగా ఉంటాయి. అందుకే ఈ రోజుల్లో లగ్నాలు పెడితే ఆ కార్యం ఆశించిన శుభ ఫలితాలను ఇవ్వదు. నిషిద్ధ కార్యాలు: ఈ నిబంధనల ప్రకారం జూన్ 18 వరకు వివాహాలు, ఉపనయనాలు, నూతన శంకుస్థాపనలు, గృహప్రవేశాలు, వ్యాపారాల ప్రారంభాలు మరియు విలువైన ఆస్తుల కొనుగోళ్లను పూర్తిగా వాయిదా వేసుకోవడం శ్రేయస్కరం. వ్యాపార రంగాలపై నెల రోజుల పాటు మందగమనంముహూర్తాలు లేకపోవడంతో పెళ్లిళ్ల సీజన్‌పై ఆధారపడిన పలు రంగాలు వెలవెల బోనున్నాయని పండితులు పేర్కొన్నారు. కల్యాణ మండపాలు, ఫంక్షన్ హాళ్ల బుకింగ్స్ పూర్తిగా నిలిచిపోయాయి. టెంట్ హౌస్, డెకరేషన్, క్యాటరింగ్ సర్వీసెస్ వారికి నెల రోజుల పాటు ఉపాధి తగ్గనుంది. పురోహితులు, మంగళ వాయిద్య బృందాలు కూడా తాత్కాలికంగా విశ్రాంతి తీసుకోనున్నారు. ఈ కాలం కేవలం ఆధ్యాత్మికతకే ప్రత్యేకంఅధిక మాసంలో శుభకార్యాలు చేయకూడదన్న నియమం ఉన్నప్పటికీ, ఇది దైవ చింతనకు అత్యంత పవిత్రమైన సమయమని బుసిగొండ సందీప్ చార్యులు తెలిపారు. ఈ 30 రోజులు జపాలు, హోమాలు, తీర్థయాత్రలు, పురాణ శ్రవణం మరియు దానధర్మాలు చేయడం వల్ల సాధారణ రోజుల కంటే వంద రెట్లు ఎక్కువ పుణ్యఫలం లభిస్తుందని ఆయన సూచించారు. మళ్లీ శుభ ముహూర్తాలు ఎప్పుడంటే ఈ తాత్కాలిక బ్రేక్ జూన్ 18తో ముగుస్తుంది. జూన్ 19వ తేదీ నుంచి నిజ ఆషాఢ మాసం ప్రారంభం కావడంతో తిరిగి సరికొత్త శుభ ముహూర్తాలు అందుబాటులోకి వస్తాయని పండితులు వెల్లడించారు. జూన్ 19 తర్వాత పెళ్లిళ్లు చేసుకోవాలనుకునే వారు ఇప్పటికే కల్యాణ మండపాలు, ఇతర ఏర్పాట్లను ముందస్తుగా సిద్ధం చేసుకుంటున్నారు.

## ప్రకాష్ నగర్ కనకదుర్గమ్మ గుడి ప్రాంగణంలో హైమాక్స్ లైట్స్ ప్రారంభం

**ఎన్నికల ప్రచారంలో మాట ఇచ్చి నెరవేర్చిన ఎనిమిదో వార్డు కౌన్సిలర్ చక్రి నాయక్**

**మిర్యాలగూడ, మే 16 (మీడియా టుడే)**



మిర్యాలగూడ పట్టణ ఎనిమిదవ వార్డు కనకదుర్గమ్మ, మహంకాళి గుడి ప్రాంగణంలో ఐమాక్స్ లైట్స్ నిర్వహిస్తానని ఎనిమిదవ వార్డు కౌన్సిలర్ చక్రి నాయక్ ఎన్నికల ప్రచారంలో హామీ ఇచ్చారు. గెలిచిన మూడు నెలలకే ఇచ్చిన హామీ నెరవేర్చినందుకు వార్డు ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. వార్డు కౌన్సిలర్ మాట్లాడుతూ మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ఆదేశాల మేరకు మున్సిపల్ చైర్మన్ సుధా బాలకృష్ణ, వైస్ చైర్మన్ శిరీష నవీన్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నూకల వేణుగోపాల్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో వారి సహకారంతో నెరవేర్చాననీ అన్నారు. వార్డులో ఉన్నటువంటి సమస్యలన్నిటిని త్వరలో పూర్తి చేస్తానని పేర్కొన్నారు. మొట్టమొదటి కౌన్సిలర్ గా గెలిచిన మూడు నెలలకే ఇచ్చిన హామీలు నెరవేర్చిన కౌన్సిలర్ ని గెలిపించు కోవడం చాలా సంతోషంగా ఉందని వార్డు ప్రజలు పేర్కొన్నారు. అతిత్వరలో వార్డులో ఉన్నటువంటి సమస్యలను పూర్తి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తొమ్మిదవ వార్డ్ కౌన్సిలర్ అవుట శ్రీనివాస్, భావండ్ల పాండు మదనాచారి, ఒగ్గు రామారావు, తేలుకుంట్ల శేఖర్, జగన్, మధు, రాజా, బిఎల్ఆర్ బ్రదర్స్, వార్డు ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణలో ఓటర్ల ప్రత్యేక ముమ్మర సవరణ షెడ్యూల్ విడుదల

**సీఈఓ సి.సుదర్శన్ రెడ్డి- కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి**

**జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ సిహెచ్ మహేందర్ జి హాజరయ్యారు**



**ములుగు జిల్లా బ్యూరో మే16(మీడియా టుడే)**
తెలంగాణ రాష్ట్రంలో ఓటర్ల జాబితా ప్రత్యేక ముమ్మర సవరణ ప్రక్రియ ప్రారంభమైందని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సి.సుదర్శన్ రెడ్డి IAS తెలిపారు. శనివారం బి.ఆర్.కె.ఆర్ భవన్ కాన్ఫరెన్స్ హాల్ నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్ల తో సీఈవో సి.సుదర్శన్ రెడ్డి, అదనపు సీఈఓ డాక్టర్ వాసం వెంకటేశ్వర్ రెడ్డి, ప్రభుత్వ అదనపు కార్యదర్శి శంకర్ లతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి ములుగు జిల్లా కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ సిహెచ్ మహేందర్ జి హాజరయ్యారు. ఈ సందర్భంగా సీఈఓ సి.సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ సవరణ ప్రక్రియకు సంబంధించిన పూర్తి వివరాలను, షెడ్యూల్ వివరాలను వెల్లడించారు.ప్రత్యేక ముమ్మర సవరణ (SIR) షెడ్యూల్ వివరాలు.రాష్ట్రంలో ఓటర్ల సవరణ ప్రక్రియ క్రింది విధంగా సాగనుంది:ఇంటింటి గుర్తింపు 25 జూన్ 2026 నుండి 24 జూలై 2026 వరకు జరగనుంది.ముసాయిదా ఓటర్ల జాబితా ప్రచురణ 31 జూలై 2026 జరుగుతుంది.అభ్యంతరాలు, క్లెయిమ్‌ల దాఖలు కాలపరిమితి 31 జూలై 2026 నుండి 30 ఆగస్టు 2026 వరకు దాఖలాలు చూసుకోవచ్చు.31 జూలై 2026 నుండి 28 సెప్టెంబర్ 2026 వరకు నోటీసుల జారీ, విచారణ, అభ్యంతరాల పరిష్కారం.01 అక్టోబర్ 2026 తుది ఓటర్ల జాబితా ప్రచురణ జరుగుతుందన్నారు.ముఖ్యమైన మార్గదర్శకాలు నిబంధనలుబీఎల్ఓల బాధ్యత బూత్ స్థాయి అధికారులు (BLOs) ప్రతి ఓటరు ఇంటికి వెళ్లి, పాక్షికంగా ముద్రించిన ఎన్యుమరేషన్ ఫారాలను (EF) అందించి, వాటిని పూరించడంలో సహాయపడి సేకరిస్తారు. ఇందుకోసం బీఎల్ఓలు ప్రతి ఓటరు ఇంటిని కనీసం 3 సార్లు సందర్శించాల్సి ఉంటుందని పేర్కొన్నారు ఓటర్లు తమ ఎన్యుమరేషన్ ఫారాలను భారత ఎన్నికల సంఘం వెబ్‌సైట్ జశీవతీం.వఎఱ.స్త్రశీజ.ఱఅ ద్వారా ఆన్‌లైన్‌లో కూడా సమర్పించవచ్చని స్పష్టం చేశారు.ఓటర్లు సహాయం కోసం టోల్ ఫ్రీ నంబర్ 1950 ను సంప్రదించవచ్చు లేదా వెబ్‌సైట్/జుజ×చీజు యాప్ ద్వారా 'బుక్ ఏ కాల్ విత్ బీఎల్ఓ సదుపాయాన్ని ఉపయోగించుకోవచ్చు తెలిపారు.గుర్తింపు ప్రక్రియలో ఎన్యుమరేషన్ ఫారం (EF) మినహా ఎలాంటి ఇతర పత్రాలు సేకరించబడవు.ముసాయిదా ఓటర్ల జాబితా ప్రచురణ తర్వాత, లింకింగ్ సరిగ్గా లేని లేదా వ్యత్యాసాలు ఉన్న ఓటర్లకు ఈఆర్ఓ నోటీసులు జారీ చేస్తారు. అటువంటి వారు తమ పుట్టిన తేదీ స్థలాన్ని ధృవీకరించే పత్రాలను పాస్‌పోర్ట్, బర్త్ సర్టిఫికేట్, ఆధార్, ప్రభుత్వ గుర్తింపు కార్డులు మొదలైనవి ఈ క్రింది నిబంధనల ప్రకారం సమర్పించాల్సి ఉంటుంది.01.07.1987 కంటే ముందు జన్మించిన, కేవలం స్వంత ధృవీకరణ పత్రాలు.01.07.1987 -- 02.12.2004 మధ్య జన్మించిన వారు స్వంత పత్రాలతో పాటు తల్లి లేదా తండ్రి ధృవీకరణ పత్రం.02.12.2004 తర్వాత జన్మించిన వారు స్వంత పత్రాలతో పాటు తల్లి , తండ్రి ఇద్దరి ధృవీకరణ పత్రాలు సమర్పించాల్సి ఉంటుంది.మొత్తం అసెంబ్లీ నియోజకవర్గాలు: 119 జనరల్: 88, ఎస్సీ: 19, ఎస్టీ: 12 మొత్తం పోలింగ్ కేంద్రాలు:35,985 పట్టణ ప్రాంతాల్లో: 14,750, గ్రామీణ ప్రాంతాల్లో: 21,157 ఇందులో 1200 కంటే తక్కువ ఓటర్లు ఉన్న కేంద్రాలు 28,653 కాగా, 1200 కంటే ఎక్కువ ఓటర్లు ఉన్న కేంద్రాలు 7,332.ఎన్నికల యంత్రాంగంజిల్లా ఎన్నికల అధికారులు ణజూాం - 33ఓటర్ల నమోదు అధికారులు జు=ాం - 119సహాయ ఓటర్ల నమోదు అధికారులు AEROs - 867 బీఎల్ఓ సూపర్‌వైజర్లు - 3,596 బూత్ స్థాయి అధికారులు దీూాం - 35,985ప్రస్తుతం ఉన్న ఓటర్ల వివరాలు ఎలక్టరేట్ ఖం ఆన్ డేట్ రాష్ట్రంలో ప్రస్తుతం మొత్తం 3,39,24,664 మంది సాధారణ ఓటర్లు ఉన్నారు. పురుష ఓటర్లు:1,68,18,902 మహిళా ఓటర్లు:1,71,02,883 థర్డ్ జెండర్ ఓటర్లు: 2,879 దివ్యాంగ ఓటర్లు 5,22,946యువ ఓటర్లు (18-19 సంవత్సరాలు): 8,18,605సీనియర్ సిటిజన్లు (85ం సంవత్సరాలు): 2,09,086విదేశీ ఓటర్లు 3,573సర్వీస్ ఓటర్లు:15,900ముందస్తు ఓటర్ల మ్యాపింగ్‌రాష్ట్రంలోని మొత్తం ఓటర్లలో ఇప్పటివరకు 2,18,39,741 మంది ఓటర్ల మ్యాపింగ్ పూర్తయిందని, ఇది మొత్తం ఓటర్లలో 64.38% అని సీఈఓ సుదర్శన్ రెడ్డి వెల్లడించారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ఈ ప్రత్యేక సవరణ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో వెంకటేష్, ములుగు తహసిల్దార్ విజయ భాస్కర్, ఎలక్షన్ సెల్ తహసిల్దార్ సలీం, డిప్యూటీ తహసిల్దార్ నితీష్ కుమార్ సంబధిత అధికారులు,తదితరు పాల్గొన్నారు.

# ఉప్పల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి కూలర్ల పంపిణీ

**కాలేరు యమునా బాయి ట్రస్ట్, ఉప్పల్ ప్రెస్ క్లబ్(పి, ఈ) ఆధ్వర్యంలో**

**- ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి చేతుల మీదుగా పంపిణీ**




**ఉప్పల్, మే 16(మీడియా టుడే ప్రతినిధి):**
కాలేరు యమునాబాయి ట్రస్ట్, ఉప్పల్ ప్రెస్ క్లబ్ (పీ అండ్ ఈ) సంయుక్త ఆధ్వర్యంలో ఉప్పల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శనివారం మధ్యాహ్నం 2:30 గంటలకు కూలర్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కూలర్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వేసవి కాలంలో రోగులు, వైద్య సిబ్బందికి ఉపశమనం కలిగించేలా ఈ కూలర్లు ఉపయోగపడతాయని ఆయన పేర్కొన్నారు. సమాజంలో సేవాభావంతో పనిచేస్తున్న కాలేరు యమునాబాయి ట్రస్ట్ ప్రతినిధులను, ప్రజా సమస్యలను నిరంతరం వెలుగులోకి తీసుకువస్తూనే సామాజిక కార్యక్రమాల్లోనూ ముందుండి పాల్గొంటున్న ఉప్పల్ ప్రెస్ క్లబ్( ప్రింట్, ఎలక్ట్రానిక్) సభ్యులను ప్రత్యేకంగా అభినందించారు. ప్రజలకు అవసరమైన సమయంలో సేవా కార్యక్రమాలు నిర్వహించడం గొప్ప విషయమని, సామాజిక బాధ్యతతో ముందుకు వచ్చే సంస్థలు సమాజానికి ఆదర్శంగా నిలుస్తాయని పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి ప్రజా ప్రయోజన కార్యక్రమాలు మరిన్ని నిర్వహించాలని ఆకాంక్షించారు. కాలేరు యమునా బాయ్ ట్రస్ట్ చైర్మన్ కాలేరు జై నవీన్ మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా ట్రస్ట్ పేరుతో అనేక సేవా కార్యక్రమాలు చేపడుతున్నట్లు ఆయన వెల్లడించారు. ఉప్పల్ ప్రెస్ క్లబ్ (ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియా) అధ్యక్షులు వడ్డేపల్లి కిషోర్ మాట్లాడుతూ ప్రజా సమస్యల ను వెలుగులోకి తీసుకురావడంతో పాటు సేవ చేయాలన్న దృక్పథంతో ముందుకు వెళుతున్నట్లు తెలిపారు. త్వరలోనే క్లబ్ సభ్యులందరికీ ఇన్సూరెన్స్ కార్యక్రమం చేపట్టినట్లు, మెగా హెల్త్ క్యాంపు నిర్వహించేందుకు సన్నద్ధమవుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలోఉప్పల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిణి డాక్టర్ సౌశిల్యారాణి, ఫార్మసిస్ట్ నగేష్, ఉప్పల్ ప్రెస్( క్లబ్ ప్రింట్ ఎలక్ట్రానిక్ ) ప్రధాన కార్యదర్శి ఆనందా నరసింహారెడ్డి, ముఖ్య సలహాదారులు కంచుకట్ల శ్రీనివాస్, వర్కింగ్ ప్రెసిడెంట్ పయ్యవుల సంతోష్, ఉపాధ్యక్షులు ఇడపాక సురేష్, బోడ ప్రవీణ్, ఓరుగంటి నరేందర్, కార్యనిర్వాహణ కార్యదర్శి కే కరుణాకర్ గౌడ్, జాయింట్ సెక్రెటరీ డి దేవకుమార్, సంస్కృతిక కార్యదర్శి షేక్ యాకూబ్ పాషా, నెమ్మడి వెంకన్న కోశాధికారి రెడ్డి మల్ల యాదగిరి, జి సోనీ శ్రీ బి ఆర్ ఎస్ నాయకులు అన్య బాలకృష్ణ, జెట్టా కిషోర్ నరేందర్ రాజు, సంజయ్ జెన్, సూరం శంకర్,మాస శేఖర్, నిరంజనా చారి, కైసర్ ఖదీర్, రవి ప్రసాద్, గణేష్ నేత, జ్ఞానేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# డెంగ్యూపై ప్రజల్లో చైతన్యం కల్పించాలి

**ఖానాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ**




**వరంగల్ జిల్లా బ్యూరో మే 16,మీడియా టుడే.**
ఖానాపురం మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో జాతీయ డెంగ్యూ నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం విస్తృత అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి డాక్టర్ జ్యోతి నేతృత్వంలో ఆరోగ్య సిబ్బంది, నర్సింగ్ అధికారులు కలిసి మండల కేంద్రంలో అవగాహన ర్యాలీ చేపట్టి ప్రజలకు డెంగ్యూ వ్యాధి నివారణ చర్యలపై సూచనలు అందించారు. ఈ సందర్భంగా డాక్టర్ జ్యోతి మాట్లాడుతూ డెంగ్యూ వంటి కీటక జనిత వ్యాధులు వర్షాకాలంలో ఎక్కువగా వ్యాపించే అవకాశముంటుందని తెలిపారు. ముఖ్యంగా నిల్వ నీటిలో పెరిగే ఈడిస్ ఈజిప్టై దోమల వల్ల డెంగ్యూ వ్యాధి వ్యాప్తి చెందుతుందని చెప్పారు. ప్రతి సంవత్సరం మే 16న ఆరోగ్యం మరియు కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలోని జాతీయ కీటక జనిత వ్యాధుల నియంత్రణ కేంద్రం దేశవ్యాప్తంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తుందని వెల్లడించారు.ప్రజల సహకారం లేకుండా డెంగ్యూ నియంత్రణ సాధ్యం కాదని పేర్కొంటూ "పరిశీలించండి -- శుభ్రం చేయండి -- కప్పి ఉంచండి" అనే నినాదంతో ప్రతి ఒక్కరూ తమ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని కోరారు. ఇంటి వద్ద నిల్వ నీరు లేకుండా చూసుకోవడం, కూలర్లు, పూల కుండీలు, కొబ్బరి బోండాలు, పాత టైర్లు వంటి వాటిని తరచూ శుభ్రం చేయడం ద్వారా దోమల సంతానోత్పత్తిని అరికట్టవచ్చని తెలిపారు.అదేవిధంగా దోమల కాటుకు గురికాకుండా దోమతెరలు వినియోగించడం, దోమల నివారణ మందులు ఉపయోగించడం, పూర్తిగా శరీరాన్ని కప్పే దుస్తులు ధరించడం వంటి జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అధిక జ్వరం, తలనొప్పి, కండరాల నొప్పులు, దద్దుర్లు వంటి లక్షణాలు కనిపించిన వెంటనే సమీప ప్రభుత్వ ఆసుపత్రిని సంప్రదించాలని ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ దామోదర్ రెడ్డి, నర్సింగ్ ఆఫీసర్లు చిన్ని, హేమలత, సబిత, ఫార్మసీ ఆఫీసర్ శ్రీనివాస్ చారి, వైద్య సిబ్బంది భాస్కర్, పరోషిని, విజయరాణి, వినోద, జ్యోతి, రమాదేవి, ప్రతిభ, హరికిషన్, సదానందం తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి కార్మిక హక్కుల కోసం ఏఐటియుసి పోరాటం

**- బ్రాంచి కార్యదర్శి వై. రాంగోపాల్ - ఏఐటియుసి లో భారీ చేరికలు**

**మణుగూరు,మే 16,(మీడియా టుడే):**
సింగరేణి కార్మికుల హక్కుల పరిరక్షణతో పాటు సంస్థ భవిష్యత్ కోసం కూడా ఏఐటీయూసీ నిరంతరం పోరాటం చేస్తుందని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ మణుగూరు బ్రాంచి కార్యదర్శి వై. రాంగోపాల్ అన్నారు. మణుగూరు ఓసీలో నిర్వహించిన గేట్ మీటింగ్‌లో ఆయన మాట్లాడారు.మెడికల్ బోర్డు, డిపెండెంట్స్ నియామక పత్రాలు, పెర్క్స్‌పై రూ.91 కోట్ల పన్ను చెల్లింపు, కార్మికుల సొంతింటి కల సాకారం వంటి పలు కీలక సమస్యల పరిష్కారానికి యాజమాన్యం హామీ ఇచ్చిందని తెలిపారు. ఇటీవల ఏఐటీయూసీ నాయకత్వం,సింగరేణి యాజమాన్యం మధ్య జరిగిన సమావేశంలో ఈ అంశాలపై విస్తృతంగా చర్చించినట్లు వివరించారు. ఈ సందర్భంగా మణుగూరు ఓసీకి చెందిన గొప్ప




సుధాకర్, వెంకటేష్, అనిల్, సురేష్, దీపక్, అశోక్, శ్రీనివాస్ తదితరులు ఏఐటీయూసీలో చేరారు. వారికి వై. రాంగోపాల్, ఆదేర్ల సురేందర్‌లు ఏఐటీయూసీ కండువాలు కప్పి యూనియన్‌లోకి ఆహ్వానించారు. ఫిట్ సెక్రటరీ వి. సాయి ప్రకాష్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో అసిస్టెంట్ పిట్ సెక్రటరీ చొప్ప సుధాకర్, ఉపేందర్ ఫోర్‌మన్, రాం బ్రహ్మం, మంద కోటేశ్వరరావు, రమేష్, సురేష్, పరమేశ్, త్రినాథ్, శంకర్, సలీం పాషా, నవీన్, పాటి ప్రసాద్, బీచ్చు, రత్న తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు కృత్రి మ మేధస్సు,,నవకల్పన

**సాంకేతికపైఅవగాహన ప్రిన్సిపల్ శర్వాణి**



**మీడియా టుడే కల్వకుర్తి నియోజకవర్గ ప్రతినిధి మే 16**
విద్యా వారోత్సవాల్లో భాగంగా 6వ రోజు ప్రభుత్వ డిగ్రీ కళాశాల కల్వకుర్తిలో శనివారం కృత్రిమ మేధస్సు(ూ×),విద్యార్థుల నైపుణ్యాలపై అవగాహన ప్రిన్సిపల్ ప్రొ. శర్వాణి ఆధ్వర్యంలో నిర్వహించారు. మారుతున్న కాలానికి అనుగుణంగా విద్యార్థులు నైపుణ్యాలతో పాటు నవకల్పనలతో కూడిన సాంకేతికతను విద్యతోపాటు పెంచుకోవాలన్నారు. విద్య,వైద్యం,వ్యవసాయం,పరిశ్రమలు, బ్యాంకింగ్, ఫైనాన్స్, రవాణా,వినోదం ,భాష,కమ్యూనికేషన్లలో కృత్రిమ మేధస్సులాభనష్టాలను మరియు వాటి ఉపయోగాలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలోఅధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజల ఆరోగ్య భద్రతే లక్ష్యం

**ఎమ్మెల్యే జారె ఆదినారాయణ**

**- నిమ్స్‌లో రోగులను పరామర్శించిన ఎమ్మెల్యే**

**- పేదలకు మెరుగైన వైద్యం అందించడమే ప్రభుత్వ లక్ష్యం**



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బ్యూరో వాసు,మే16(మీడియా టుడే):**
అశ్వారావుపేట నియోజకవర్గ ప్రజల ఆరోగ్య సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూఅండగా ఉంటామని ఎమ్మెల్యే జారె ఆదినారాయణ తెలిపారు. శనివారం హైదరాబాద్‌లోని నిమ్స్ ఆసుపత్రిని సందర్శించిన ఆయన అక్కడ చికిత్స పొందుతున్న నియోజ కవర్గానికి చెందిన రోగులను పరామర్శించారు .ములకలపల్లి మండలానికి చెందిన గట్టిగొర్ల మహాలక్ష్మమ్మ, చంద్రుగొండ మండలం అనంతారం తండాకు చెందిన బానోత్ దినేష్‌కు అత్యవసర వైద్య చికిత్సల కోసం ప్రభుత్వం మంజూరు చేసిన చెరొక రూ.2.50 లక్షల చొప్పున మొత్తం రూ.5 లక్షల ఎల్ ఓ సి చెక్కులను ఎమ్మెల్యే అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ,పేద ప్రజలు డబ్బుల్లేక వైద్యం ఆపాల్సిన పరిస్థితి రాకూడదు అని అన్నారు. ప్రభుత్వం అందిస్తున్న ఆరోగ్య పథకాలు ప్రతి అర్హుడికి చేరేలా కృషి చేస్తున్నామని తెలిపారు.అనంతరం నందిపాడు గ్రామానికి చెందిన ఇనుముల లక్ష్మయ్య, బుచ్చన్నగూడెం గ్రామానికి చెందిన పామర్తి సుస్మిత, లచ్చాపురం దిబ్బగూడెంకు చెందిన గురింద గోపాలరావును పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. కుటుంబ సభ్యులకు ధైర్యం చెబుతూ మెరుగైన వైద్యం అందించాలని వైద్యులను కోరారు.ప్రజల ఆరోగ్యం కంటే ముఖ్యమైనది మరొకటి లేదు... అవసరమైన సమయంలో ప్రభుత్వం, నేను మీకు అండగా ఉంటాం అని ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు.ఆసుపత్రి వైద్యులతో సమావేశమైన ఎమ్మెల్యే, నియోజకవర్గం నుంచి వచ్చే పేద రోగులకు నాణ్యమైన వైద్యం అందించాలని సూచించారు. ఆరోగ్యశ్రీ, సీఎం రిలీఫ్ ఫండ్,ఎల్ ఓ సి వంటి పథకాల ద్వారా సత్వర సహాయం అందించాలని అధికారులను కోరారు.గ్రామీణ ప్రాంత ప్రజలకు వైద్య సహాయం అందించడంలో ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టి పనిచేస్తోందని ఎమ్మెల్యే పేర్కొన్నారు.

## దుబాయ్ లో ప్రముఖ అంతర్జాతీయ రిక్రూట్మెంట్ సంస్థ ప్రతినిధులతో సమావేశం

**-టాస్క్- సి.ఓ.ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి**


{File photo}

**మీడియా టుడే కల్వకుర్తి నియోజకవర్గ ప్రతినిధి మే 16**
కల్వకుర్తి యువతకు అంతర్జాతీయ ఉపాధి అవకాశాల కల్పనకుదుబాయ్‌లో ప్రముఖ గ్లోబల్ రిక్రూట్‌మెంట్ సంస్థ ప్రతినిధులను కలిసి కల్వకుర్తికి ఆహ్వానించినఐక్యత ఫౌండేషన్ చైర్మన్,టాస్క్ సి.ఓ.ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి.యువతకు దేశీయ, అంతర్జాతీయ స్థాయిలో మెరుగైన ఉద్యోగ అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో నిరంతరం కృషి చేస్తున్నసుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి.దుబాయ్‌లోప్రముఖ అంతర్జాతీయ రిక్రూట్‌మెంట్ మరియు హ్యూమన్ రిసోర్స్ dŸ+dŸœMansra Human Resources Consultancy ప్రతినిధులను మర్యాదపూర్వకంగా కలిసి ప్రత్యేకంగా సమావేశమయ్యారు,ఈ సందర్భంగా మాట్లాడుతూ..ఐటీ మరియు నాన్-ఐటీ రంగాల్లో నైపుణ్యం కలిగిన అభ్యర్థులకు ప్రపంచవ్యాప్తంగా ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్న ఈ సంస్థ, దుబాయ్‌తో పాటు అమెరికా మరియు యూరప్ దేశాల్లో కూడా తన సేవలను విజయవంతంగా విస్తరించిందని,ముఖ్యంగా సాఫ్ట్‌వేర్, ఇంజినీరింగ్, టెక్నికల్, అడ్మినిస్ట్రేటివ్, కార్పొరేట్ మరియు పలు ప్రొఫెషనల్ రంగాల్లో నిపుణుల నియామకంలో సంస్థకు ప్రత్యేక గుర్తింపు ఉంది అని తెలియజేస్తూ,ఈ సందర్భంగా కల్వకుర్తి ప్రాంత యువతలో ఉన్న ప్రతిభ, నైపుణ్యాలు, ఉద్యోగ అవకాశాలపై ఉన్న ఆసక్తి గురించి సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డిసంస్థ ప్రతినిధులకు వివరించి,సరైన శిక్షణ, మార్గదర్శకం మరియు అవకాశాలు కల్పిస్తే గ్రామీణ ప్రాంత యువత కూడా అంతర్జాతీయ స్థాయిలో రాణించగలరని,రాబోయే కొన్ని నెలల్లో కల్వకుర్తి ప్రాంతాన్ని సందర్శించి స్థానిక యువతకు ఉపాధి అవకాశాలపై అవగాహన కార్యక్రమాలు, ప్రత్యేక జాబ్ డ్రైవ్స్ నిర్వహించాలని సంస్థ ప్రతినిధులను సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి ఆహ్వానించారు,సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డిఆహ్వానానికి సంస్థ ప్రతినిధులు సానుకూలంగా స్పందిస్తూ..త్వరలో కల్వకుర్తి ప్రాంతంలో ఐటీ మరియు నాన్-ఐటీ రంగాలకు సంబంధించిన ఉపాధి అవకాశాలపై ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టి యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించే దిశగా సంస్థ ముందుకొచ్చినట్టు పేర్కొన్నారు..ఈ కార్యక్రమంలోసుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి,ప్రముఖ రిక్రూట్మెంట్ సంస్థ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రకాష్ నగర్ కనకదుర్గమ్మ గుడి ప్రాంగణంలో హైమాక్స్ లైట్స్ ప్రారంభం

**ఎన్నికల ప్రచారంలో మాట ఇచ్చి నెరవేర్చిన ఎనిమిదో వార్డు కౌన్సిలర్ చక్రి నాయక్**



**మిర్యాలగూడ, మే 16 (మీడియా టుడే):**

మిర్యాలగూడ పట్టణ ఎనిమిదవ వార్డు కనకదుర్గమ్మ, మహంకాళి గుడి ప్రాంగణంలో ఐమాక్స్ లైట్స్ నిర్వహిస్తానని ఎనిమిదవ వార్డు కౌన్సిలర్ చక్రి నాయక్ ఎన్నికల ప్రచారంలో హామీ ఇచ్చారు. గెలిచిన మూడు నెలలకే ఇచ్చిన హామీ నెరవేర్చినందుకు వార్డు ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. వార్డు కౌన్సిలర్ మాట్లాడుతూ మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ఆదేశాల మేరకు మున్సిపల్ చైర్మన్ సుధా బాలకృష్ణ, వైస్ చైర్మన్ శిరీష నవీన్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నూకల వేణుగోపాల్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో వారి సహకారంతో నెరవేర్చానని అన్నారు. వార్డులో ఉన్నటువంటి సమస్యలన్నిటిని త్వరలో పూర్తి చేస్తానని పేర్కొన్నారు. మొట్టమొదటి కౌన్సిలర్ గా గెలిచిన మూడు నెలలకే ఇచ్చిన హామీలు నెరవేర్చిన కౌన్సిలర్ ని గెలిపించు కోవడం చాలా సంతోషంగా ఉందని వార్డు ప్రజలు పేర్కొన్నారు. అతిత్వరలో వార్డులో ఉన్నటువంటి సమస్యలను పూర్తి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తొమ్మిదవ వార్డ్ కౌన్సిలర్ అవుట శ్రీనివాస్, భావండ్ల పాండు మదనాచారి, ఒగ్గ రామారావు, తేలుకుంట్ల శేఖర్, జగన్, మధు, రాజా, బిఎల్ఆర్ బ్రదర్స్, వార్డు ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# ట్రాఫిక్ నియంత్రపై క్షేత్రస్థాయిలో ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి స్పెషల్ డ్రైవ్




**మిర్యాలగూడ, మే 16 (మీడియా టుడే)**

మిర్యాలగూడ పట్టణంలో ట్రాఫిక్ నియంత్రపై క్షేత్రస్థాయిలో ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. పట్టణ అభివృద్ధి, ప్రజల సౌకర్యార్థం ట్రాఫిక్ సమస్యకు శాశ్వత పరిష్కారం కనుగొనడమేలక్ష్యంగా శాసనసభ్యులు రంగంలోకి దిగారు. మున్సిపల్, పోలీస్ శాఖల ఉన్నతాధికారులతో కలిసి పట్టణంలోని ప్రధాన రహదారులపై స్వయంగా పర్యటించి, ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు. రహదారుల విస్తరణ, పార్కింగ్ సమస్యలు, ట్రాఫిక్ మళ్లింపులపై అధికారులకు పలు కీలక సూచనలు చేశారు. పర్యటనలో భాగంగా పట్టణంలోని స్థానిక వ్యాపారస్తులు, దుకాణదారులతో మాట్లాడి ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించారు. రహదారులకు ఇరువైపులా, ఫుట్‌పాత్‌లపై కస్టమర్ల వాహనాలు నిలపకుండా చూడాల్సిన బాధ్యత వ్యాపారస్తులదేనని స్పష్టం చేశారు. వాహనదారులు తమ వాహనాలను కేటాయించిన పార్కింగ్ ప్రదేశాలలోనే ఉంచేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. నిబంధనలకు విరుద్ధంగా రోడ్లపై ఇష్టానుసారంగా వాహనాలు పార్కింగ్ చేస్తే ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని, చట్టప్రకారం కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. సాగర్ రోడ్డులో నూతనంగా నిర్మిస్తున్న సెంట్రల్ డివైడర్ల పనులను ఎమ్మెల్యే దగ్గరుండి పరిశీలించారు. పనులు నాణ్యతతో వేగంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. వాహనదారుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని, ప్రజల సౌకర్యార్థం రహదారిపై అత్యంత అవసరమైన ప్రాంతాలలో శాస్త్రీయంగా యూటర్న్ లు ఏర్పాటు చేస్తామని ఈ సందర్భంగా ఆయన ప్రకటించారు. పట్టణాన్ని అందంగా, ట్రాఫిక్ రహితంగా తీర్చిదిద్దేందుకు ప్రజలు, వ్యాపార సముదాయాల నిర్వాహకులు పూర్తి స్థాయిలో సహకరించాలని పిలుపు నిచ్చారు. ఈ డ్రైవ్‌లో ఎమ్మెల్యే వెంట మున్సిపల్ చైర్మన్ సుధా బాలకృష్ణ, వైస్ చైర్మన్ శిరీష నవీన్, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, డీఎస్పీ రాజశేఖరరాజు, స్థానిక సీఐ, ఎస్సైలు, మున్సిపల్ ఇంజనీరింగ్ అధికారులు, పోలీస్ సిబ్బంది, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగ మేళాతో ఉపాధి పొందిన నిరుద్యోగులు ప్రిన్సిపల్ ప్రొఫెసర్ శర్వాణి


**మీడియా టుడే కల్వకుర్తి నియోజకవర్గ ప్రతినిధి మే 16**



కల్వకుర్తి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపల్ ప్రొఫెసర్ శర్వాణి ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన ఉద్యోగమేళాలో నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించబ డ్డాయన్నారు. హైదరాబాదులోని నిర్మాణ్ ఆర్గనైజేషన్, ముత్తూట్ ఫైనాన్స్,చోళ కంపెనీ,కేవల్ గ్రూపు, ఫైస్టార్,ఫ్యాక్స్ కం, ట్రెండ్స్,జియో నిర్వహించిన ఇంటర్వ్యూలలో 40 మందికి పైగా తుక్కుగూడ కల్వకుర్తి పరిసర ప్రాంతాల్లో ఉద్యోగాలు పొందినట్లు తెలిపారు. ఉద్యోగమేళా ద్వారా ఉపాధి అవకాశాలు పొందినందుకు నిరుద్యోగ అభ్యర్థులు సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అకాడమీఆర్గనైజర్ డా. రాజు,కృష్ణ ప్రసాద్,టాస్క్ మెంటర్ రామకృష్ణ, అధ్యాపకులు ,అధ్యాపకేత్ర సిబ్బంది పాల్గొన్నారు.

# బోరుబావిలో పడిన బాలుడునీ కాపాడబోయి తాత మృతి

**మిర్యాలగూడ, మే 16 (మీడియా టుడే):**



మిర్యాలగూడ పరిధి ఊట్లపల్లి శివారులో హృదయ విచారక ఘటన చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం నాలుగేళ్ల బాలుడు ఆడుకుంటూ వెళ్లి బోరు గుంతలో పడ్డాడు. మనవడిని కాపాడాలి అంటూ ప్రాణాలను పణంగా పెట్టి బోరు గుంతలోకి తాత వెంకన్న దిగాడు. అయితే లోతైన బోరు గుంతలో ఊపిరాడక ఇద్దరూ ఇరుక్కుపోవడంతో అప్రమత్తమైన స్థానిక గ్రామ ప్రజలు మిర్యాలగూడ రూరల్ పోలీసులు, రెస్క్యూ సిబ్బందికి తెలియజేశారు. వారు హుటా హుటాన ఘటనా స్థలికి చేరుకొని గంటల పాటు రెస్క్యూ ఆపరేషన్ కొనసాగించారు. చిన్నారిని సురక్షితంగా బయటకు తీశారు. అప్పటికే తీవ్ర అస్వస్థతకు గురైన తాత వెంకన్న పరిస్థితి విషమించడంతో ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో కన్నుమూశారు. మనవడి కోసం ప్రాణత్యాగం చేసిన తాత మరణించడంతో కుటుంబ సభ్యుల రోదనలు మిన్నంటాయి. రెస్క్యూ నిర్వహించి చిన్నారి ప్రాణం కాపాడిన రూరల్ పోలీసులకు గ్రామ ప్రజలు ప్రశంసలు తెలియజేశారు.

# నీట్ పేపర్ లీకేజీపై కఠిన చర్యలు తీసుకోవాలి

**- విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటం ఆడొద్దు : మాజీ సర్పంచ్ ఎముక జంగయ్య ఆగ్రహం**



**మీడియా టుడే కల్వకుర్తి నియోజకవర్గ ప్రతినిధి మే 16**

నీట్ పరీక్ష పేపర్ లీకేజీకి పాల్పడిన ఉద్యోగులను శాశ్వతంగా ఉద్యోగాల నుండి తొలగించాలని, లీకేజీకి సహకరించిన ప్రజాప్రతినిధులను పదవుల నుండి బర్తరఫ్ చేయాలని మాజీ సర్పంచ్ ఎముక జంగయ్య డిమాండ్ చేశారు. శనివారం కల్వకుర్తిలో ఆయన మాట్లాడుతూ.. 2021, 2024 సంవత్సరాల్లో జరిగిన నీట్ పేపర్ లీకేజీల తరువాత కూడా 2026లో మళ్లీ ఇలాంటి ఘటన జరగడం అత్యంత దురదృష్టకరమని ఆవేదన వ్యక్తం చేశారు. నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ నీట్ పరీక్ష నిర్వహణ బాధ్యతల నుండి తప్పుకోవాలని, కేంద్ర విద్యాశాఖ మంత్రి మరియు రాజస్థాన్ విద్యాశాఖ మంత్రి నైతిక బాధ్యత వహిస్తూ రాజీనామా చేయాలని కోరారు. దేశవ్యాప్తంగా సుమారు 22 లక్షల మంది, రాష్ట్రంలో 72 వేలకుపైగా విద్యార్థులు నీట్ పరీక్ష రాశారని, పరీక్ష మళ్లీ నిర్వహించాల్సివస్తేవిద్యార్థులకు ప్రభుత్వాలు నష్టపరిహారం చెల్లించాలని అన్నారు. ఉత్తరాది విద్యార్థులకు అనుకూలంగా వ్యవహరించేందుకు పేపర్ లీకేజీలు జరుగుతున్నాయని, దక్షిణాది విద్యార్థులకు అన్యాయం జరుగుతోందని ఆయన ఆరోపించారు. ఈ లీకేజీల వల్ల విద్యార్థుల సమయం, డబ్బు వృథా కావడంతో పాటు మానసిక ఆందోళనకు గురవుతున్నారని పేర్కొన్నారు. విద్యార్థులు నిరాశ చెందకుండా మనోధైర్యంతో ముందుకు సాగాలని సూచించిన ఆయన, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటం ఆడితే ప్రజలు ప్రభుత్వాలను క్షమించరని హెచ్చరించారు. భవిష్యత్తులో జరిగే పోటీ పరీక్షలు పారదర్శకంగా నిర్వహించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని మాజీ సర్పంచ్ ఎముక జంగయ్య కోరారు.

# వైశాఖ బహుళ అమావాస్య (విశేష శని అమావాస్య ) సందర్బంగా గో దాణా వితరణ కార్యక్రమం

**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :**

శ్రీ స్థంభాద్రి సేవా సమితి వారి ఆధ్వర్యంలో వైశాఖ మాస బహుళ అమావాస్య తిథి (శనివారం తో కూడిన శని అమావాస్య) ని పురస్కరించుకొని నగర పెద్దలు, మార్కెట్ సంభందించిన (దాల్, మొక్కజొన్నలు, మిర్చి, వస్త్ర, స్టీల్ ) వివిధ వ్యాపారులు, రుక్మిణి సిల్క్స్, గోభక్తులు, గో దాణా వితరణ శీలురు, మిత్రులు, సేవా సమితి సభ్యుల సహకారముతో ఖమ్మం కార్పొరేషన్ పరిధి లోని వివిధ గోశాలలకు రూ. 82,000/-ల విలువగల గో దాణాను ఓం శ్రీకృష్ణ గోశాలకు, టేకులపల్లి గోశాలకు, 3టౌన్ ప్రాంతం లోని శ్రీ లక్ష్మీ రంగనాధ స్వామి గోశాలకు, శ్రీ వీర బ్రహ్మేంద్ర స్వామి గోశాలకు, కాలవొడ్డు శ్రీ ఆంజనేయ స్వామి గోశాలకు, శ్రీ గుంటుమల్లన్న స్వామి గోశాలకు మరియు శ్రీ శృంగేరి శారద పీఠం గోశాల లకు పచ్చిగడ్డి, బెల్లం, తవుడు, మినప, పెసర, కంది, బొబ్బర్ల చున్నీ, వరిపేలాలు, కూరగాయలు, ఆకుకూరలు తదితర గో దాణా, గ్రాసంను దాతల మరియు సభ్యుల పక్షాన గోశాలల యాజమాన్యం వారికి వితరణ చేయడం జరిగినది. ఓం శ్రీకృష్ణ గోశాలకు విచ్చేసిన దాతలకు, సేవా సమితి సభ్యులతో గోపూజలు చేయించారు. ఈ గో సేవా కార్యక్రమంలో సేవా శ్రీ స్థంభాద్రి సేవా సమితి కన్వీనర్ తూములూరి లక్ష్మీ నరసింహ రావు, సభ్యులు దేవరశెట్టి రామారావు, సూరినేటి మల్లేశం, జంగిలి రమణ, వంగవీటి నవీన్, చల్లా రమేష్, కటకం శ్రీనివాసరావు,



జూలకంటి సంతోష్, మిట్టపల్లి ప్రభాకర్ రావు, సుంకరి యెల్లారావు, కారంశెట్టి నాగేశ్వరావు, అర్వపల్లి రామకృష్ణ, దొంగరి శివకృష్ణ, దాతలు మైలవరపు భద్రయ్య దంపతులు, దేవిశెట్టి అశోక్ కుమార్ దంపతులు, దివ్వెల నరేష్ లతో పాటు గోశాల భాద్యులు శ్రీ ఓం నారాయణ గారు, కేసా హనుమంతరావు, చైన్ సింగ్ గారు, టేకులపల్లి గోశాల శ్రీ ఆరుట్ల శ్రీనివాస చార్యులు గారు తదితరులు గోసేవలో పాల్గొన్నారు.

# దళితరత్న కోటపాటి రుక్మారావు కి ఘన సన్మానం



**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :**

టీఎన్జీవోస్ ఇరిగేషన్ మెయింటెనెన్స్ ఫోరం ఆధ్వర్యంలో ప్రభుత్వ హాస్టల్స్ పురోగతిలో, సామాజిక సేవా రంగంలో విశిష్ట సేవలు అందిస్తూ, ఉద్యోగుల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తున్న దళితరత్న, హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్స్ ఫోరం ఖమ్మం జిల్లా అధ్యక్షులు కోటపాటి రుక్మారావు ని ఆత్మీయంగా ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఫోరం నాయకులు మాట్లాడుతూ, రుక్మారావు హాస్టల్ విద్యార్థుల అభ్యున్నతి, ఎస్సీ సామాజిక వర్గాల సంక్షేమం, ఉద్యోగుల హక్కుల పరిరక్షణ, సామాజిక చైతన్య కార్యక్రమాల్లో విశేష సేవలు అందిస్తున్నారని కొనియాడారు. సేవాభావం, నిబద్ధత, సంఘటిత చైతన్యంతో ఆయన కొనసాగిస్తున్న సేవలు యువతకు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా కోటపాటి రుక్మారావు మాట్లాడుతూ, ఉద్యోగులు సంఘటిత శక్తితోనే తమ హక్కులను సాధించుకోగలరని తెలిపారు. యూనియన్ వ్యవస్థ ఉద్యోగులకు కన్నతల్లి వంటిదని, ప్రతి ఉద్యోగి సంఘం పట్ల ప్రేమాభిమానాలతో ఐక్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. తనకు ఘన సన్మానం నిర్వహించిన నిర్వాహకులకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ డి.ఈ. రాంబాబు , టీఎన్జీవోస్ ఇరిగేషన్ మెయింటెనెన్స్ ఫోరం అధ్యక్షులు బి. రమణారెడ్డి, కార్యదర్శి శ్రీనివాసరావు, కోశాధికారి ఈశ్వర్ బహదూర్, నాయకులు సురేష్, మల్లారెడ్డి, ప్రముఖ జర్నలిస్ట్ చిర్రా రవి, ఇతర నాయకులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

# ఎండి మునీర్ ప్రధమ వర్ధంతి వాల్ పోస్టర్ల విడుదల



**మందమర్రి / మీడియా టుడే మే 16 2026:**

మందమర్రిలోని ఏఐటీయూసీ కార్యాలయంలో స్వర్గీయ ఎండి మునీర్ ప్రధమ వర్ధంతి వాల్ పోస్టర్లను ఏఐటీయూసీ నాయకులు సైలేంద్ర సత్యనారాయణ భీమనాథన్ సుదర్శన్ లు విడుదల చేశారు. ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ ఈనెల 25వ తేదీ సోమవారం సాయంత్రం 5 గంటలకు మందమర్రి మార్కెట్ ప్రాంతంలో గల వీటి అబ్రహం గ్రౌండ్ వద్ద అమరుడు కమ్యూనిస్టువాది ప్రముఖ పాత్రికేయులు స్వర్గీయ ఎండి మునీర్ ప్రథమ వర్ధంతిని నిర్వహిస్తున్నామన్నారు. ఈ సందర్భంగా వీటి అబ్రహం ఎండి మునీర్ లకు ఘనంగా నివాళులర్పిస్తూ బహిరంగ సభ ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ఈ సభకు మిత్రులందరికీ ఆహ్వానిస్తూ సభను విజయవంతం చేయాలని కోరారు ఈ సభకు ముఖ్య అతిథులుగా వాసిరెడ్డి సీతారామయ్య తదితరులు పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ అడ్వకేట్ ఎండి సంధాని, గూడూరు ఆదిరెడ్డి ,శతగోపం కిష్టయ్య ,ఎండి అబ్బాస్, బర్ల సదానందం, ఉరకొండ రాజశేఖర్, ఎగ్గేటి రాజేశ్వరరావు, దొంతుల రాజ్యం ,కలవల శ్రీనివాస్, పారుపల్లి సంజీవ్, ములకలపల్లి వెంకటేశ్వర్లు, సట్ల కొండయ్య, శివాజీ శ్రీనివాస్, పాల్గొన్నారు

# పోతగాని గోపాల్ గౌడ్ ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ

**- నాచారం హెచ్ఎంటీ నగర్ డివిజన్‌లో**

**పాదచారులు, వాహనదారులకు ఉపశమనం**



**ఉప్పల్, మే 16 (మీడియా టుడే ప్రతినిధి):**

వేసవిలో ఎండ తీవ్రతను దృష్టిలో పెట్టుకుని నాచారం హెచ్ఎంటీ నగర్ డివిజన్ పరిధిలో రిలయన్స్ పక్కన మేడ్చల్ అర్బన్ జిల్లా అధికార ప్రతినిధి పోతగాని గోపాల్ గౌడ్ ఆధ్వర్యంలో పాదచారులు, వాహనదారులకు మజ్జిగ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. మండుటెండల్లో ప్రయాణికుల దాహార్తిని తీర్చేందుకు నిర్వహించిన ఈ కార్యక్రమానికి స్థానికుల నుంచి మంచి స్పందన లభించింది. ఈ సందర్భంగా పోతగాని గోపాల్ గౌడ్ మాట్లాడుతూ వేసవి కాలంలో ప్రజలకు ఉపశమనం కలిగించే చిన్న సహాయం కూడా ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. సమాజ సేవలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డివిజన్ సీనియర్ నాయకులు గడ్డం రాజిరెడ్డి, పోతగాని విజయలక్ష్మి, మంజులవాణి, సాయికిరణ్ గౌడ్, భరత్, కిరణ్, భాను, సాత్విక్, సన్నీ తేజ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా గ్రంథాలయంలో పుస్తక దినోత్సవం

**సర్పంచ్ కట్కూరి రాధిక శ్రీనివాస్**

**భూపాలపల్లి/ మీడియా టుడే మే 16**



గణపురం మండల కేంద్రంలో 99 రోజుల ప్రజా పాలన – ప్రగతి ప్రణాళికలో భాగంగా గ్రంథాలయంలో పుస్తక దినోత్సవం నిర్వహించడం జరిగింది ముఖ్య అతిథులుగా గ్రామ సర్పంచ్ కటుకూరి రాధిక శ్రీనివాస్ హాజరై సరస్వతి దేవి చిత్ర పటానికి జ్యోతి వెలిగించి ఘనంగా నిర్వహించడం జరిగింది వారు మాట్లాడుతూ గ్రంథాలయంలో ఉన్న ప్రతి పుస్తకం చాలా విలువైనది ప్రతి ఒక్కరూ వచ్చి పుస్తకాలు చదివి జ్ఞానాన్ని పెంచుకోవాలని చదువుకునే విద్యార్థులకు ప్రతి ఒక్కరికి ఉపయోగపడే పుస్తకాలు మహనీయుల చరిత్ర భారతీయ సంస్కృతి ప్రజా పాలన ఉద్యోగ అవకాశాలు సంబంధించిన పుస్తకాలు అందుబాటులో ఉంటాయని వారు అన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా మార్కెటింగ్ వైస్ చైర్మన్ రేపాక రాజేందర్ ఉప సర్పంచ్ ఓరుగంటి కృష్ణ అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షులు శనిగరపు రాజేందర్ వార్డు సభ్యులు తిక్క సంపత్ కోడెపాక అనిల్ పాసి కంటి రామకృష్ణ దూడపాక దుర్గయ్య దూడపాక అఖిల్ మైనార్టీ మండల నాయకులు ఎండి సైదులు ఎస్.కె బహదూర్ బొడిగె శివ గ్రంధాలయ సి బ్బంది ఆదిముల్లా మురళి తదితరులు పాల్గొన్నారు

# కామేపల్లి మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడుగా గుజ్జర్లపూడి రాంబాబు

**-మంత్రి పొంగులేటి, ఎంపీ బలరాం నాయక్, ఎమ్మెల్యే కోరం కనకయ్య, రాంరెడ్డి గోపాల్ రెడ్డి ఆశీర్వాదం తీసుకున్న గుజ్జర్లపూడి రాంబాబు.**



**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :**

తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఎంపీ బలరాం నాయక్, ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, తెలంగాణ రాష్ట్ర అగ్రికల్చర్ కమిషన్ డైరెక్టర్ రాంరెడ్డి గోపాల్ రెడ్డి ని కామేపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా నూతనంగా నియమించబడిన గుజ్జర్లపూడి రాంబాబు కామేపల్లి మండలానికి చెందిన జిల్లా కాంగ్రెస్ నేతలు డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లి బాబు యాదవ్, టిపిసిసి మెంబర్ పుచ్చకాయల వీరభద్రం, జిల్లా కార్యదర్శి షేక్ పతే మహమ్మద్,ఏపూరి మహేందర్,తోటకూరి శివయ్య, పిఏసిఎస్ అధ్యక్షులు ధనియా కుల హనుమంతరావు ఇల్లందు ఏఎంసీ డైరెక్టర్ గబ్రు నాయక్ తో కలిసి హైదరాబాదులో మర్యాదపూర్వకంగా కలిసి ఆశీర్వాదం తీసుకు న్నారు. ఈ సందర్భంగా వారు ప్రత్యేకంగా శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. పార్టీ మనుగడకు చిత్తశుద్ధితో పనిచేయాలని, వర్గాల కతీతంగా పార్టీని అభివృద్ధి చేయాలని, ఎప్పటికప్పుడు పార్టీ పెద్దల యొక్క సలహాలు సూచనలు స్వీకరించి మీ బాధ్యతను నిర్వహించాలని, సూచించారు. మీరు ఇచ్చిన బాధ్యతను సక్రమంగా నిర్వహిస్తానని, ఎప్పటికప్పుడు మీ సలహాలు స్వీకరిస్తానని, పార్టీ మనుగడ కోసం కృషి చేస్తానని రాంబాబు తెలిపారు.

# ఎంపీ అరవింద్ ధర్మదీక్షకు అనుమతి నిరాకరణ

**ఆందోళనకు దిగిన బిజెపి శ్రేణులు**

**ఆందోళనకారులను అడ్డుకొని స్టేషన్కు తరలించిన పోలీసులు**

**భోగ శ్రావణి కి స్వల్ప గాయాలు**

**జగిత్యాల మీడియా టుడే మే 16**



జగిత్యాల పట్టణానికి కేంద్రం నుండి మంజూరైన కేంద్రీయ విద్యాలయ స్థల కేటాయింపు వివాదం రోజు రోజుకు ముదిరి పాకనపడుతుంది.. చలిగల్ లో స్థలం కేటాయించినందుకు నిరసనగా ఇప్పటికే బీజేపీ శ్రేణులు స్థానిక ఎమ్మెల్యే పై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పిస్తున్న నేపథ్యంలో జగిత్యాల పట్టణంలో ఈ నెల 18వ తేదీన ఎంపీ ధర్మపురి అరవింద్ చేపట్టనున్న ధర్మదీక్షకు పోలీసులు అనుమతి నిరాకరించడంతో నియోజకవర్గ ఇంచార్జ్ భోగ శ్రావణి ఆధ్వర్యంలో బిజెపి శ్రేణులు ధర్నాకు దిగారు.. వారిని పోలీసులు అడ్డుకొని స్టేషన్ కు తరలించే సందర్భంలో భోగ శ్రావణి కి స్వల్ప గాయాలు అయ్యాయి.. పలువురు కార్యకర్తలు కూడా ఈ గాయపడ్డారు.. దీంతో పట్టణంలోని తహసిల్ చౌరస్తా వద్ద ఒక్కసారి ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి..

# కుంభి గ్రామానికి విద్యుత్ స్తంభాలు ఇవ్వని విద్యుత్ శాఖ అధికారి

**- విద్యుత్ స్తంభాలు లేక విద్యుత్ సరఫరా బంద్**

**భైంసా మే 16 మీడియా టుడే జిల్లా ప్రతినిధి :**



మూడు నెలలు నుంచి విద్యుత్ లో వోల్టేజ్ తో కుంభి గ్రామ ప్రజలు అనేక ఇబ్బందులకు గురవుతున్నారు. బోర్ మోటారు నడవని పరిస్థితి ఏర్పడింది గ్రామంలో కొన్ని కుటుంబాలకు విద్యుత్ ,(లో వోల్టేజ్) తో కారణంగా కొన్ని కుటుంబాలకు విద్యుత్ సరఫరా లేదు కొన్ని రోజులు నుంచి చీకటిలో ఉంటున్నారు, మంచి నీళ్ళు అడుక్కొనే పరిస్థితి వచ్చిందని గ్రామ ప్రజలు మనోవేదనకు గురయ్యారు.నూతనంగా ఎన్నికైన గ్రామ సర్పంచ్ హల్దే విజయ్ గ్రామ ప్రజలు కలసి మండలం విద్యుత్ అధికారికి వినతి పత్రాలు అందచేసిన సింగల్ ఫేస్ 25 కేవీ గల విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ ఇచ్చారు. ఇచ్చి దాదాపు మూడు నెలల అవుతుంది స్తంభాలు లేక కనెక్షన్ ఇవ్వలేరు. స్తంభాలు ఇవ్వండి అని మూడు నెలలు నుంచి గ్రామ సర్పంచ్ మండల విద్యుత్ శాఖ అధికారికి సమాచారం అందిస్తే ఇప్పుడు వరకు కూడా అధికారి నుంచి ఎటువంటి స్పందన రాలేదని విద్యుత్ బిల్లులు తీసుకుని పోతున్నారు తప్ప విద్యుత్ అయితే సరఫరా చేయడం లేదని సర్పంచ్ గ్రామ ప్రజలు అధికారి పై మండిపడ్డారు.చేసేది ఏమి లేక భూమిలో కట్టెలను పాతిపెట్టి కుటుంబాలకు విద్యుత్ సరఫరా అందచేస్తున్నామని గ్రామ సర్పంచ్ పేర్కొన్నారు.ముందే వర్షం కాలం రాబోతున్నది గాలి వానకు కట్టెలు కింద పడిపోయి ప్రజల ప్రాణాలకే ప్రమాదం ఉంటుందని వెంటనే విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేసి విద్యుత్ సరఫరా అందించాలని గ్రామ సర్పంచ్ కోరారు.

# జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఫెర్టిలైజర్స్ డీలర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులుగా కటకం అశోక్

**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి మీడియా టుడే మే16:**



జిల్లా నూతన ఫెర్టిలైజర్స్, ఫెస్టిసైడ్స్ అండ్ సీడ్స్ డీలర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు నాగూర్ల వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో శనివారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని టిపిఆర్ ఫంక్షన్ హాలులో ఫెర్టిలైజర్స్,ఫెస్టిసైడ్స్ అండ్ సీడ్స్ డీలర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ జయశంకర్ భూపాలపల్లి జిల్లా నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నిక జరిగింది. జిల్లా గౌరవ అధ్యక్షులుగా యాంసాని వెంకటేశ్వర్లు, ఫెర్టిలైజర్స్, పెస్టిసైడ్స్ అండ్ సీడ్స్ డీలర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులుగా కట్కం అశోక్, ఉపాధ్యక్షులుగా నలిగేటి సతీష్, ప్రధాన కార్యదర్శిగా పుప్పాల రాజు, కోశాధికారిగా కందునూరి శ్రీనివాస్, గౌరవసలహాదారులుగా తొగరి శ్రీనివాస్,తడకల జగదీష్, కార్యనిర్వాహక కార్యదర్శిగా ఒల్లాల రాంబాబు, కార్యదర్శిగా లింగంపల్లి తిరుపతి, సహాయ కార్యదర్శిగా లింగంపల్లి బాబురావులతోపాటు మరో 22 మందిని కమిటీ సభ్యులుగా నియమించారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు నాగూర్ల వెంకటేశ్వర్లు నూతన కమిటీ సభ్యులకు నియామక పత్రాలు అందజేశారు.అనంతరం రాష్ట్ర అధ్యక్షుడు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ నూతనంగా ఎన్నికైన జిల్లా కమిటీకి శుభాకాంక్షలు తెలిపారు. నూతన కమిటీ జిల్లాలోని ఫెర్టిలైజర్స్ అసోసియేషన్ బలోపేతానికి కృషి చేయాలని, జిల్లాలో డీలర్లకు ఏవైనా సమస్యలు ఎదురైనట్లయితే ముందుండి పోరాడాలని సూచించారు.అనంతరం నూతన కమిటీ సభ్యులచేత ప్రమాణ స్వీకారం చేయించాడు. ఈ కార్యక్రమంలో ఫర్టిలైజర్స్ పెస్టిసైడ్స్ అండ్ సీడ్స్ డీలర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లాలోని అన్ని మండలాల జశీశ్రీశ్రీఖస్త్రవ కార్యదర్శులు,డీలర్లు,అన్ని కంపెనీల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# మృతుడి కుటుంబానికి రూ.20 లక్షల ప్రమాద బీమా చెక్కు అందజేత

**భైంసా మే 16 మీడియా టుడే జిల్లా ప్రతినిధి:**




SBI జనరల్ ఇన్సూరెన్స్‌లో ద్వారా మృతుడి కుటుంబానికి రూ.20 లక్షల ప్రమాద బీమా చెక్కును తెలంగాణ గ్రామీణ బ్యాంక్ రీజనల్ మేనేజర్ నవీన్ కుమార్ శనివారం అందజేశారు. భైంసా మండలం వాలేగాం గ్రామానికి చెందిన బొడిగంవార్ చంద్రశేఖర్ వయస్సు 49 బ్యాంకులో ఖాతాతో పాటు SBI జనరల్ ఇన్సూరెన్స్ పథకంలో ప్రమాద బీమా తీసుకున్నాడు. ఇటీవల ఆయన రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా నామినీగా ఉన్న బొడిగంవార్ సుశీలకు ప్రమాద బీమా నగదు రూ.20 లక్షల చెక్కును బ్యాంకు అధికారులు అందజేశారు.మనిషి జీవితంలోఎప్పుడు ఎలాంటి ప్రమాదం జరుగుతుందో తెలియని పరిస్థితి అలాంటి సమయంలో కుటుంబానికి అండగా నిలిచేది వాదీ× బీమా పథకాలు కుటుంబానికి ఆసరా ఉంటుందని రీజినల్ మేనేజర్ నవీన్ కుమార్ అన్నారు.ప్రతి ఒక్కరు వాదీ× భీమా చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ అశోక్ కంబ్లే వావీదీ విలాస్,జూవీ సుధీర్, దేగాం, తెలంగాణ గ్రామీణ బ్యాంక్ మేనేజర్ సోనీ ,ఫీల్డ్ ఆఫీసర్ ఉదయ్, దేగాం గ్రామ సర్పంచ్ సుష్మా రెడ్డి,మాజీ సర్పంచ్ శ్యామ్ రావు పటేల్, మాజీ ఎంపిటిసి మాణిక్ రావు, వార్డ్ మెంబర్ దిగంబర్ పటేల్, ఐకెపి వివో ఏ లక్ష్మి, చిన్ను ఐకెపి అధ్యక్షురాలు,పద్మ కార్యదర్శి,ప్రియాంక కోశాధికారి, మారుతి పటేల్,కదం మారుతి, ఆకాష్ బ్యాంకు ఖాతాదారులు,గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఇందిరా మహిళా డెయిరీ అమలుకు సమగ్ర కార్యాచరణ ప్రణాళికతో ముందుకు సాగాలి

**-జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్**

**-నిధులు వృథా కాకుండా అధికారులు నిరంతర పర్యవేక్షణ చేయాలి**

**-గ్రామ, మండల స్థాయిలో మౌళిక సదుపాయాల అభివృద్ధి పనులు సమాంతరంగా చేపట్టాలి.**

**-ఉపాధి హామీ ద్వారా మౌళిక సదుపాయాల పనులకు వెంటనే పరిపాలనా అనుమతులు పొందాలి.**

**-ఇందిరా మహిళా డెయిరీపై సమీక్షించిన జిల్లా కలెక్టర్.**



**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :**

ఇందిరా మహిళా డెయిరీ కార్యక్రమం అమలుకు సమగ్ర కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేసి, పక్కాగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అధికారులను ఆదేశించారు.జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ శనివారం కలెక్టరేట్‌లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజతో కలిసి ఇందిరా మహిళా డెయిరీ కార్యక్రమంపై సంబంధిత అధికారులతో సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లాకలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ ప్రతి శాఖకు కేటాయించిన లబ్ధిదారుల లక్ష్యాలకు అనుగుణంగా బడ్జెట్ విడుదల అనంతరం అందుబాటులో ఉన్న నిధుల ప్రకారం ప్రాధాన్యత క్రమంలో అర్హులైన లబ్ధిదారులను గుర్తించి, పశువుల యూనిట్ల గ్రౌండింగ్‌కు కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని సూచించారు.ఇందిరా మహిళా డెయిరీ కార్యక్రమానికి సంబంధించి బడ్జెట్ త్వరగా విడుదలయ్యేలా ఎస్సీ, ఎస్టీ అభివృద్ధి, మైనారిటీ శాఖల ఉన్నతాధికారులతో జిల్లా కలెక్టర్ ఫోన్ ద్వారా మాట్లాడి చర్యలు తీసుకోవాలని కోరారు. విడుదలైన నిధులు సక్రమంగా వినియోగం అయ్యేలా అధికారులు నిరంతర పర్యవేక్షణ నిర్వహించాలని, యూనిట్లు నిర్దేశిత కాల వ్యవధిలో గ్రౌండింగ్ అయ్యేలా చూడాలని తెలిపారు. ఎట్టి పరిస్థితుల్లోనూ నిధులు వృథా కాకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఇందిరా మహిళా డెయిరీ కార్యక్రమానికి అవసరమైన గ్రామ స్థాయి, మండల స్థాయి మౌలిక సదుపాయాల అభివృద్ధి పనులను సమాంతరంగా చేపట్టాలని, దీనిపై సమగ్ర ప్రణాళికతో ముందుకు సాగాలని తెలిపారు. ఉపాధి హామీ పథకం ద్వారా చేపట్టాల్సిన మౌళిక సదుపాయాల అభివృద్ధి పనులకు అవసరమైన పరిపాలనా అనుమతులు వెంటనే పొందాలని సూచించారు.కొంతమంది లబ్ధిదారులకు అవసరమైన పశువుల షెడ్ల నిర్మాణాలను ఉపాధి హామీ క్రింద పరిగణనలోకి తీసుకుని, వాటిని నిర్ణీత సమయంలో పూర్తి చేసే విధంగా కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని అధికారులను ఆదేశించారు. పశువుల షెడ్ల నిర్మాణానికి ప్రారంభంగా వినియోగిస్తున్న డీఎంఎఫ్‌టీఈ నిధులను, ఉపాధి హామీ నిధులు మంజూరైన తర్వాత తిరిగి జమ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు.జిల్లాలో సభ్యులకు మంజూరైన పశువుల షెడ్ల నిర్మాణాలకు సంబంధించి, ఆసక్తి చూపిస్తూ ముందుండి పనులు చేపట్టే లబ్ధిదారులను ఎంపీడీవోలు గుర్తించాలని ఆదేశించారు. ఫీల్డ్ స్థాయిలో ఇప్పటికే పనులు ప్రారంభమైన లబ్ధిదారుల కోసం అవసరమైన అంచనాలను వెంటనే సిద్ధం చేయాలని సూచించారు. ప్రగతిశీల లబ్ధిదారులకు పనులు ప్రారంభించేందుకు అడ్వాన్స్ మొత్తాన్ని అందించి, అనంతరం ఉపాధి హామీ నిధులు వచ్చిన తర్వాత ఆ మొత్తాన్ని తిరిగి జమ చేసే విధానాన్ని పారదర్శకంగా, ఖచ్చితంగా పర్యవేక్షించాలని అధికారులకు తెలిపారు.పశువుల షెడ్ల నిర్మాణం పటిష్టంగా, నాణ్యతతో ఉండేలా చూడాలని కలెక్టర్ స్పష్టం చేశారు. అర్హులైన లబ్ధిదారులకు సోలార్ వ్యవస్థ ఏర్పాటును కూడా చేపట్టాలని ఆదేశించారు. రెడ్కో అధికారులతో సమన్వయం చేసుకుని అర్హతలను పరిశీలించాలని సూచించారు. సోలార్ వ్యవస్థ ఏర్పాటుకు సాధ్యమైన ప్రాంతాలను సాంకేతికంగా పరిశీలించి, అనుకూల ప్రాంతాల్లోనే పనులు చేపట్టాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఇందిరా మహిళా డెయిరీ వచ్చే రెండు సంవత్సరాల్లో పూర్తిస్థాయి స్వయం సమృద్ధి సాధించేలా కార్యాచరణ రూపొందించాలని సూచించారు. ప్రతి బీఎంసీ వద్ద బ్రేక్ ఈవెన్ సాధించేందుకు రోజుకు ఎంత లీటర్ల పాలు సేకరించాల్సి ఉంటుందో అంచనా వేసి, ఆ లక్ష్యాన్ని చేరుకునేందుకు అవసరమైన కార్యాచరణ రూపొందించాలని తెలిపారు. డెయిరీ స్థిరత్వం కోసం ఎంత మేర పాలు సేకరించాలి, సేకరించిన పాలను ఎక్కడ విక్రయించాలి అనే అంశాలపై పూర్తి స్థాయి కార్యాచరణ ప్రణాళికను వచ్చే మంగళవారం లోగా సమర్పించాలని ఆదేశించారు.గరిష్టంగా 10 రోజుల ఆపరేషనల్ వ్యయాన్ని పరిగణనలోకి తీసుకొని ఆర్థిక ప్రణాళిక సిద్ధం చేయాలని సూచించారు. ప్రతి 10 రోజులకు వ్యాపారం ద్వారా నిధులు అందే విధంగా ఫైనాన్షియల్ మేనేజ్‌మెంట్‌పై స్పష్టమైన ప్రణాళిక ఉండాలని తెలిపారు. ఇందిరా మహిళా డెయిరీ నిర్వహణలో ఆదాయం, వ్యయం, పాల సేకరణ, మార్కెటింగ్, తదితర అంశాలపై సమగ్ర కార్యాచరణను పకడ్బందీగా రూపొందించాలని అధికారులను ఆదేశించారు.స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూ అధికారులు చొరవతో పనిచేసి కేటాయించిన బడ్జెట్ సమయానికి విడుదలై, సక్రమంగా వినియోగం అయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఈ సమీక్షా సమావేశంలో డిఆర్డిఓ శ్రీరామ్, సిపిఓ శ్రీనివాస్, బిసి అభివృద్ధి అధికారి జి.జ్యోతి, ఇంచార్జ్ ఎస్సీ కార్పొరేషన్ ఈడీ, జిల్లా మైనారిటీ అభివృద్ధి అధికారి ముజాహిద్, పశు సంవర్ధక శాఖ అధికారి డాక్టర్ బి పురంధర్, పంచాయతీ రాజ్ ఈఈ మహేష్, విజయ డెయిరీ డిడి కె.రవి కుమార్, డిఆర్డిఓ ఏపిడి జయశ్రీ, వ్యవసాయ శాఖ ఏడిఏ ఎస్. విజయ్ చంద్ర, ఏపిఎంలు, ఎంపీడీఓలు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఏఐ అవగాహన సదస్సు

**- విద్యా వారోత్సవాల్లో భాగంగా అధ్యాపకులు, విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ**

**ఉప్పల్, మే 16 (మీడియా టుడే ప్రతినిధి):**

తెలంగాణ ప్రభుత్వం నిర్వహిస్తున్న “ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక”లో భాగంగా ఉప్పల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యా వారోత్సవాల ఆరవ రోజు కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది, విద్యార్థుల కోసం “ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ మరియు ఆధునిక విద్యా విధానం”పై అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు.కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె. విజయకుమార్ మాట్లాడుతూ ప్రస్తుత డిజిటల్ యుగంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ పరిజ్ఞానం అత్యవసరమని తెలిపారు. భవిష్యత్తులో ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకోవాలంటే ఏఐపై అవగాహన ప్రతి విద్యార్థికి అవసరమన్నారు. అధ్యాపకులు కూడా సాంకేతిక పరిజ్ఞానాన్ని నిరంతరం అభ్యసిస్తూ ఆధునిక బోధనా విధానాలను అనుసరించాలని సూచించారు.సీనియర్ సాఫ్ట్‌వేర్ ట్రైనర్, న్యూటెక్ డైరెక్టర్ శ్రీనివాస్ బ్రహ్మోజీ ముఖ్య వక్తగా పాల్గొని ఏఐ ఆధారిత డిజిటల్ సాధనాల వినియోగంపై వివరించారు. విద్యా రంగంలో సాంకేతిక పరిజ్ఞానం వినియోగంతో బోధనను మరింత సృజనాత్మకంగా, ఫలప్రదంగా మార్చవచ్చన్నారు. భవిష్యత్తులో ఏఐ పరిజ్ఞానం లేని వారు వెనుకబడే అవకాశముందని, ప్రతి విద్యార్థి




సాంకేతిక పరిజ్ఞానంపై అవగాహన పెంపొందించుకోవాలని సూచించారు. కంప్యూటర్ సైన్స్ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ యము నారాణి కార్యక్రమ సమన్వయకర్తగా వ్యవహరించగా, కంప్యూటర్ అప్లికేషన్స్ లెక్చరర్ స్రవంతి సభ ఉద్దేశాలను వివరించారు.కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ సిహెచ్ సత్యనారాయణ, డాక్టర్ జి. తిరుపతయ్య, విశ్వనాథ్, డాక్టర్ రాజశ్రీ, గీత, డాక్టర్ శ్రీనివాసరావు, డాక్టర్ చంద్రసాగర్, సూర్య, అరుణ తదితర అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు. విద్యా వారోత్సవాల ముగింపు సభ రేపు నిర్వహించనున్నట్లు కళాశాల అధికారులు తెలిపారు.

# పినపాక సాగునీటి ప్రాజెక్టులపై మంత్రి పొంగులేటి ఉన్నత స్థాయి సమీక్ష

**- చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందించడమే ప్రభుత్వ లక్ష్యం**

**ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు.**



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బ్యూరో వాసు,మే16(మీడియా టుడే):**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక నియోజకవర్గ పరిధిలో కొనసాగుతున్న ప్రధాన సాగునీటి ప్రాజెక్టుల పురోగతి, పెండింగ్ పనులు, నిధుల మంజూరు తదితర అంశాలపై రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ ,సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించినట్లు పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు తెలిపారు. శనివారం జరిగిన ఈ సమావేశంలో నియోజకవర్గంలోని కీలక సాగునీటి ప్రాజెక్టుల అభివృద్ధి పనులపై విస్తృతంగా చర్చించినట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, ముఖ్యమంత్రి ఎ రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రభుత్వం రైతుల సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తోందన్నారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి సహకారంతో పినపాక నియోజకవర్గంలో సాగునీటి రంగాన్ని బలోపేతం చేస్తూ, ప్రతి ఎకరాకు నీరందించే దిశగా ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు.

**పులుసుబొంత ప్రాజెక్టుకు వేగం..**

కరకగూడెం మండల పరిధిలో ప్రతిపాదిత పులుసుబొంత ప్రాజెక్టు ద్వారా సుమారు 4,500 ఎకరాలకు సాగునీరు అందించేలా ప్రణాళికలు సిద్ధం చేసినట్లు తెలిపారు. ప్రాజెక్టుకు అవసరమైన నిధులను త్వరితగతిన మంజూరు చేయాలని మంత్రి అధికారులను ఆదేశించారు. అలాగే ఫారెస్ట్ క్లియరెన్స్‌కు సంబంధించిన ప్రక్రియలను వేగవంతం చేసి, పెండింగ్ అనుమతులను త్వరగా పూర్తి చేయాలని సూచించారు.

**రేగులగండి ప్రాజెక్టు పనులకు అదనపు నిధులు..**

మణుగూరు మండలంలోని రేగులగండి ప్రాజెక్టు ద్వారా సుమారు 2,000 ఎకరాలకు సాగునీరు అందనుంది. ప్రస్తుతం పనులు కొనసాగుతున్న నేపథ్యంలో మిగిలిన పనులను పూర్తి చేసేందుకు అవసరమైన అదనపు నిధులను వెంటనే విడుదల చేయాలని మంత్రి అధికారులను ఆదేశించారు.

**మారెళ్ళపాడు లిఫ్ట్ ఇరిగేషన్ పనులు వేగవంతం...**

అశ్వాపురం మండలంలోని మారెళ్ళపాడు లిఫ్ట్ ఇరిగేషన్ స్కీం ద్వారా సుమారు 16 వేల ఎకరాలకు సాగునీరు అందించే లక్ష్యంతో పనులు కొనసాగుతున్నాయి. సుమారు రూ.25 కోట్ల వ్యయంతో చేపట్టిన ఈ ప్రాజెక్టు పనులు వేగంగా సాగుతున్నాయని, మే చివరి నాటికి లేదా జూన్ నెలలో పూర్తి అయ్యే అవకాశముందని అధికారులు వెల్లడించారు. ప్రాజెక్టు పూర్తయిన వెంటనే రైట్ కెనాల్‌కు నీటి విడుదల సాధ్యమవుతుందని, లెఫ్ట్ కెనాల్ పనులకు అవసరమైన ప్రతిపాదనలు తక్షణమే సిద్ధం చేయాలని మంత్రి ఆదేశించారు.

**దోమలవాగు చెరువును మినీ రిజర్వాయర్‌గా అభివృద్ధి..**

బూర్గంపాడు మండలంలోని దోమలవాగు చెరువును మినీ రిజర్వాయర్‌గా అభివృద్ధి చేయడం ద్వారా సుమారు 14 వేల ఎకరాలకు సాగునీటి వసతి కల్పించే అవకాశముందని సమావేశంలో చర్చించారు. ఈ ప్రాజెక్టుకు అవసరమైన నిధులను మంజూరు చేసి, భూసేకరణ ప్రక్రియను వేగవంతం చేయాలని సంబంధిత అధికారులకు మంత్రి సూచించారు. ఇందుకోసం భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, ములుగు జిల్లాల కలెక్టర్లు సమన్వయంతో చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

**పెండింగ్ పనులు త్వరితగతిన పూర్తి చేయాలి..**

నియోజకవర్గ పరిధిలోని వివిధ ఎత్తిపోతల పథకాలు, సాగునీటి ప్రాజెక్టులు, రిజర్వాయర్లు, తాగునీటి పథకాల పురోగతిపై సమావేశంలో సమగ్రంగా చర్చించారు. ప్రజలకు, రైతులకు త్వరిత ప్రయోజనం చేకూరేలా పెండింగ్‌లో ఉన్న పనులను వేగవంతం చేయాలని, అవసరమైన సాంకేతిక, పరిపాలనా అనుమతులను త్వరగా పూర్తి చేయాలని మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అధికారులను ఆదేశించారు.పినపాక నియోజకవర్గంలో సాగునీటి రంగాన్ని మరింత అభివృద్ధి చేసి రైతులకు పూర్తి స్థాయిలో సాగునీటి సౌకర్యం కల్పించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు స్పష్టం చేశారు. సమావేశంలో ఇరిగేషన్ శాఖకు చెందిన రాష్ట్ర, జిల్లా స్థాయి ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# విద్యారంగానికే కాంగ్రెస్ ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత

**ప్రభుత్వ కళాశాల విద్యార్థులు అన్ని రంగాల్లో ముందుండాలి**

**భవిష్యత్తుపై స్పష్టమైన లక్ష్యంతో కష్టపడాలి : నిర్మలా జగ్గారెడ్డి**

**సంగారెడ్డి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యా వారోత్సవాలు**

**ఆన్‌లైన్ తరగతుల కోసం నూతన మానిటర్ల ప్రారంభం**



**సంగారెడ్డి జిల్లా, మీడియా టుడే,ప్రతినిధి,మే16:**

కాంగ్రెస్ ప్రభుత్వం విద్యారంగానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని టీజీఐఐసీ చైర్‌పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి పేర్కొన్నారు. ప్రజాపాలన--ప్రగతి ప్రణాళికలో భాగంగా సంగారెడ్డి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహించిన విద్యా వారోత్సవాలకు ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కళాశాలలో ఆన్‌లైన్ తరగతుల కోసం నూతనంగా ఏర్పాటు చేసిన మానిటర్లను ఆమె లాంఛనంగా ప్రారంభించారు. అనంతరం విద్యార్థులతో ముచ్చటించి వారి విద్యాభ్యాసం, భవిష్యత్ లక్ష్యాలపై చర్చించారు. ప్రభుత్వ కళాశాలల్లో చదువుతున్న విద్యార్థినులు అన్ని రంగాల్లో రాణించాలని నిర్మలా జగ్గారెడ్డి ఆకాంక్షించారు. విద్యార్థులు భవిష్యత్తుపై స్పష్టమైన దృష్టితో ఇప్పటి నుంచే కష్టపడాలని సూచించారు. క్రమశిక్షణ, పట్టుదలతో చదివితే ఉన్నత స్థానాలకు చేరుకోవచ్చని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రభుత్వ విద్యా సంస్థల బలోపేతానికి కట్టుబడి పనిచేస్తోందని తెలిపారు. విద్యార్థులకు ఆధునిక సౌకర్యాలు కల్పించడమే లక్ష్యంగా కళాశాలల్లో డిజిటల్ వసతులు పెంచుతున్నామని చెప్పారు. ఆన్‌లైన్ తరగతుల ద్వారా విద్యార్థులు సాంకేతిక పరిజ్ఞానాన్ని మరింత సమర్థంగా వినియోగించుకునే అవకాశం ఉంటుందని అభిప్రాయపడ్డారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కూన సంతోష్, ప్రిన్సిపాల్ సునీత, లెక్చరర్ శ్రీనివాస్, కళాశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యమకారుల త్యాగాలు, సేవలను గుర్తించిన ప్రభుత్వం.

**భైంసా మే 16 మీడియా టుడే జిల్లా ప్రతినిధి:**

తెలంగాణ ఉద్యమకారుల త్యాగాలు, సేవలను గుర్తించి వారికి తగిన గుర్తింపు కల్పించేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కమిటీని ఏర్పాటు చేయడం పట్ల నిర్మల్ జిల్లా తెలంగాణ ఉద్యమకారుల ఫోరం హర్షం వ్యక్తం చేస్తున్నామని నిర్మల్ జిల్లా అధ్యక్షులు తెలంగాణఉద్యమకారుల ఫోరండా. ముష్కం రామకృష్ణ గౌడ్ అన్నారు. తెలంగాణ ఉద్యమకారులను గుర్తించి, వారి సేవలను గౌరవించేందుకు ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం చారిత్రాత్మకమని తెలంగాణ రాష్ట్ర సాధన కోసం అనేక మంది ఉద్యమకారులు చేసిన త్యాగాలు, పోరాటాలను గుర్తిస్తూ వారికి న్యాయం చేయాలనే దీర్ఘకాల డిమాండ్‌కు ఇది సానుకూల స్పందన అని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి గారికి, సంబంధిత మంత్రివర్గ సభ్యులకు, కమిటీ చైర్మన్ మరియు సభ్యులకు నిర్మల్ జిల్లా తెలంగాణ ఉద్యమకారుల ఫోరం తరఫున హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. కమిటీ పారదర్శకంగా పనిచేసి నిజమైన తెలంగాణ ఉద్యమకారులను గుర్తించి వారికి తగిన గౌరవం, గుర్తింపు అందిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

# ఆసిఫాబాద్‌లో బిఆర్ఎస్ ఆధ్వర్యంలో అంబలి పంపిణీ



**ఆసిఫాబాద్ (మీడియా టుడే) మే 16**

ఎండలు తీవ్రంగా మండుతున్న నేపథ్యంలో, సాధారణ ప్రజలు, ప్రయాణికులు మరియు కూలీల దాహార్తిని తీర్చడం కోసం ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవ లక్ష్మి , సిర్పూర్ మాజీ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప ఆదేశాల మేరకు. నేడు ఆసిఫాబాద్ పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రి సమీపంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఉచిత అంబలి పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ చైర్మన్ మెంగ్రే ఆకాష్, మాజీ జడ్పి చైర్మన్ కోనేరు కృష్ణ ,ఎమ్మెల్యే కోవ లక్ష్మి తనయుడు కోవ సాయినాథ్, సింగిల్ విండో చైర్మన్ అలీబిన్ అహ్మద్ , వైస్ చైర్మన్ ఎండి. అహ్మద్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. వీరితో పాటు కౌన్సిలర్లు చిలువేరు వెంకన్న, కుర్సెంగ బాలకృష్ణ, గుండి సర్పంచ్ జబరి రవీందర్, టౌన్ ప్రెసిడెంట్ అహ్మద్, అలాగే నాయకులు బానోతు బలరాం, పొన్నాల నారాయణ, నిస్సార్, అన్సార్, దూడల అశోక్, గంధం శ్రీనివాస్, జీవన్, సాయి శ్రావణ్, నరేందర్ లోదా, మాజీ సింగిల్ విండో చైర్మన్ డోకే వెంకన్న, జమ్ము, వెంకటేశ్వర్లు గౌడ్, అమర్, జయరాజ్, అరవింద్ లోదా, జాఫర్ మరియు ఇతర ముఖ్య నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మీడియా టుడే కథనానికి స్పందించిన మున్సిపల్ అధికారులు

**మీడియా టుడే/కీసర సర్కిల్ మే 16**

కీసర సర్కిల్ పరిధిలోని చీర్యాల గ్రామంలో డంపింగ్ యార్డ్ సమస్యతో ప్రజలు అనేక ఇబ్బందులు గురవుతుండగా దీనిపై మీడియా టుడే లో వచ్చిన కథనంపై స్పందించిన మున్సిపల్ అధికారులు రాంకీ అధికారుల సౌజన్యంతో డంపింగ్ యార్డ్ ను పూర్తిగా తొలగించడం జరిగింది. దీనిపై గ్రామంలోని ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.


మీడియా టుడే
పేరుకుపోయిన చెత్తతో ప్రజల ఇబ్బందులు
పశువుల రొచ్చుతో చెరువు నీరు కలుషితం

# రాజు మృతి బాధాకరం

**నివాళులర్పించిన తెలంగాణ హాస్పిటల్ అధినేత జీవి మురళి**



**ఖమ్మం మే 16**

ఖమ్మం నగరం: ఖమ్మం తెలంగాణ హాస్పిటల్ పనిచేసిన జెర్రిపోతుల రాజు ఇటీవల కాలంలో తెలంగాణ హాస్పిటల్ లో పనిచేసి ఆరోగ్యం సహకరించక కొంతకాలంగా విశ్రాంతి తీసుకుంటూ అనారోగ్యంతో బాధపడుతూ వారి స్వగ్రామం మునగచర్ల గ్రామం, నందిగామ మండలం నందిగామ మండలం వారి స్వగ్రామంలో కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందారు. రాజు మృతి చెందిన విషయం తెలుసుకొని తెలంగాణ హాస్పిటల్ అధినేత జివి మురళి వారి స్వగ్రామం వెళ్లి వారి పార్థివ దేహాన్ని సందర్శించి నివాళులర్పించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మంచి నిబద్ధత కలిగిన క్రమశిక్షణ గల రాజు అనారోగ్యంతో మృతి చెందడం చాలా బాధాకరమని వారి కుటుంబానికి అండగా ఉంటామని ఖమ్మం తెలంగాణ హాస్పిటల్ అధినేత జిబి మురళి వారి కుటుంబ సభ్యులను ఓదార్చి జెర్రిపోతుల రాజు మృతదేహాన్ని సందర్శించి నివాళులు అర్పించారు ఈ కార్యక్రమంలో తుడుం వెంకట్, సీతారాములు, తెలంగాణ హాస్పిటల్ పిఆర్ ఓ దాసరి శ్రీను తదితరులు పాల్గొని రాజు మృతదేహానికి నివాళులు అర్పించారు

# చిన్నారులలో సృజనాత్మకతను ఆవిష్కరిస్తున్న బాల భవన్


## కలెక్టర్ ఇలా త్రిపాఠి



**నిజామాబాదు, మే 16 (మీడియా టుడే ప్రతినిధి):**

చిన్నారులలో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీస్తూ, వారిలో నైపుణ్యాభివృద్ధిని పెంపొందించేందుకు బాల భవన్ ఆధ్వర్యంలో వేసవిలో నిర్వహిస్తున్న శిక్షణా కార్యక్రమాలు ఎంతగానో ఉపయుక్తంగా నిలుస్తున్నాయని జిల్లా పాలనాధికారి ఇలా త్రిపాఠి ప్రశంసించారు. ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా విద్యా వారోత్సవాలను పురస్కరించుకుని జిల్లా విద్యా శాఖ ఆధ్వర్యంలో నిజామాబాద్ నగరంలోని బాల భవన్ లో శనివారం "కళా వైభవం – కలర్స్ ఆఫ్ చైల్డ్ హుడ్" కార్యక్రమాన్ని నిర్వహించారు. నగర మేయర్ ఉమారాణి, కలెక్టర్ ఇలా త్రిపాఠి ముఖ్య అతిథులుగా విచ్చేశారు. బాల భవన్ లో శిక్షణ పొందుతున్న బాలబాలికలు తమ సృజనను చాటుతూ అందంగా ఆకట్టుకునే రీతిలో తయారు చేసిన కళాకృతులు, ఎంతో హృద్యంగా గీసిన కళాకృతులను ఆసక్తితో తిలకించారు. చక్కటి పెయింటింగ్స్ గీసిన 7వ తరగతి విద్యార్థి సాయి రుధిర్ కళా నైపుణ్యాన్ని కలెక్టర్ మెచ్చుకుంటూ, చిన్నారికి బహుమతిని అందించి ప్రోత్సహించారు. పేరిణి, కోలాటం నృత్యాలతో అలరింపజేసిన చిన్నారులను, వెంట్రిలాక్విజంతో ఆకట్టుకున్న జాదూ యుగంధర్ రంగనాథ్ ను సైతం కలెక్టర్ ప్రశంసించారు. ప్రస్తుత వేసవి శిక్షణ తరగతులలో బాల భవన్ లో 720 మంది చిన్నారులకు ప్రవేశాలు కల్పించగా, వారికి శాస్త్రీయ సంగీతం, నృత్యం, మిమిక్రీ, కర్రసాము, డ్రాయింగ్, యోగా, మ్యాజిక్ తదితర 30 అంశాలలో అందిస్తున్న అందిస్తున్న శిక్షణ కార్యక్రమాల గురించి నిర్వాహకులను కలెక్టర్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. సభా వేదిక దిగి కలెక్టర్ చిన్నారుల మధ్యకు వెళ్లి వారికి ఆయా అంశాలపై ప్రశ్నలు వేస్తూ సమాధానాలు రాబట్టారు. చిన్నారులు అందరికీ చాక్లెట్లు పంచుతూ, ప్రతిభ చాటిన బాలబాలికలకు బహుమతులు అందించారు. బాలభవన్ ద్వారా చక్కటి శిక్షణ కార్యక్రమాలను నిర్వహిస్తున్నారని సంబంధిత అధికారులను అభినందించారు. చిన్నారులు వేసవి సెలవులను సద్వినియోగం చేసుకునేలా తల్లిదండ్రులు తమ పిల్లలను బాల భవన్ లో చేర్పించాలని కలెక్టర్ సూచించారు. ఈ శిక్షణ ద్వారా పిల్లల్లోని సృజనాత్మకత వెలుగులోకి వస్తుందని, వారికి ఇష్టమైన అంశాలలో తర్ఫీదు ఇవ్వడం వల్ల నైపుణ్యాలు మరింతగా మెరుగవుతాయని అన్నారు. వేసవి తీవ్రతను దృష్టిలో పెట్టుకొని అన్ని సదుపాయాలు అందుబాటులో ఉండేలా చూడాలని, ఆహ్లాదకర వాతావరణంలో చిన్నారులు ఉల్లాసంగా ఉత్సాహంగా ఉండేలా చూడాలని అధికారులకు సూచించారు. చక్కగా చదువుకుని ఉన్నత స్థానాలకు చేరాలని, తల్లిదండ్రులకు, గురువులకు మంచి పేరు ప్రతిష్టలు తేవాలని చిన్నారులకు ఉద్బోధించారు. నగర మేయర్ ఉమారాణి మాట్లాడుతూ, నేటి చదువులు ఎంతో ఒత్తిడితో కూడుకుని ఉంటున్నాయని అన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో బాల భవన్ ద్వారా అందిస్తున్న వేసవి శిక్షణ కార్యక్రమాలు చిన్నారులకు ఎంతో ఆహ్లాదాన్ని అందిస్తూ, వారిలో సృజనాత్మకతను, నైపుణ్యాల అభివృద్ధికి దోహదపడుతున్నాయని అన్నారు. ఈ తరహా అవకాశాలను పిల్లలు సద్వినియోగం చేసుకునేలా తల్లిదండ్రులు చొరవ చూపాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యా శాఖ అధికారి పి. అశోక్, బాల భవన్ సూపరింటెండెంట్ ఉమాబాల, మాజీ పర్యవేక్షకుడు ప్రభాకర్, రాఘవేందర్ తదితరులు పాల్గొన్నారు.

# కోదాడ నియోజకవర్గ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడిగా గడ్డం అంజి




**కోదాడ, మే 16 (మీడియా టుడే)–:**

సూర్యాపేట జిల్లా కోదాడ నియోజకవర్గ ప్రెస్ క్లబ్ నూతన కమిటీని శనివారం కోదాడలోని భవాని నగర్ లో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు కోదాడ నియోజకవర్గ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడిగా గడ్డం అంజి, ఉపాధ్యక్షుడిగా బాణాల అబ్రహం, ప్రధాన కార్యదర్శిగా బండారు నాగరాజు, కోశాధికారిగా షేక్ నూరుద్దీన్, సహాయ కార్యదర్శిగా షేక్ ఫక్రుద్దీన్, కార్యవర్గ సభ్యులుగా బత్తుల శ్రీను, కందిబండ హరీష్, నెమ్మాది రమేష్, వసంత్, నవీన్, వాంకుడోత్ రమేష్, వెంకటేశ్వర్లు, నాగేశ్వరరావు ఎన్నికయ్యారు. గౌరవ సలహాదారులు బత్తిని కృష్ణమూర్తి, కుంభజడ వెంకటేశ్వర్లు ప్రెస్ క్లబ్ అధ్యక్షుడిగా ఎన్నికైన గడ్డం అంజి ఈ సందర్భంగా మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యలు, సంక్షేమం మరియు ప్రాంతీయ అభివృద్ధి కొరకు కృషి చేస్తానన్నారు. తనను ప్రెస్ క్లబ్ అధ్యక్షుడుగా ఎన్నుకున్నందుకు కృతజ్ఞతలు తెలిపారు.

# చిరుప్రాణాన్ని ప్రేమతో బ్రతికిస్తున్న అమీర్ కుటుంబం

**నడుం పడిపోయిన ఉడుతకి వైద్యసహాయం**



**కోదాడ, మే 16 (మీడియా టుడే)–:**

కోదాడ పట్టణం వాస్తవ్యులైన షేక్ అమీర్ కుటుంబం తమ ఇంటి పక్కన చెట్టుపైనుండి ప్రమాదవశాత్తు పడిపోయి కాళ్లకి దెబ్బతగిలి నడువలేలపోతున్న ఉడుతని గమనించి చేరదీసి ఇంటి వద్ద ప్రేమగా పెంచుతున్నారు. గత కొంతకాలంగా సపర్యలతో కోలుకున్న ఉడుత తిరిగి నిన్న ప్రమాదవశాత్తు జాలీ లో వెనుక కాళ్లు చిక్కుకుని, నడుం మెలికపడి నడుం నుండి కాళ్ల వరకు చచ్చు రావడంతో ఈరోజు వైద్యం కోసం కోదాడ ప్రాంతీయ పశు వైద్యశాలకు తీసుకువచ్చారు. ఉడుతని పరిశీలించిన అసిస్టెంట్ డైరెక్టర్ డా పి పెంటయ్య, నరాల పటుత్వానికి, నొప్పుల నివారణకు ఔషధాల తో చికిత్స చేసి కాళ్ళ చలనం కోసం ప్రతిరోజూ కాపడం పెట్టాలని సూచించారు. అసిస్టెంట్ డైరెక్టర్ మాట్లాడుతూ నోరు లేని చిరుప్రాణం , నొప్పులతో బాధపడుతుంటే చూసి తాళలేక వైద్యం చేయించిన అమీర్ దంపతుల సేవాగుణం అత్యంత ప్రశంసనీయం అని అన్నారు. చికిత్సలో సిబ్బంది రాజు, చంద్రకళ పాల్గొన్నారు.

# శ్రీవారి సన్నిధిలో భక్తులు పూజలు




**మీడియా టుడే ఎర్రుపాలెం:**

తెలంగాణ తిరుపతిగా ప్రసిద్ధి చెందిన జమలాపురం శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయానికి శనివారం భక్తులు అధిక సంఖ్యలో వచ్చి దర్శించుకున్నారు. ఎర్రుపాలెం మండలం జమలాపురం శ్రీ వేంకటేశ్వర స్వామి వారి నీ భక్తులు దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్మించారు. ఆలయ అర్చకులు ప్రాతఃకాల అర్చనలు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు దర్శనం కల్పించారు. మహిళా భక్తులు పొంగళ్ళను పొంగించి స్వామివారికి నివేదించారు. స్వామి దర్శనానికి వచ్చిన భక్తులకు అన్నపూర్ణ సత్రములో అన్నదానం గావించారు. కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త ఉప్పల విజయ్ దేవ్ శర్మ, ప్రధానార్చకులు శ్రీనివాస్ శర్మ, ఆలయ సిబ్బంది,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

# లక్షల రూపాయల కాంట్రాక్ట్ వృథా

**అధికారుల నిర్లక్ష్యం బహిర్గతం**



**బాపట్ల కృష్ణమోహన్, మీడియా టుడే, మే 16:**

GHMC ఉప్పల్ సర్కిల్ రామంతపూర్ బాగాయత్ మూసి నాలాలో గుర్రపు డెక్క తొలగింపు పనుల కోసం లక్షల రూపాయల కాంట్రాక్ట్ మంజూరు చేసినప్పటికీ, పనులు పూర్తిస్థాయిలో జరగకపోవడం పట్ల స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కాంట్రాక్టర్ కేవలం ఫోటోలకు మాత్రమే పరిమితమై,గుర్రపు డెక్క తొలగింపులో నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆరోపణలు చేస్తున్నారు. ఈ విషయంపై సంబంధిత అధికారులను పలుమార్లు సంప్రదించినప్పటికీ "ఈరోజు -- రేపు" అంటూ కాలయాపన చేస్తున్నారని వెంకట సాయి నగర్ కాలనీ అధ్యక్షులు "సీనియర్ జర్నలిస్ట్ విజయేందర్ రెడ్డి" విమర్శించారు. ప్రజా ధనాన్ని వృథా చేస్తూ నిర్లక్ష్యం చేస్తున్న అధికారులను వెంటనే సస్పెండ్ చేసి,పనులను పూర్తిచేయాలని ఆయన డిమాండ్ చేశారు.

# రామకోటి సంస్థ ఆధ్వర్యంలో నర్సప్ప దంపతులకు సన్మానం

**మార్కండేయ స్వామి జీవిత చరిత్ర ప్రచారం అమోఘం**

**20 సంవత్సరాలనుండి దేశవ్యాప్త పర్యాటన అభినందనీయం**

**భక్తిరత్న జాతీయ అవార్డు గ్రహీత రామకోటి రామరాజు**



**గజ్వేల్ మే 16(మీడియా టు డే )**

మార్కండేయ స్వామి జీవిత చరిత్రను దేశవ్యాప్తంగా గత 20 సంవత్సరాలనుండి ప్రచారాన్ని నిర్వహిస్తూ శనివారం నాడు సిద్దిపేట జిల్లా గజ్వేల్ కు చేరుకున్న శుభ సందర్భంగా చిలుక నర్సప్ప గురుస్వామి దంపతులను సీతారాముల చిత్రపటాన్ని అందించి ఘనంగా సన్మానించారు శ్రీరామకోటి భక్త సమాజం ధార్మిక సేవాసంస్థ వ్యవస్థాపక, అధ్యక్షులు, భక్తిరత్న జాతీయ అవార్డు గ్రహీత రామకోటి రామరాజు. ఈ సందర్భంగా మాట్లాడుతూ భగవంతుని సేవే మహా భాగ్యంగా భావించిన చిలుక నర్సప్ప గురుస్వామి సేవలు అమోఘం అని కొనియాడారు. మార్కండేయ స్వామి జీవిత చరిత్రను ప్రాణంగా భావించి ఎన్ని కష్టాలు వచ్చిన ఎన్ని ఆటంకాలు వచ్చిన కూడా చలించకుండా స్వామి సేవకు మించింది మరొకటి లేదని గత 20 సంవత్సరాలనుండి దేశవ్యాప్తంగా మార్కండేయ జీవిత చరిత్రను తెలియజేయడం అభినందనీయం అన్నారు. మార్కండేయ స్వామి మాలాధారణ నేడు లక్షల మంది స్వీకరిస్తున్నారంటే దానికి మూల కారకులు చిలుక నర్సప్ప గురుస్వామే అన్నారు. చిలుక నర్సప్ప కరీంనగర్ జిల్లా దేవుళ్ళపూరి గ్రామానికి చెందిన భక్తుడు.

# రాష్ట్ర ఓబీసీ మోర్చా ఉపాధ్యక్షులుగా మచ్చ నారాయణ

**రాయికల్–మీడియా టుడే–మే 16:**



రాయికల్ పట్టణానికి చెందిన బిజెపి నాయకులు మచ్చ నారాయణను శనివారం బిజెపి రాష్ట్ర అధ్యక్షులు రామచందర్ రావు సూచన మేరకు ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు ఆనంద్ గౌడ్...ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులుగా నియమించారు. ఈ సందర్భంగా మచ్చ నారాయణ మాట్లాడుతూ తనపై నమ్మకంతో రాష్ట్ర ఉపాధ్యక్ష పదవి నియామకానికి సహకరించిన రాష్ట్ర అధ్యక్షులు రాంచందర్ రావు, ఎంపీ ధర్మపురి అర్వింద్, నియోజక వర్గ ఇంచార్జీ భోగ శ్రావణి, జిల్లా అధ్యక్షులు యాదగిరి బాబు, పట్టణ శాఖ అధ్యక్షులు మల్లారెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ బలోపేతానికి తనవంతు కృషి చేస్తానని అన్నారు.

# ఘనంగా నాయిని నవీన్ రెడ్డి జన్మదిన వేడుకలు




**యాచారం, మే16(మీడియా టుడే)**

మండల కేంద్రంలోని సాయి శరణం గార్డెన్‌లో శనివారం సమాజ సేవకుడు నాయిని నవీన్ రెడ్డి జన్మదిన వేడుకలు ఎన్ఎన్ఆర్ యువ సేన సభ్యుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమనికి సినీ ప్రముఖులు,ఆయా గ్రామాల యువ నాయకులు, వివిధ యువజన సంఘాల నాయకులు పాల్గొని వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా నాయిని నవీన్ రెడ్డి కుటుంబ సభ్యులు, ఎన్ఎన్ఆర్ యువ సేన సభ్యులు ఎం ఎం జె క్యాన్సర్ హాస్పిటల్ వారికి పట్టణ సేవలకు కృతజ్ఞతగా "బ్లెడ్ డొనేట్ "చేశారు. స్థానికులు,యువకులు పురస్కారాలు అందజేసి,నవీన్ రెడ్డి ని అభినందించారు. ఇలాంటి కార్యక్రమలు చేయటం వల్ల సమాజం లో సంఘకీర్తి పెంచే విధంగా నిలస్తుందని నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమం లో సినీ ప్రముఖులు,ప్రజా ప్రతినిధులు,ఆయా గ్రామాల యువత తదితరులు పాల్గొన్నారు.

## శిల్పారామంలో భరత నాట్య ప్రదర్శన



**శేరిలింగంపల్లి మీడియా టుడే న్యూస్ మే 16**

శిల్పారామం మాదాపూర్ లో వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా ఈరోజు భరతనాట్యం మరియు ఒడిస్సి నృత్య ప్రదర్శన ఆద్యంతం అలరించింది. వెస్ట్ బెంగాల్ నుండి విచ్చేసిన భరతనాట్య కళాకారుడు శ్రీ ధృబ్ భట్టాచార్య తన ప్రదర్శనలో గణేశా స్తుతి , వర్ణం మరియు తిల్లాన అంశాలను ప్రదర్శించి మెప్పించారు. బెంగళూరు నుండి విచ్చేసిన ఒడిస్సి నృత్య కళాకారిణి శ్రీమతి సౌమి లలిత్ శిష్య బృందం ఒడిస్సి నృత్య ప్రదర్శనలో పంచదేవి కృతి, శ్రీ లక్ష్మి నరసింహ ధ్యానం, స్థాయీ, నవ దుర్గ, శ్రీ హరి స్తోత్ర, హర హర శంకర, మోక్ష అంశాలను కళాకారులూ లిఖిత, అన్విత , గుణశ్రీ, శాన్వి, పురస్కృత, తనుశ్రీ, గగన లు ప్రదర్శించి మెప్పించారు

## రాయికోడ్ పోలీస్ స్టేషన్ పరిధిలో బైక్ దొంగతనానికి పాల్పడిన నిందితుడి అరెస్ట్

**1 బైక్, 2 ఆటో రిక్షాలు స్వాధీనం చేసుకొని నిందితుడిని రిమాండ్‌కు తరలింపు**

**రాయికోడ్ ఎస్ఐ చైతన్య కిరణ్, సిబ్బంది పనితీరును**

**అభినందించిన జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, ఐపీఎస్**



**సంగారెడ్డి జిల్లా మీడియా టుడే,ప్రతినిధి:**

వివరాలలోకి వెళితే, ఈ నెల మే 9వ తేదీన సంగాపూర్ గ్రామానికి చెందిన కాపాడి సుమన్ గౌడ్ తన ఇంటి ముందు పార్క్ చేసిన బైక్‌ను గుర్తుతెలియని వ్యక్తులు దొంగిలించారని రాయికోడ్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన రాయికోడ్ ఎస్ఐ ఎం.చైతన్య కిరణ్ సీసీటీవీ కెమెరాలు మరియు సాంకేతిక ఆధారాల సహాయంతో నిందితుడిని గుర్తించి అదుపులోకి తీసుకొని విచారించారు. విచారణలో నిందితుడి వద్ద నుండి 1 బైక్ మరియు 2 ఆటో రిక్షాలను స్వాధీనం చేసుకొని, అనంతరం నిందితుడిని రిమాండ్‌కు తరలించారు.నిందితుడు నారాయణఖేడ్ మండలం ర్యాకల్ గ్రామానికి చెందిన పండరి గౌడ్‌గా గుర్తించారు. నిందితుడిపై గతంలో కూడా పలు చోరీ కేసులు నమోదై ఉన్నట్లు పోలీసులు వెల్లడించారు. చైతన్యపురి పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన ఏటీఎం చోరీ కేసు, నారాయణఖేడ్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఇంట్లో బంగారు ఆభరణాల చోరీ కేసు, బాచుపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో ఆలయ చోరీ కేసులతో పాటు మరికొన్ని కేసుల్లో కూడా నిందితుడిగా ఉన్నట్లు తెలిసింది.ఈ కేసును ఛేదించడంలో కీలకంగా వ్యవహరించిన రాయికోడ్ ఎస్ఐ ఎం.చైతన్య కిరణ్, సిబ్బంది పనితీరును జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, ఐపీఎస్ అభినందించారు.

## పంట అవశేషాలు కాల్చకూడదు



**రాయికల్–మీడియా టుడే–మే 16:**

పంట అవశేషాలు కాల్చకుండా నేలలో కలియదున్నాలని పొలాస పరిశోధన స్థానం శాస్త్రవేత్త డా స్వాతి రైతులకు సూచించారు. రాయికల్ మండలం మైతాపూర్ గ్రామంలో శనివారం రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మార్కెట్లో డిమాండ్ లో ఉన్న వరి రకాల సాగుపై తక్కువ యూరియా వాడకం, పంటల మార్పిడి, ప్రకృతి వ్యవసాయం, నిర్దేశించిన పురుగు, తెగుళ్ల, కలుపు మందుల వాడకంలో, సమగ్ర యాజమాన్య పద్ధతుల గురించి, పచ్చిరొట్ట పంటల సాగు, నేల ఆరోగ్యం, అలాగే వరి పంట కోసిన తర్వాత పంట అవశేషాలు కాల్చకుండా నేలలో కలియదున్నటం వంటి వివిధ అంశాలపై రైతులకు డా. స్వాతి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి మట్టయ్య, ఉద్యాన విస్తరణ అధికారి రాజేష్, సర్పంచ్ తలారి నాగమణి, పంచాయతీ సెక్రటరీ వేణు, ప్రజాప్రతినిధులు, క్లస్టర్ గ్రామాల రైతులు తదితరులు పాల్గొన్నారు.

## బిఎంఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మరాఠీ కృష్ణమూర్తికి ఘన సన్మానం

**ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్, ఆర్టిజన్ సమస్యల పరిష్కారం కోసం పోరాడాలి**

**- బీజేపీ అధికార ప్రతినిధి కప్పర ప్రసాదరావు**



**గజ్వేల్ మే 16(మీడియా టు డే )**

తెలంగాణ రాష్ట్ర పవర్ ఎంప్లాయిస్ యూనియన్ (బీఎంఎస్) రాష్ట్ర ఉపాధ్యక్షులుగా ఇటీవల ఎన్నికైన మరాఠీ కృష్ణమూర్తిని గజ్వేల్‌లోని వారి నివాసంలో పలువురు నాయకులు కలిసి ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా బీజేపీ అధికార ప్రతినిధి కప్పర ప్రసాదరావు మాట్లాడుతూ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ ఆర్టిజన్ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం యూనియన్ నిరంతరం పోరాటం చేయాలి. ఉద్యోగుల హక్కుల పరిరక్షణలో బీఎంఎస్ కీలక పాత్ర పోషిస్తోంది. నూతన రాష్ట్ర కమిటీ కార్మికుల సంక్షేమం కోసం సమిష్టిగా పనిచేయాలి అని అన్నారు.అనంతరం నిర్వహించిన సమావేశంలో ఉద్యోగుల సమస్యలు, సంఘ బలోపేతం భవిష్యత్ కార్యాచరణపై చర్చించారు. మరాఠీ కృష్ణమూర్తికి కప్పర ప్రసాదరావు శాలువా కప్పి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ జర్నలిస్టు యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బింగి స్వామి, జిల్లా ప్రధాన కార్యదర్శి తూర్పుంటి శీను, జిల్లా ఉపాధ్యక్షులు బాలు భూపతి రాజు,గజ్వేల్ నియోజకవర్గ అధ్యక్షులు గుడాల శేఖర్, ప్రధాన కార్యదర్శి ఎల్లంరాజు,రాష్ట్ర నాయకులు సిద్ధల రవి,బైరి ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# క్షయ వ్యాధి నియంత్రణలో ప్రతి ఒక్కరి భాగస్వామ్యం అవసరం

## స్టేట్ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ రాజేశం



**వరంగల్ జిల్లా బ్యూరో మే 16,మీడియా టుడే.**

క్షయ వ్యాధి నిర్మూలనలో ప్రభుత్వ యంత్రాంగంతో పాటు ప్రతి ఒక్కరి భాగస్వామ్యం ఎంతో కీలకమని క్షయ వ్యాధి నియంత్రణ స్టేట్ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ రాజేశం పేర్కొన్నారు.జిల్లా పర్యటనలో భాగంగా శనివారం వరంగల్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో క్షయ వ్యాధి నియంత్రణ కార్యక్రమాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా వ్యాప్తంగా క్షయ వ్యాధి నియంత్రణలో పనిచేస్తున్న వివిధ స్థాయి సిబ్బంది, ఐసీటీసీ, ఐటీఎస్జీవో, ఎన్‌టీఈపీ సిబ్బందితో సమావేశమై పలు అంశాలపై సమీక్ష చేపట్టారు.సమావేశంలో మాట్లాడుతూ క్షయ వ్యాధి నిర్ధారణ, చికిత్స విధానాలు, హెచ్ఐవీతో జీవిస్తున్న వ్యక్తులకు క్షయ వ్యాధి రాకుండా అందిస్తున్న ఐఎన్‌హెచ్ ప్రొఫైలాక్స్ సేవలపై అవగాహన కల్పించారు. క్షయ వ్యాధిని ప్రాథమిక దశలోనే గుర్తించి సరైన చికిత్స అందించడం ద్వారా పూర్తిస్థాయిలో నియంత్రించవచ్చని తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పి. సాంబశివరావు మాట్లాడుతూ జిల్లాలో అన్ని విభాగాల సిబ్బంది సమన్వయంతో పనిచేసి ప్రజలకు మెరుగైన ఆరోగ్య సేవలు అందించాలని సూచించారు. ముఖ్యంగా హెచ్ఐవీతో జీవిస్తున్న వారికి క్షయ వ్యాధి వచ్చే అవకాశాలు అధికంగా ఉన్నందున వారిని ముందస్తుగా గుర్తించి తగిన చికిత్స అందించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ అరుణ్ కుమార్, ప్రోగ్రామ్ అధికారి డాక్టర్ అరుణ్ జోషి, జిల్లా ప్రోగ్రామ్ మేనేజర్ స్వప్న మాధురి, డిప్యూటీ డెమో అనిల్ కుమార్, అకౌంటెంట్ కమలాకర్‌తో పాటు ఐసీటీసీ, టీఎస్ఆర్సీ, ఐటీఎస్జీవోస్, ఎన్‌టీఈపీ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో జాతీయ డెంగ్యూ దినోత్సవం ర్యాలీ

## స్థలం: ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, అనంతగిరి

**అనంతగిరి ఏప్రిల్ 16 మీడియా టుడే–:**

డాక్టర్ ఫిరోజ్‌వైద్యాధికారి, అనంతగిరిజాతీయ డెంగ్యూ దినోత్సవం పురస్కరించుకొని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అనంతగిరి ఆరోగ్య సిబ్బంది ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించడం జరిగింది. వైద్యాధికారి డాక్టర్ ఫిరోజ్ మాట్లాడుతూ ఒక్క దోమ అనేక ప్రమాదాలు అనే నినాదంతో ప్రజలలో అవగాహన కల్పించడం జరుగుతుందని తెలిపారు. దోమ కొట్టకుండా దోమ పుట్టకుండా చూసుకోవాలన్నారు డెంగ్యూ వ్యాధిన ఏడీస్ ఈజిప్ట్ దోమ కాటు వలన వస్తుందని దోమ మన ఇంటి లోపల ఉండే పూల కుండీలు కూలర్లు మంచినీటి తొట్లు కొబ్బరి బోండాలు నిల్వ ఉన్న మంచినీటిలో పరిసరాలలో నీటిలో స్థావరం ఏర్పాటు చేసుకొని జబ్బు బారిన పడిన వ్యక్తి నుండి వాహకాన్ని మోసుకొచ్చి కుట్టడం వలన వస్తుందని తెలిపారు. ఇంటి పరిసరాలలో వారానికి ఒక సారి నీరు నిల్వ లేకుండా డ్రై డే పాటించాలని, దోమలు పెరగకుండా నియంత్రించాలని కోరారు. కిటికీలకు జాలిలు బిగించాలని, దోమ తెరలు వాడాలని,తగు జాగ్రత్తలు తీసువాలని సూచించారు.ఎవరికైనా జ్వరం బారిన పడినట్లయిఅతే ఆరోగ్య సిబ్బంది లేదా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో రక్త పరీక్షలు నిర్వహించుకుని నిర్ధారణ అయితే మందులు వాడాలని కోరారు. ఈ కార్యక్రమం లో హెచ్ఈఓ ఉపేందర్, సూపర్వైజర్ ఉమామహేశ్వరి , యాతాకుల మదుబాబు మరియుఆరోగ్య సిబ్బంది, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.




## ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య



**రాయికల్–మీడియా టుడే–మే 16:**

ప్రభుత్వ పాఠశాలల్లోనే శిక్షణ పొందిన అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులతో ఒత్తిడి లేని నాణ్యమైన విద్య అందుతుందని ఆలూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు భీమనాతి లక్ష్మయ్య అన్నారు. రాయికల్ మండలం వీరాపూర్ గ్రామంలో విద్యా వారోత్సవాలు బడిబాట కార్యక్రమంలో భాగంగా శనివారం నల్లగుట్ట వద్ద పనులు చేస్తున్న మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కూలీల వద్దకు వెళ్లి తమ పిల్లలను ఆలూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చేర్పించాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...... ప్రభుత్వ పాఠశాలల్లో అర్హత కలిగిన అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులచే నాణ్యమైన విద్య బోధన ఉచితంగా అందిస్తున్నామని, పాఠశాలలో మెరుగైన మౌలిక వసతులు అందిస్తున్నామని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులను చేర్పించి వారి బంగారు భవిష్యత్తుకు బాటలు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎంసీ మాజీ చైర్మన్ నల్లాల శేఖర్, ఉపాధ్యాయులు కురిమిళ్ళ నరేష్, నాయకులు దిండిగాల రామస్వామి గౌడ్, ఫీల్డ్ అసిస్టెంట్ కనికరపు లక్ష్మణ్, మేట్లు, ఉపాధిహామీ కూలీలు తదితరులు పాల్గొన్నారు.

# జననేత ఎమ్మెల్యే కాలె యాదయ్య జన్మదిన వేడుకలు

**- పుట్టినరోజు సందర్భంగా రక్తదాన శిబిరం ఏర్పాటు**

**- నియోజకవర్గంలోని ఐదు మండలలో ప్రతిభ విద్యార్థులకు సన్మానం నగదు అందజేత**

**చేవెళ్ల మే16 (మీడియా టుడే)**

స్థానిక ఎమ్మెల్యే కాలె యాదయ్య జన్మదిన వేడుకలు చేవెళ్ల కేజీఆర్ గార్డెన్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన పలు సేవా కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. రక్తదాన శిబిరంలో దాదాపు 100 మంది యువకులు పాల్గొని రక్తదానం చేశారు. అనంతరం చేవెళ్ల శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.చేవెళ్ల మున్సిపాలిటీ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన హెల్త్ క్యాంపును ఎమ్మెల్యే కాలె యాదయ్య ప్రారంభించారు. అనంతరం మహనీయుల విగ్రహాలకు నివాళు లర్పించారు. చేవెళ్ల నియోజకవర్గంలోని ఐదు మండలాలకు చెందిన పదవ తరగతి విద్యార్థుల్లో మండల స్థాయిలో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించిన ప్రతిభావంతులను ఘనంగా సన్మానించి నగదు పారితోషకాలు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. "విద్యార్థులు ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగాలి.



విద్యే భవిష్యత్తుకు బాట. ప్రజాసేవతో పాటు విద్య, యువత అభివృద్ధికి ఎల్లప్పుడూ కృషి చేస్తాను" అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, భారీ సంఖ్యలో ప్రజలు పాల్గొని ఎమ్మెల్యేకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

# కండ్లపల్లిలో మాజీ ఎంపిటిసి సోమనుగుర్తి శ్రీనివాస్ పుట్టినరోజు వేడుకలు వైభవంగా



కండ్లపల్లి గ్రామానికి చెందిన మాజీ ఎంపిటిసి సోమనుగుర్తి శ్రీనివాస్ పుట్టినరోజు వేడుకలు గ్రామంలో అత్యంత వైభవంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా గ్రామం మొత్తం పండుగ వాతావరణాన్ని తలపించింది. గ్రామంలోని వివిధ ప్రాంతాల్లో శుభాకాంక్షల ఫ్లెక్సీలు, బ్యానర్లు ఏర్పాటు చేసి ఆయనపై ఉన్న అభిమానాన్ని ప్రజలు వ్యక్తపరిచారు. ఉదయం నుంచే గ్రామ ప్రజలు, అభిమానులు, స్నేహితులు, పార్టీ నాయకులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి కార్యక్రమాన్ని ఉత్సాహంగా నిర్వహించారు.

**ప్రజల మధ్య కలిసిమెలిసి పనిచేసిన నాయకుడికి ఘన సన్మానం**

కార్యక్రమంలో పలువురు గ్రామ పెద్దలు, నాయకులు మాట్లాడుతూ సోమనుగుర్తి శ్రీనివాస్ తన పదవీకాలంలో గ్రామ అభివృద్ధికి చేసిన కృషిని గుర్తు చేసుకున్నారు. గ్రామంలో మౌలిక వసతుల అభివృద్ధి, ప్రజల సమస్యల పరిష్కారం, యువతకు ప్రోత్సాహం వంటి అనేక కార్యక్రమాలలో ఆయన ముందుండి పనిచేసిన విషయాన్ని ప్రస్తావించారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండే నాయకుడిగా ఆయన పేరు పొందారని తెలిపారు.

**అభిమానుల శుభాకాంక్షల వెల్లువ**

పుట్టినరోజు సందర్భంగా అభిమానులు ఆయనకు పూలమాలలు వేసి, శుభాకాంక్షలు తెలియజేశారు. పలువురు స్నేహితులు, శ్రేయోభిలాషులు ఆయనకు శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. గ్రామ ప్రజలు ఒక్కచోట చేరి ఆనందంగా వేడుకల్లో పాల్గొనడం విశేషంగా నిలిచింది.

**భవిష్యత్తులో మరింత సేవ చేయాలని ఆకాంక్ష**

ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ తనపై చూపుతున్న ప్రేమాభిమానాలకు గ్రామ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. గ్రామ అభివృద్ధి కోసం ఎల్లప్పుడూ కృషి చేస్తానని, ప్రజల ఆశీస్సులు తనకు మరింత ప్రేరణనిస్తాయని అన్నారు. కార్యక్రమం సంతోషకర వాతావరణంలో విజయవంతంగా ముగిసింది.

# కృత్రిమ మేధా.. అవకాశాల సంపద

**దికృత్రిమ మేధతో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు**

**దిడిగ్రీ కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్**

**మంథని , మే 16 (మీడియా టుడే)**

కృత్రిమ మేధతో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు శరవేగంగా విస్తరించుతున్నాయని రాబోయే కాలంలో ఏఐ ఆధారిత కొలువులు లక్షల వేతనాలతో అందుబాటులోకి వస్తాయని ప్రస్తుతం ఎక్కడ చూసినా కృత్రిమ మేధనే అన్ని రంగాల్లో విస్తరిస్తుందని ఈ సాంకేతికతను అందిపుచ్చుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని మంథని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ పరిషయ్య అన్నారు.. శనివారం మంథని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో "ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక" విద్యా వారోత్సవాల ఆరవ రోజు కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ 'ఏ ఐ టూల్స్ , డిజిటల్ లెర్నింగ్" కార్యక్రమం ముఖ్య ఉద్దేశాన్ని వివరించారు.అనంతరం ముఖ్యఅతిథిగా వచ్చిన మంథని డ్రీమ్ స్టార్ట్ రైస్ సంస్థ అధికారి రేవంత్ మాట్లాడుతూ భారీ ఉద్యోగ అవకాశాలున్న కృత్రిమ మేధ తో




విద్యార్థులు పరిశ్రమల అవసరాలకు తగ్గట్లుగా తమ నైపుణ్యాన్ని పెంపొందించుకోవచ్చన్నారు. కృత్రిమ మేధలో నైపుణ్యం సాధించిన విద్యార్థులు మంచి ప్యాకేజీలతో ఉన్నత ఉద్యోగాలకు ఎంపిక అవుతున్నారని ఈ సాంకేతికతను నేర్చుకొని ఉద్యోగ, ఉపాధి అవకాశాలను మెండుగాపొందవచ్చునని ఆయన తెలిపారు. అలాగే వివిధ రకాల కృత్రిమ మేధ అప్లికేషన్లను, వివిధ రంగాల్లో వాటి యొక్కప్రయోజనాలను విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఐక్యూ ఏసీ కోఆర్డినేటర్ కర్నాటి కృష్ణ, ఎన్ ఎస్ ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ ఆడెపు లక్ష్మీనారాయణ, చరిత్ర అసిస్టెంట్ ప్రొఫెసర్ సతీష్, ముకుందం, శేఖర్, రాజు, సురేష్, విద్యార్థిని , విద్యార్థులు పాల్గొన్నారు.

# కోర్టు వారెంట్లతో పరారీలో ఉన్న నిందితుల అరెస్ట్

## గీసుగొండ పోలీసుల ప్రత్యేక చర్యలు

### - నలుగురిని రిమాండ్‌కు తరలింపు

**వరంగల్ జిల్లా బ్యూరో మే 16, మీడియా టుడే.**

కోర్టు ఆదేశాలను ఉల్లంఘిస్తూ వాయిదాలకు హాజరుకాకుండా పరారీలో తిరుగుతున్న నలుగురు నిందితులను గీసుగొండ పోలీసులు ప్రత్యేక నిఘాతో అదుపులోకి తీసుకుని రిమాండ్‌కు తరలించారు. గౌరవ న్యాయస్థానం జారీ చేసిన నాన్ బెయిలబుల్ వారెంట్ల (ఎన్‌బీడబ్ల్యూ) అమలులో భాగంగా ఈ చర్యలు చేపట్టినట్లు పోలీసులు వెల్లడించారు.పోలీసుల వివరాల ప్రకారం, గీసుగొండ మండలం నందనాయక్ తండాకు చెందిన బాదావత్ రవి పై 2019లో కేసు నమోదు కాగా, హనుమకొండ జిల్లా ఆత్మకూర్ మండలం అగ్రహంపహాడ్ గ్రామానికి చెందిన మాదాసి కుమారస్వామిపై 2023లో కేసు నమోదైంది. అలాగే వరంగల్ ఈస్ట్ ఫోర్ట్‌కు చెందిన సిరబోయిన రాజుపై 2016లో, దుగ్గొండి మండలం తిమ్మంపేట గ్రామానికి చెందిన ఆల్దొండ కరుణాకర్‌పై 2023లో నమోదైన కేసులు ప్రస్తుతం వరంగల్ జేఎఫ్‌సీఎం కోర్టులో విచారణలో ఉన్నాయి.అయితే, ఈ నిందితులు పలుమార్లు కోర్టు వాయిదాలకు హాజరుకాకుండా తప్పించుకుని తిరుగుతుండటంతో గౌరవ న్యాయస్థానం నాన్ బెయిలబుల్ వారెంట్లు జారీ చేసింది. కోర్టు ఆదేశాల మేరకు గీసుగొండ పోలీసులు ప్రత్యేక బృందాలతో గాలింపు చేపట్టి నిందితులను పట్టుకుని కోర్టులో హాజరుపరిచారు. అనంతరం వారిని రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా గీసుగొండ సీఐ డి. విశ్వేశ్వర్ మాట్లాడుతూ, కోర్టు ఆదేశాలను ధిక్కరించే వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. చట్టాన్ని గౌరవించని ఎవరినైనా గుర్తించి న్యాయస్థానం ముందుకు తీసుకువస్తామని స్పష్టం చేశారు. ప్రజలు కూడా కోర్టు విచారణలకు సహకరించి చట్టపరమైన ప్రక్రియను గౌరవించాలని ఆయన సూచించారు.

# డెంగీ నివారణ ప్రతి ఒక్కరి బాధ్యత.. డాక్టర్ ప్రశాంత్




**మీడియట్ టుడే ఎర్రుపాలెం:**

ఎర్రుపాలెం మండల పరిధిలోని బనిగండ్లపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శనివారం వైద్యాధికారీ ప్రశాంత్ ,అశ్విని ఆధ్వర్యంలో జాతీయ డెంగీ దినోత్సవ అవగాహన ర్యాలీ నిర్వహించారు.అనంతరం వైద్యులు మాట్లాడుతూ డెంగీ నివారణ ప్రతి ఒక్కరి బాధ్యతని పేర్కొన్నారు. ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించడం వలన వ్యాధిని అరికట్టవచ్చుని తెలిపారు. ప్రజలు వ్యక్తిగత బాధ్యతగా భావించాలని తమ పరిసరాలు,కూలర్లు, డ్రమ్ములు,పూల కుండీలు,తాగి పారేసిన కొబ్బరి బోండాలు, టైర్లలో నీరు నిలవ లేకుండా చూసుకోవాలన్నారు. ఎవరికైనా డెంగ్యూ లక్షణాలు కనిపించిన యడల అశ్రద్ధ చేయకుండా తక్షణమే వైద్యులను సంప్రదించాలని స్పష్టం చేశారు.కార్యక్రమంలో సీనియర్ నర్సింగ్ అధికారి భాస్కర్ రావు, పీహెచ్ఎన్ పద్మావతి, సూపర్వైజర్ లతాశ్రీ, ఎం ఎల్ హెచ్ పి మౌనిక,ఫార్మసిస్టులు అమృత్, శ్రీను మరియు ప్రజలు పాల్గొన్నారు

# పెట్రోల్ ధరల పెంపుతో ప్రజలపై భారం - ప్రభుత్వ వెంటనే తగ్గించాలి

**సిపిఐ ఎంఎల్ లిబరేషన్ జయశంకర్ భూపాలపల్లి జిల్లా కార్యదర్శి మారేపల్లి మల్లేష్**



**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి మీడియా టుడే మే16**

:పెట్రోల్ ధరలు మరోసారి పెరగడంతో సామాన్య ప్రజలు, రైతులు, చిన్న వ్యాపారులు, ఆటో–క్యాబ్ డ్రైవర్లపై తీవ్ర భారం పడుతోంది. 1. పెట్రోల్, డీజిల్ ధరలు పెరగడం వల్ల రవాణా ఖర్చులు పెరిగి నిత్యావసర వస్తువుల ధరలు కూడా విపరీతంగా పెరిగాయి. 2. వ్యవసాయ పనులకు ట్రాక్టర్, పంప్‌సెట్, వాహనాలకు ఇంధనం తప్పనిసరి. ధరల పెంపు రైతుల ఉత్పత్తి వ్యయాన్ని మరింత పెంచుతోంది. 3. ఇప్పటికే ద్రవ్యోల్బణంతో ఇబ్బంది పడుతున్న మధ్యతరగతి ప్రజలపై ఇది అదనపు భారంగా మారింది అన్నారు.డిమాండ్ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే పెట్రోల్, డీజిల్ పై విధిస్తున్న అదనపు సెస్, పన్నులను తగ్గించి ధరలను సామాన్యులకు అందుబాటులోకి తేవాలి అన్నారు .ప్రజల జీవన వ్యయం పెంచే ఇటువంటి నిర్ణయాలను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తున్నాం అని తెలిపారు

# గ్రామ సమగ్రాభివృద్ధికి ప్రజలందరూ సహకరించాలి

## సర్పంచ్ దున్నా శ్రీనివాస్

**నడిగూడెం ,మే 16 (మీడియా టుడే):-**



గ్రామ సమగ్రాభివృద్ధికి గ్రామస్తులందరు సహకారం అందించాలని నడిగూడెం గ్రామ సర్పంచ్ దున్నా శ్రీనివాస్ కోరారు. శనివారం నడిగూడెం గ్రామ పంచాయతీ కార్యాలయంలో జరిగిన పాలకవర్గ సమావేశంలో మాట్లాడుతూ గ్రామంలో మంచినీటి సౌకర్యం, పారిశుధ్యం పై ప్రత్యేక దృష్టి పెట్టామని గ్రామ అభివృద్ధి చేయటకు ప్రణాళిక బద్ధంగా ముందుకెళ్తున్నామని తెలిపారు.సమావేశంలో ఉపసర్పంచ్ ఎలుగూరి నాగరాజు, పంచాయతీ కార్యదర్శి యలక ఉమారాణి, వార్డు సభ్యులు దున్నా శ్రీకాంత్,దున్నా లింగయ్య,దున్నా మనీషా ప్రదీఫ్,పోలేబోయిన విజయ నాగరాజు,,గుండు మహేందర్ ప్రసాద్,కాసాని మాధవి గోపీనాథ్, పాల్గొన్నారు.

# సామాన్యుడి నడ్డి విరుస్తున్న మోడీ ప్రభుత్వం. పెంచిన పెట్రోల్, డీజిల్ ధరలు వెంటనే ఉపసంహరించుకోవాలి

**రంగారెడ్డి జిల్లా మీడియా టుడే ప్రతినిధి మర్చి16**



ఇటీవల వివిధ రాష్ట్రాల్లో జరిగిన శాసనసభ ఎలక్షన్లను లక్ష్యంగా పెట్టుకొని పని చేసిన మోడీ ప్రభుత్వం, ఎలక్షన్స్ అయిపోగానే పెట్రోల్ డీజిల్ విషయంలో మళ్లీ సామాన్యుడికి అన్యాయం చేసింది. నిత్యవసర సరుకుల ధరలు ఆధారపడి ఉండే పెట్రోల్ మరియు డీజిల్ ధరలు పెరగడం వల్ల వాటి ధరలు కూడా పెరిగే అవకాశం ఉంది. మొన్నటి వరకు ఎటువంటి ధరలు పెంచం అని ప్రకటించిన చీణూ ప్రభుత్వం శాసనసభ ఎలక్షన్ల ఓట్ల కోసం సామాన్యుడిని వాడుకుంది. ఎన్నికలు గడిచి నెల రోజులు తిరగకముందే పెట్రోల్, డీజిల్ మీద అమాంతం మూడు పెంచడం ఏమైనా చర్య. కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు విధించే సుంకాలను తగ్గిస్తూ నిర్ణయం తీసుకుంటే ఆర్థిక ద్రవయోల్బణం పెరిగే అవకాశం ఉండదు మరియు పెట్రోలు డీజిల్ను జిఎస్టి పరిధిలోకి తీసుకొని వస్తే సామాన్యుడికి లాభం చేకూరుతుంది. కానీ కేంద్ర ప్రభుత్వం అటువంటి పని చేయడం లేదు.

# ఆసిఫాబాద్‌లో బిఆర్ఎస్ ఆధ్వర్యంలో అంబలి పంపిణీ ప్రారంభం!




**కుమ్రంభీమ్ ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి, మే16 ( మీడియా టుడే):**

?ఎండలు తీవ్రంగా మండుతున్న నేపథ్యంలో, సాధారణ ప్రజలు, ప్రయాణికులు మరియు కూలీల దాహార్తిని తీర్చడం కోసం ?ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవ లక్ష్మి , మరియు సిర్పూర్ మాజీ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప ఆదేశాల మేరకు.. నేడు ఆసిఫాబాద్ పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రి సమీపంలో బిఆర్ఎస్ (బిఆర్ఎస్) పార్టీ ఆధ్వర్యంలో ఉచిత అంబలి పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ చైర్మన్ మెంగ్రే ఆకాష్ , మాజీ జడ్పి చైర్మన్ కోనేరు కృష్ణ ,ఎమ్మెల్యే కోవ లక్ష్మి తనయుడు కోవ సాయినాథ్, సింగిల్ విండో చైర్మన్ అలీబిన్ అహ్మద్ , వైస్ చైర్మన్ ఎండి. అహ్మద్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.వీరితో పాటు కౌన్సిలర్లు చిలువేరు వెంకన్న, కుర్సెంగ బాలకృష్ణ, గుండి సర్పంచ్ జబరి రవీందర్, టౌన్ ప్రెసిడెంట్ అహ్మద్, అలాగే నాయకులు బానోతు బలరాం, పొన్నాల నారాయణ, నిస్సార్, అన్సార్, దూడల అశోక్, గంధం శ్రీనివాస్, జీవన్, సాయి శ్రావణ్, నరేందర్ లోదా, మాజీ సింగిల్ విండో చైర్మన్ డోకే వెంకన్న, జమ్ము, వెంకటేశ్వర్లు గౌడ్, అమర్, జయరాజ్, అరవింద్ లోదా, జాఫర్ మరియు ఇతర ముఖ్య నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ధరలు అదుపు చేయలేని దద్దమ్మ ప్రభుత్వం కేంద్రంలో పాలిస్తున్నది

## మోడీ హాయంలో కార్పొరేట్లు పెట్టుబడిదారులు లాభాలు అర్జిస్తున్నారు

### సిపిఐ జిల్లా కార్యదర్శి పాలమకుల జంగయ్య

**రంగారెడ్డి జిల్లా మీడియా టుడే ప్రతినిధి మర్చి16**

ధరలను అదుపు చేయడంలో కేంద్ర ప్రభుత్వం విఫలం అయిందని కార్పొరేట్ దోపిడిదారులకు అనుకూలంగా ధరలను పెంచి సామాన్యుల నడ్డి విరుస్తున్న నరేంద్ర మోడీ ప్రభుత్వం సిపిఐ జిల్లా కార్యదర్శి జాతీయ నాయకుడు పాలమాకుల జంగయ్య నిన్న కేంద్ర ప్రభుత్వం పెంచిన పెట్రోల్ డీజిల్ పై మూడు రూపాయల చొప్పున ధరలు పెరిగాయని ఈ ధరల పెరుగుదల సామాన్యులపై తీవ్ర ప్రభావాన్ని చూపిందని జంగయ్య విమర్శించారు శనివారం నాడు పెట్రోల్ డీజిల్ ధరలను నిరసిస్తూ సిపిఐ శంషాబాద్ మండల కమిటీ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి ఆయన పాల్గొన్నారు ప్రజలను కార్యకర్తలు నిర్దేశించి ఆయన మాట్లాడారు కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం కార్పొరేట్ దోపిడి వర్గాలకు కొమ్ముకాస్తూ సామాన్య ప్రజలను గాలికి వదిలేసిందని దాని ఫలితంగానే వంట గ్యాస్ పెట్రోల్ డీజిల్ ధరలు పెరుగుతున్నాయని ఆయన తెలిపారు ప్రజలు తిరుగుబాటు వైపు రాకుండా మతాన్ని కులాన్ని జైశ్రీరామ్ నినాదాలతో పక్కదారి పట్టించే ప్రయత్నం బిజెపి ప్రభుత్వం చేస్తున్నదని ఆయన విమర్శించారు సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు పానుగంటి పర్వతాలు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం నరేంద్ర మోడీ.ఎన్నికలకు ముందు ప్రజలకు చాలా హామీలు ఇచ్చారు.ఏ ఒక్క హామీ అమలు చేయలేదని పర్వతాలు మండిపడ్డారు అమెరికా ఇజ్రాయిల్ ఇరాన్ పైన చేస్తున్న యుద్ధం




వల్ల పెట్రోల్ డీజిల్ వంటగ్యాస ధరలు పెరుగుతున్నాయని దీనిని అరికట్టడంలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆయన విమర్శించారు ఈ నిరసన ధర్నా కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు టి రామకృష్ణ సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు ఆర్ యాదగిరి మండల కార్యదర్శి కే చందు యాదవ్.నాయకులు చంటి శ్రీనివాస్ నారాయణ రఘు మధు శ్రీను అనిత తదితరులు పాల్గొన్నారు

# విద్యారంగ అభివృద్ధి పై ప్రత్యేక దృష్టి

## జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) యువరాజ్ మర్మాట్

**కుమ్రంభీమ్ ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి, మే16 (మీడియా టుడే):**

ప్రభుత్వం విద్యారంగ అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని, ప్రభుత్వ విద్యా సంస్థలను అభివృద్ధి చేస్తూ విద్యార్థులకు అవసరమైన సదుపాయాలు కల్పించి నాణ్యమైన విద్య అందించే దిశగా కృషి చేస్తుందని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) యువరాజ్ మర్మాట్ అన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో చేపట్టిన విద్యా వారోత్సవాలలో భాగంగా జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన”కళా నైపుణ్య, సాంస్కృతిక దినోత్సవం” (కళాయవనిక) కార్యక్రమానికి అధికారులతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా ఆదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం విద్యారంగా అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారిస్తుందని తెలిపారు. అన్ని ప్రభుత్వ పాఠశాలలలో అభివృద్ధి పనులు చేపట్టి సకల సదుపాయాలతో కూడిన నాణ్యమైన విద్య అందించే దిశగా చర్యలు చేపడుతుందని తెలిపారు. ప్రతి ఒక్కరి



జీవితంలో విద్యతో పాటు నైపుణ్యాలు, భాషా పరిజ్ఞానం, క్రీడలు వ్యక్తిగత విజయానికి పునాదులని తెలిపారు. విద్యార్థులు చదువుతో పాటు సృజనాత్మక రంగాలలో రాణించాలని, సామాజిక సేవ బాధ్యతగా తీసుకోవాలని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలలో సౌకర్యాలు కల్పిస్తూ నిష్ణాతులైన ఉపాధ్యాయుల ద్వారా చేస్తున్న విద్యా బోధనతో ప్రభుత్వ పాఠశాలలలో ఫలితాలు అద్భుతంగా వస్తున్నాయని, ప్రైవేట్ పాఠశాలల నుండి ప్రభుత్వ పాఠశాలల వైపు విద్యార్థులు అడుగులు వేస్తున్నారని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన వివిధ రకాల హస్తకళలు, చిత్రలేఖనాలు, సాంస్కృతిక ప్రదర్శనలను అందరినీ అలరించాయి.ఈ కార్యక్రమంలో విద్యాశాఖ అధికారులు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఓటరు ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియ కొరకు ఏర్పాట్లు

## కలెక్టర్ కె హరిత

**కుమ్రంభీమ్ ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి, మే16 ( మీడియా టుడే ):**

జిల్లాల్లో జూన్ 25 నుండి ఓటరు ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియను చేపట్టడానికి అవసరమైన ఏర్పాట్లు చేపడుతున్నట్లు కలెక్టర్ కె హరిత అన్నారు శనివారం సమీకృత కలెక్టరేట్ భవన సముదాయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో హైదరాబాద్ నుండి ఓటరు ప్రత్యేక సమగ్ర సవరణపై రాష్ట్ర ముఖ్య ఎలక్ట్రోరోల్ కార్యాలయం నుండి రాష్ట్ర ముఖ్య ఎలక్ట్రోరోల్ అధికారి సి సుదర్శన్ రెడ్డి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ కార్యక్రమానికి అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు యువరాజ్ మార్మట్ ఆసిఫాబాద్ రాజస్వ మండల అధికారి లోకేశ్వర్ రావు తో కలిసి కలెక్టర్ పాల్గొన్నారు ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జూన్ 25 నుండి జూలై 24 వరకు జిల్లాలో చేపడుతున్న వోటరు ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియకు అవసరమైన ఏర్పాట్లు చేపడుతున్నట్లు కలెక్టర్ అన్నారు భూత్ స్థాయి అధికారులు నియామకం వారికి గుర్తింపు కార్డుల జారీ బి ఎల్ ఓ లకు బీ ఎల్ ఓ యాప్ పై శిక్షణ గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలతో సమావేశాలు నిర్వహించి సర్ ప్రాముఖ్యత తెలియజేయడం జరుగుతుందన్నారు రాజకీయ పార్టీల నుండి బూత్ సాయి ఏజెంట్ల జాబితా తీసుకోవడం ఎన్యూమరేషన్ ఫారం పై బి ఎల్ ఓలు బి ఎల్ ఏ లకు శిక్షణ ఇవ్వడం భూత్ స్థాయి అధికారులు ప్రతిరోజు ఇంటింటికి వెళ్లి ఓటర్లకు




ఎన్యూమరేషన్ ఫారాలు పంపిణీచేయడం ఓటర్లు నింపిన పారాలను బీ ఎల్ ఓ లు తిరిగి సేకరించడం వివారాలన్నీటిని బిఎల్ఓ యాప్ లో నమోదు చేయడం వంటి వాటిపై శిక్షణ ఇవ్వడం జరుగుతుందని జిల్లాల్లో సిరిపూర్, ఆసిఫాబాద్ నియోజకవర్గాలకు కలిసి 678 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని ఓటరు మ్యాపింగ్ ప్రక్రియ కొనసాగుతుందని నెల చివరివరకు 90% మ్యాపింగ్ ప్రక్రియ పూర్తి చేయనున్నట్లు కలెక్టర్ తెలిపారు 1200 వోటర్లు పైన పోలింగ్ కేంద్రాలను రేషనలైజేషన్ ప్రక్రియ చేపడతామని కలెక్టర్ తెలిపారు ఈ వీడియో కాన్ఫరెన్స్ కార్యక్రమంలో ఎన్నికల విభాగం అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు

# విద్యార్థి సాత్విక్ ను అభినందించిన అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్

## భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలి

**నిజామాబాదు, మే 16 (మీడియా టుడే ప్రతినిధి):**




ఒలంపియాడ్ సైన్స్ లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన సాత్విక్ భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ తెలిపారు. నగరంలోని సుభాష్ నగర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శనివారం విద్యార్థిని అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... ప్రతి విద్యార్థి పాఠశాల విద్యతో పాటు ఇతర సబ్జెక్టుల విజ్ఞానాన్ని నేర్చుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అలాగే క్రీడల్లోనూ తర్ఫీదు పొందాలని సూచించారు. వేసవి సెలవులను వృధా చేయకుండా ప్రతి విద్యార్థి ఏదో ఒక రంగంలో శిక్షణ పొందాలన్నారు. పేద విద్యార్థులకు తన వంతు ప్రోత్సాహం ఎల్లప్పుడూ ఉంటుందని తెలిపారు. తమ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో విద్యాభ్యాసం చేస్తున్న విద్యార్థి సాత్విక్ ఉత్తమ ప్రతిభను కనబరచడం సంతోషంగా ఉందన్నారు.

# రెడ్ క్రాస్ సొసైటీని బలోపేతం చేయాలి

## కలెక్టర్ కే హరిత

**కుమ్రంభీమ్ ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి, మే16( మీడియా టుడే):**



జిల్లాల్లో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీలో పెద్ద మొత్తంలో సభ్యులను చేర్పించి సొసైటీని బలోపేతం చేయడానికి ముందుకు రావాలని కలెక్టర్ కె హరిత అన్నారు శనివారం సమీకృత కలెక్టరేట్ భవన సముదాయంలోని సమావేశం మందిరంలో రెడ్ క్రాస్ సొసైటీ సభ్యత్వం, బలోపేతంపై అధికారులు రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులతో నిర్వహించిన సమీక్ష సమావేశానికి అదన కలెక్టర్ లోకల్ బాడీ యువరాజ్ మార్మట్ రాజస్వ మండల అధికారి లోకేశ్వర్ రావు తో కలిసి కలెక్టర్ పాల్గొన్నారు ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాల్లో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీలో సభ్యత్వం పొందడం ద్వారా సొసైటీని బలోపేతం చేయడానికి చర్యలు తీసుకోవాలన్నారు సొసైటీలలో పాట్రాన్ గా సభ్యత్వం కొరకు 25 వేలు వైస్ పాట్రాన్ గా సభ్యత్వంకు 12వేల500 రూపాయలు జీవితకాల సభ్యులుగా సభ్యత్వానికి వెయ్యి రూపాయలు సంవత్సరకాల సభ్యత్వానికి 100 రూపాయలు రుసుము కట్టి సభ్యత్వం పొందాలన్నారు జిల్లాల్లో సర్పంచులు కౌన్సిలర్లు ఇతర ప్రజాప్రతినిధులు అధికారులు పరిశ్రమల యాజమానులు ఉపాధ్యాయులు ఉద్యోగులు బార్ అసోసియేషన్ సభ్యులు ఇండియన్ మెడికల్ అసోసియేషన్ సభ్యులు మండల స్థాయి అధికారులు మండల ప్రముఖులతో రెడ్ క్రాస్ సొసైటీలో సభ్యత్వం చేయించాలని అన్నారు ప్రతి ఒక్కరు సభ్యత్వం తీసుకోవడం ద్వారా సొసైటీని బలోపేతం చేయవచ్చున్నారు ఆ దిశగా అధికారులు కార్య చరణ రూపొందించాలన్నారు
ఈ కార్యక్రమములో అధికారులు, రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులు పాల్గొన్నారు.

# తెలంగాణ మహిళలకు "స్త్రీ నిధి"

## ఒక నమ్మకమైన బ్యాంక్-మంత్రి సీతక్క

**బాపట్ల కృష్ణమోహన్, మీడియా టుడే, మే 16:**



ప్రజాభవన్‌లో ఈరోజు జరిగిన 'స్త్రీ నిధి యాన్యువల్ యాక్షన్ ప్లాన్' అమలు కార్యక్రమానికి పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి శ్రీమతి సీతక్క ముఖ్యఅతిథిగా హాజరై, జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీమతి సీతక్క మాట్లాడుతూ... తెలంగాణ మహిళలకు "స్త్రీ నిధి" ఒక నమ్మకమైన బ్యాంక్‌గా ఎదగాలని ఆకాంక్షించారు. మైక్రో ఫైనాన్స్ వేధింపుల నుండి మహిళలకు విముక్తి కల్పించడానికే "స్త్రీ నిధి" ఏర్పాటయిందని, ఇప్పటివరకు రూ. 24 వేల కోట్ల రుణాలను 32 లక్షల మంది మహిళలకు అందించి, వారి ఆర్థిక స్వావలంబనకు తోడ్పడిందని మంత్రి కొనియాడారు. "తెలంగాణ స్త్రీ నిధి" మోడల్‌ను ఇతర రాష్ట్రాలు కూడా అనుసరిస్తున్నాయని ఆమె పేర్కొన్నారు. సంస్థ ప్రతిష్టను దెబ్బతీసేలా కొందరు చేసే తప్పుడు ఆరోపణలపై వెంటనే వెరిఫై చేసి చర్యలు తీసుకుంటున్నట్లు మంత్రి స్పష్టం చేశారు. నూతనంగా ఏర్పాటైన "స్త్రీ నిధి" ఉద్యోగ సంక్షేమ సంఘాన్ని అభినందిస్తూనే... ఉద్యోగులు హక్కులతో పాటు విధులను కూడా గుర్తుంచుకోవాలని, సంస్థను అందరం కలిసి కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. చిన్న వ్యాపారాలు, గృహాధారిత ఉపాధితో పాటు ఆదివాసీ మహిళల ఉత్పత్తులకు మార్కెటింగ్ అవకాశాలు కల్పిస్తున్నట్లు మంత్రి ఈ సందర్భంగా తెలిపారు. "స్త్రీ నిధి" ఏర్పాటు మరియు విజయవంతం కావడంలో కృషి చేసిన వారందరినీ మంత్రి అభినందించారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ సిఎస్ దాన కిషోర్, పంచాయతీరాజ్ కమిషనర్ దివ్య దేవరాజన్, "స్త్రీ నిధి" ఎఎం శ్రీనాథ్ మరియు ఉద్యోగులు పాల్గొన్నారు.

## లివింగ్ క్రైస్ట్ చర్చ్ మినిస్ట్రీస్ 22వ వార్షికోత్సవ పండుగలు.

**నిజామాబాదు, మే 16 (మీడియా టుడే ప్రతినిధి):**



నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ పట్టణంలోని లివింగ్ క్రైస్ట్ చర్చ్ మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో 22 వ వార్షికోత్సవ పండుగలు ఉపవాస ప్రధానాలు 16,17,18 వ తేదీలలో నిర్వహిస్తున్నట్టు లివింగ్ క్రైస్ట్ చర్చ్ మినిస్ట్రీస్ డైరెక్టర్ డా:రెవ.చెంగల జోసెఫ్ పత్రిక ప్రకటనలో తెలిపారు. జోసెఫ్ మాట్లాడుతూ...ప్రతి రోజు ఉదయం 10. గం నుండి 3 గంటలవరకు నిర్వహిస్తామని, యవనస్థులు చెంగల ఎస్తేరు రాణి పాల్గొంటున్నారు. అద్భుతమైన స్తుతి ఆరాధన,హృదయాలను కదిలించే వర్తమానములు,రోగుల స్వస్థత కొరకు ప్రత్యేక ప్రార్థనలు చేయబడునని లివింగ్ క్రైస్ట్ చర్చ్ సంఘం సభ్యులు, పెద్దలు మరియు యవ్వనస్థులు పాల్గొని విజయవంతం చేయాలని తెలిపారు.

## ఎండిఓ కార్యాలయంలో పదవ తరగతి ఉత్తీర్ణులను సన్మానించిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

**రంగారెడ్డి జిల్లా మీడియా టుడే మర్చి16.**



శంషాబాద్ మండలంలోని వివిధ గ్రామాలలోని ప్రభుత్వ మరియు ప్రైవేట్ పాఠశాలలో పదవ తరగతిలో ఉత్తీర్ణత సాధించినటువంటి విద్యార్థిని విద్యార్థులకు ఈరోజు శంషాబాద్ ఎండిఓ కార్యాలయం నందు సన్మాన కార్యక్రమం నిర్వహించబడింది .ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాజేంద్రనగర్ నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత గౌరవ శాసనసభ్యులు శ్రీ టీ ప్రకాష్ గౌడ్ పాల్గొన్నారు. అనంతరం మండలాధికారి మున్ని గారు మండల విద్యాధికారి రాములు నాయక్ మరియు కృష్ణారెడ్డి గార్లతో కలిసి వారి చేతుల మీదుగా పిల్లలందరినీ ఘనంగా సన్మానించి వారిని ఉద్దేశించి మాట్లాడుతూ శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. మండలంలోని మొదటి స్థానంలో ఉత్తీర్ణత సాధించిన నర్కుడ పాఠశాల ఉపాధ్యాయులను అభినందించడం. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు కే చంద్ర రెడ్డి నీరటి రాజు ముదిరాజ్ మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ బండి గోపాల్ యాదవ్ గారు మాజీ కౌన్సిలర్ వెంకటేష్ పిఏసిఎస్ చైర్మన్ దవణాకర్ గౌడ్ సర్పంచ్లు బాలు నరసింహ మాజీ సర్పంచ్ రమేష్ యాదవ్ గారు సతీష్ యాదవ్ గారు పార్టీ నాయకులు ఆనంద్ ఇంద్ర గారు మరియు వివిధ గ్రామాల నుంచి వచ్చిన పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది

## పోలీస్ అధికారి బంటు రాములు జీవిత చరిత్ర

### పుస్తక ఆవిష్కరణ సందర్భంగా సన్మానించిన తెలంగాణ రాష్ట్ర బీసీ ఐక్యవేదిక అధ్యక్షులు బేరి రామచందర్ యాదవ్

**శేరిలింగంపల్లి మీడియా టుడే న్యూస్ మే 16**



శేరిలింగంపల్లి: ప్రముఖ పోలీసు ఉన్నత అధికారి గ్రామీణ ప్రాంతం నుండి పేదరికాన్ని ఛేదించి ఉన్నత స్థానానికి పోలీస్ డిపార్ట్మెంట్ లో ఎదిగిన బంటు రాములు కి ఘనంగా సన్మానం చేసిన తెలంగాణ రాష్ట్ర బీసీ ఐక్యవేదిక అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్. మారుమూల గ్రామీణ పల్లె కడుమూరులో పుట్టి పేదరికంలో మగ్గుతూ కూడా కష్టపడి చదివి పోలీసంత కానిస్టేబుల్ గా డిపార్ట్మెంట్లో చేరి అంచెలంచెలుగా ప్రమోషన్ల ద్వారా డిఎస్పి ఉన్నత అధికారిగా ప్రమోషన్ పొంది 38 సంవత్సరాలు ఎలాంటి మచ్చ లేకుండా సర్వీస్ చేసిన బంటు రాములు కి తెలంగాణ రాష్ట్ర బీసీ ఐక్యవేదిక అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్ బృందం బంటు రాములు స్వగృహం సందర్శించి ఆయనను కలిసి ఘనంగా శాలువాతో సత్కరించి కొనియాడి, శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. పేదరికంలో చిన్న పల్లె జీవితం కడుమూరు నుండి కష్టపడి చదివి ఎదగడం గొప్ప విశేషం తన పిల్లలను గొప్పగా చదివించి ప్రయోజకులుగా చేసి అమెరికా బ్రిటన్ ఆస్ట్రేలియా సౌదీ అరేబియా లాంటి దేశాలకు కూడా అత్యున్నత పరిజ్ఞాన చదువులు నేర్పించి ప్రయోజకుల చేయడం కొనియాడదగిన విశేషం. తన యొక్క జీవిత విశేషాలను మిత్రుడు జగదీష్ బిక్షమయ్య వాళ్ళ సహకారం ద్వారా జీవిత గాథ....ఆత్మ రాయించడం పేద విద్యార్థులకు, పేదలైన బాల బాలికలకు మంచి మార్గదర్శనంగా పనికొస్తుందని పేర్కొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో బేరి రామచంద్ర యాదవ్ తో పాటు ఆర్కే సాయన్న ముదిరాజ్, బీసీ ఫెడరేషన్ అధ్యక్షులు యువ నాయకుడు చంద్రశేఖర్ యాదవ్ తదితరులు పాల్గొని పుస్తకావిష్కరణతో పాటు సన్మానం కూడా చేయడం జరిగింది.

## కస్తూర్బా విద్యార్థినికి సన్మానం

**రాయికల్-మీడియా టుడే-మే 16:**




రాయికల్ మండలం ఉప్పుమడుగు కస్తూర్బా బాలికల విద్యాలయ విద్యార్థి నందినిని...హైదరాబాద్ మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థలో శనివారం జరిగిన కార్యక్రమంలో సన్మానించారు. ఇటీవల ప్రకటించిన ఇంటర్మీడియట్ ఫలితాలలో రాష్ట్ర స్థాయిలో సిఇసి గ్రూపులో ఉత్తమ ప్రతిభ కనబరిచిన నందినిని...ప్రభుత్వ సలహాదారు కె.కేశవరావు, విద్యాశాఖ సంచాలకులు డా. యోగితా రాణా, కాలేజీయేట్ సాంకేతిక విద్యా కమిషనర్ ఎ. దేవసేన అభినందించి రూ.25,000 చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ కమిషనర్ నవీన్ నికోలస్, సర్వ శిక్ష అభియాన్ రాష్ట్ర కో ఆర్డినేటర్ శిరీష తదితరులు పాల్గొన్నారు.

# సరస్వతి అంత్య పుష్కరాలు ఈనెల 21 నుండి జూన్ 1 వరకు కాళేశ్వరంలో నిర్వహిస్తున్నాం

## దేవాదాయ శాఖ మంత్రి కొండ సురేఖ ఐటీ పరిశ్రమల మంత్రి శ్రీధర్ బాబు దుద్దిళ్ల శ్రీధర్ బాబు



**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి మీడియా టుడే మే16**

సరస్వతిఅంత్య పుష్కరాలు ఈ నెల 21వ తేదీ నుండి జూన్ 1 వరకు కాళేశ్వరం దేవస్థానంలో ఘనంగా నిర్వహించనున్నట్లు రాష్ట్ర మంత్రులు కొండా సురేఖ, దుద్దిళ్ల శ్రీధర్ బాబు తెలిపారు. ఈ పుష్కరాలలో సుమారు 30 నుండి 40 లక్షల మంది భక్తులు వచ్చే అవకాశం ఉన్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాల ఏర్పాట్లపై శనివారం డా. బి.ఆర్. అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు అధ్యక్షతన ఉన్నతస్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూమే 21 ఉదయం 5:43 గంటలకు కాంచీ కామకోటి పీఠాధిపతి జగద్గురు శ్రీ శంకర విజయేంద్ర సరస్వతి స్వామి పుష్కర స్నానంతో ఈ పుష్కరాలుప్రారంభమవుతాయని తెలిపారు. అదే రోజు రాష్ట్ర గవర్నర్ కూడా పవిత్ర స్నానంలో పాల్గొననున్నారన్నారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. కాళేశ్వరం ఆలయం పరిసరాల్లో పారిశుద్ధ్యం, ట్రాఫిక్ నియంత్రణ, భద్రతా ఏర్పాట్లపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. మంత్రి సురేఖ మాట్లాడుతూ ఇటీవల విజయవంతంగా నిర్వహించిన మేడారం జాతర తరహాలో ఈ పుష్కరాలను నిర్వహించాలని అన్నారు. ప్రతి రోజు ప్రముఖ ఆధ్యాత్మిక గురువులు పాల్గొని పుణ్యస్నానాలు చేయనున్నారని తెలిపారు. ఉదయం హోమాలు, సాయంత్రం సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ముఖ్య కార్యదర్శి రామకృష్ణారావు మాట్లాడుతూ భారీగా భక్తులు రానున్న నేపథ్యంలో పారిశుద్ధ్యం, రవాణా, తాగునీరు, భద్రత, ప్రోటోకాల్ వంటి అన్ని అంశాల్లో పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. దేవాదాయ శాఖ కార్యదర్శి శైలజ రామయ్యర్ మాట్లాడుతూ గతంలో 2012లో జరిగిన పుష్కరాలకు సుమారు 2 లక్షల మంది మాత్రమే హాజరయ్యారని, కానీ గత ఏడాది జరిగిన ఆది పుష్కరాలకు 40 లక్షల మంది భక్తులు వచ్చినట్లు తెలిపారు. ఈసారి పుష్కరాలలో ప్రతిరోజూ హోమాలు, హారతులు, తెప్పోత్సవం, పిండప్రదానాలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు చెప్పారు. ప్రత్యేక మ్యూజియంను కూడా ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు. రవాణా శాఖ తాత్కాలిక బస్ స్టేషన్లు, షటిల్ సేవలు ఏర్పాటు చేస్తోందని తెలిపారు. ఆర్ డబ్ల్యూఎస్ శాఖ ద్వారా తాగునీరు, తాత్కాలిక మరుగుదొడ్లు, శుభ్రత చర్యలు చేపడుతోందన్నారు. వైద్యశాఖ వైద్య శిబిరాలు, అంబులెన్స్ సేవలు, అత్యవసర వైద్య సదుపాయాలు అందించనుందని తెలిపారు. పోలీసు శాఖ పార్కింగ్ సదుపాయాలు, ట్రాఫిక్, సీసీ కెమెరాలు, వాచ్ టవర్లు, భద్రతా ఏర్పాట్లు పర్యవేక్షణ చేయనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో ఇంధన శాఖ కార్యదర్శి నవీన్ మిట్టల్,సమాచార పౌర సంబంధాల శాఖ ప్రత్యేక కమిషనర్. ముకుందరెడ్డి, దేవాదాయ శాఖ కమిషనర్ హనుమంతరావు, పంచాయతి రాజ్ కమిషనర్ అనితా రామచంద్రన్,జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ తో పాటు వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో ధాన్యం కొనుగోలు ప్రక్రియ సమర్థవంతంగా పారదర్శకంగా నిర్వహించేందుకు అధికారులు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాం

## జిల్లా అదనపు కలెక్టర్ అశోక్ కుమార్



**భూపాలపల్లి మీడియా టుడే మే 16**

జిల్లాలో ధాన్యం కొనుగోలు ప్రక్రియను మరింత సమర్థవంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు అధికారులు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని జిల్లా అదనపు కలెక్టర్ శ్రీ అశోక్ కుమార్ సూచించారు. ఈ నేపథ్యంలో శనివారం గోర్లవీడు గ్రామంలోని వెంకటేశ్వర రైస్ మిల్లు, కొండంపేటలోని వెంకటేశ్వర ఇండస్ట్రీస్ రైస్ మిల్లులను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మిల్లుల్లో ధాన్యం దిగుమతుల విధానం, నిల్వ పరిస్థితులు, నాణ్యత ప్రమాణాలు, ప్రభుత్వ మార్గదర్శకాల అమలు తదితర అంశాలను క్షుణ్ణంగా పరిశీలించారు. మిల్లుల్లో నిల్వ ఉంచిన ధాన్యం స్టాక్‌లను తనిఖీ చేసి, సంబంధిత రికార్డులను పరిశీలించారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియ పూర్తిగా పారదర్శకంగా నిర్వహించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. రైతులు ప్రభుత్వంపై నమ్మకంతో ధాన్యాన్ని విక్రయిస్తున్నందున వారికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా తక్షణ చెల్లింపులు జరిగేలా చర్యలు తీసుకోవాలని మిల్ యాజమాన్యానికి సూచించారు. రైతులు ధాన్యం తీసుకువచ్చిన వెంటనే అన్‌లోడింగ్ ప్రక్రియ వేగవంతంగా పూర్తి చేయాలని, వాహనాలు ఎక్కువసేపు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అలాగే పెండింగ్‌లో ఉన్న అక్నాలెడ్జ్‌మెంట్‌లను వెంటనే క్లియర్ చేసి రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని సూచించారు. ప్రభుత్వం నిర్దేశించిన నాణ్యత ప్రమాణాలను ప్రతి మిల్లులో కచ్చితంగా పాటించాలని స్పష్టం చేశారు. ధాన్యం నిల్వ, రవాణా, రికార్డు నిర్వహణలో ఎటువంటి నిర్లక్ష్యం చోటు చేసుకోరాదని హెచ్చరించారు. అదేవిధంగా జిల్లాలో ట్యాబ్ ఎంట్రీల ప్రక్రియను ప్రతిరోజూ క్రమం తప్పకుండా నిర్వహించాలని జిల్లా సహకార అధికారిని ఆదేశించారు. కొనుగోలు చేసిన ధాన్యానికి సంబంధించిన 100 శాతం ట్యాబ్ ఎంట్రీలు 24 గంటలలోపు నమోదు అయ్యేలా పర్యవేక్షణ చేయాలని సూచించారు. ప్రస్తుతం పెండింగ్‌లో ఉన్న ట్యాబ్ ఎంట్రీలను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసి, సోమవారం నాటికి కనీసం 90 శాతం ఎంట్రీలు పూర్తి అయ్యేలా ప్రత్యేక చర్యలు చేపట్టాలని అధికారులకు ఆదేశించారు. జిల్లాలో ధాన్యం కొనుగోలు ప్రక్రియను ఎటువంటి అవాంతరాలు లేకుండా సమర్థవంతంగానిర్వహించేందుకు సంబంధిత శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేయాలని అదనపు కలెక్టర్ సూచించారు. ఈ తనిఖీలో జిల్లా సివిల్ సప్లైస్ అధికారి కిరణ్ కుమార్, జిల్లా మేనేజర్ రాములు, అసిస్టెంట్ సివిల్ సప్లైస్ అధికారి వేణు, సివిల్ సప్లైస్ ఇన్‌స్పెక్టర్ సురేందర్ రెడ్డి తదితర అధికారులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ళ పురోగతి, డబుల్ బెడ్ రూమ్ ల కేటాయింపుపై కలెక్టర్ సమీక్ష

**నిజామాబాదు, మే 16 (మీడియా టుడే ప్రతినిధి):**



ఇందిరమ్మ ఇళ్ళ నిర్మాణాల పురోగతి, రెండు పడక గదుల కేటాయింపుపై కలెక్టర్ ఇలా త్రిపాఠి సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో సంబంధిత అధికారులతో శనివారం సమీక్ష జరిపారు. ఇందిరమ్మ పథకం కింద మంజూరు చేసిన ఇళ్ళను లబ్ధిదారులు వేగవంతంగా పూర్తి చేసుకునేలా అధికారులు ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలని అధికారులకు మార్గనిర్దేశం చేశారు. మొదటి విడతలో ఆయా నియోజకవర్గాలకు కేటాయించిన ఇందిరమ్మ ఇళ్ళ నిర్మాణాలు పూర్తి స్థాయిలో గ్రౌండింగ్ జరగాల్సిందేనని స్పష్టం చేశారు. ఇంటి నిర్మాణం చేపట్టేందుకు ముందుకురాని వారి మంజూరీలను రద్దు చేసిన చోట, వారి స్థానంలో అర్హులైన కొత్త వారిని వెంటనే లబ్ధిదారులుగా ఎంపిక చేయాలని ఆదేశించారు. ఈ ప్రక్రియ వారం రోజుల్లోపు పూర్తి చేయాలని గడువు విధించారు. ఇందిరమ్మ కమిటీలను సంప్రదించి ఆసక్తి కలిగిన అర్హులను గుర్తించాలన్నారు. ఇప్పటికే ఇళ్ళ నిర్మాణాలు పూర్తి చేసుకున్న లబ్ధిదారుల ఫోటో, పూర్తి వివరాలతో జియో ట్యాగింగ్ సహా సత్వరమే సమగ్ర నివేదిక రూపొందించాలని ఆదేశించారు. రెండు పడక గదుల ఇళ్ళను అర్హులైన వారికి కేటాయించేందుకు లాటరీ విధానం ద్వారా లబ్ధిదారులను ఖరారు చేయాలని, వీడియోగ్రఫీ మధ్యన జిల్లా అధికారుల సమక్షంలో పారదర్శకంగా ఈ ప్రక్రియ నిర్వహించాలని సూచించారు. అన్ని చోట్ల ఈ నెలాఖరు లోపు డబుల్ బెడ్ రూమ్ ల పంపిణీ పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. సమావేశంలో అదనపు కలెక్టర్ దిలీప్ కుమార్, ఆర్మూర్ సబ్ కలెక్టర్ అభిగ్యాన్ మాల్వియ, డీ.ఆర్.ఓ గీత, నిజామాబాద్ ఆర్డీఓ రాజేంద్రకుమార్, డీ.ఆర్.డీ.ఓ సాయన్న, హౌసింగ్ పీ.డీ గంగాధర్, ఎ.ఈ నివర్తి తదితరులు పాల్గొన్నారు.

# నిబంధనలు తుంగలో తొక్కి క్రషర్‌కు అనుమతులు

### కలెక్టరేట్ ముట్టడించిన రావల్ కోల్ గ్రామస్తులు-. ప్రజాభిప్రాయాన్ని బేఖాతరు చేయడంపై ఆగ్రహం

### రిలే నిరాహార దీక్షకు దిగిన గ్రామస్తులు




**మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మీడియా టుడే (మే 16):**

రావల్ కోల్ గ్రామంలోని సర్వే నెంబర్ 111లో నిబంధనలకు విరుద్ధంగా ఏర్పాటు చేస్తున్న నూతన క్రషర్ అనుమతులను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ శనివారం రావల్ కోల్ గ్రామస్తులు కలెక్టరేట్ కార్యాలయం ఎదుట రిలే నిరాహార దీక్ష చేపట్టారు. అధికారుల తీరుకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ కలెక్టరేట్ వద్ద ఆందోళనకు దిగారు. ఈ సందర్భంగా గ్రామ ప్రతినిధులు మాట్లాడుతూ.. ప్రతిపాదిత క్రషర్‌కు సంబంధించి 2021 నవంబర్‌లో నిర్వహించిన ప్రజాభిప్రాయ సేకరణలో గ్రామ ప్రజలు, ప్రజాప్రతినిధులు, రాజకీయ పార్టీల నాయకులు అందరూ కలిసి ఏకగ్రీవంగా క్రషర్‌కు వ్యతిరేకంగా తీర్మానం చేశారని గుర్తు చేశారు. అప్పటి జిల్లా అదనపు కలెక్టర్ నరసింహారెడ్డి ప్రజల అభిప్రాయాన్ని గౌరవిస్తూ అనుమతులను నిలిపివేశారని తెలిపారు. అయితే నాలుగేళ్ల క్రితం జరిగిన ప్రజాభిప్రాయ సేకరణను పక్కనబెట్టి, ఈ ఏడాది ఫిబ్రవరిలో మైనింగ్ అనుమతులు మంజూరు చేస్తూ అసిస్టెంట్ డైరెక్టర్ పేరుతో లేఖ రావడంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. గత నెల రోజులుగా కింది స్థాయి నుంచి పై స్థాయి అధికారుల వరకు, అలాగే కలెక్టరేట్‌లో 'ప్రజావాణి' ద్వారా మూడుసార్లు వినతిపత్రాలు ఇచ్చినా ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఆరోపించారు.


**గ్రామస్తుల ప్రధాన ఆరోపణలు ఇవే..**

క్రషర్‌కు ఆనుకుని వ్యవసాయ పొలాలు ఉండటంతో పాటు కేవలం 10 అడుగుల దూరంలో ఇందిరమ్మ ఇళ్లు, 200 మీటర్ల పరిధిలో ఆశ్రమం, 500 మీటర్లలో రావల్ కోల్ గ్రామం, కాసంబై తండా, గుబ్బడిగుట్ట తండా, దొంగలుగుట్ట తండాలు ఉన్నాయని తెలిపారు. ఇలాంటి జనావాస ప్రాంతంలో క్రషర్ ఏర్పాటైతే ప్రజల ఆరోగ్యం, జీవనాధారం దెబ్బతింటుందని ఆందోళన వ్యక్తం చేశారు. సర్వే నెంబర్ 111 పూర్తిగా ఆర్1 జోన్ పరిధిలో ఉందని, దానికి ఆనుకుని హెచ్ఎండీఏ వెంచర్లు కూడా ఉన్నాయని పేర్కొన్నారు. నివాస ప్రాంతాల జోన్‌లో క్రషర్‌కు అనుమతులు ఎలా ఇస్తారని ప్రశ్నించారు. గ్రామపంచాయతీ లేదా మున్సిపాలిటీ నుంచి ఎలాంటి ఎన్‌వోసీలు లేకుండానే అనుమతులు ఇవ్వడం పూర్తిగా అక్రమమని ఆరోపించారు. ఇక క్రషర్ యజమానికి సంబంధించిన పాత బకాయిల అంశాన్ని కూడా గ్రామస్తులు ప్రస్తావించారు. గతంలో మునిరాబాద్‌లో నిర్వహించిన క్రషర్ ద్వారా ప్రభుత్వానికి రూ.20 కోట్లకు పైగా మైనింగ్ ఫీజు బకాయిలు ఎగ్గొట్టడంతో అధికారులు దానిని సీజ్ చేశారని తెలిపారు. నిబంధనల ప్రకారం ఒకరి క్రషర్ సీజ్ అయితే ఆ కుటుంబ సభ్యులకు మరో క్రషర్ మంజూరు చేయకూడదని, అయినప్పటికీ మళ్లీ అనుమతులు ఇవ్వడం వెనుక పెద్ద కుంభకోణం జరిగిందని ఆరోపించారు. తక్షణమే క్రషర్ అనుమతులను రద్దు చేసి గ్రామ ప్రజల ప్రాణాలను కాపాడాలని, బాధ్యులైన అధికారులపై చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు డిమాండ్ చేశారు. ఈ రిలే నిరాహార దీక్ష కార్యక్రమంలో మందపురం నరేష్, మామిండ్ల వెంకటేష్, మామిండ్ల ఆనంద్, బంటు నర్సింగరావు, బంటు మల్లేష్, సుక్క శేఖర్, గడీల రమేష్, ఎర్రవల్లి హారత్ రెడ్డి, గున్నాల రాము గౌడ్, తెడ్డు రాజారామ్, మామిండ్ల గణేష్, ఎక్కలదేవి శ్రీశైలం, గుమ్మడి బిక్షపతి, పిట్ల సాయి శ్రావణ్, పిట్ల శ్రీధర్ తదితరులతో పాటు భారీ సంఖ్యలో గ్రామ ప్రజలు, మహిళలు పాల్గొన్నారు.

## కండ్లపల్లిలో సోమనుగుర్తి శ్రీనివాస్ జన్మదిన వేడుకలకు మండల నాయకులు, గ్రామ ప్రజల హాజరు

**వికారాబాద్ మీడియా టుడే మే 15:-**

కండ్లపల్లి గ్రామానికి చెందిన సోమనుగుర్తి శ్రీనివాస్ జన్మదిన వేడుకలకు మండల నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయనకు పూలమాలలు వేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. గ్రామ అభివృద్ధికి ఆయన చేసిన సేవలను ప్రశంసిస్తూ భవిష్యత్తులో మరింత ప్రజాసేవ చేయాలని ఆకాంక్షించారు. కార్యక్రమం ఆనందోత్సాహాల మధ్య విజయవంతంగా ముగిసింది.



# తెలంగాణలో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ పై కీలక పత్రికా సమావేశం

**అర్హులైన ప్రతి పౌరుడు ఓటరు జాబితాలో ఉండేలా చూడటం**

**సర్' కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యం ఓటర్ల జాబితాను అత్యంత పారదర్శకంగా,కచ్చితత్వంతో సిద్ధం చేయడం**







**బాపట్ల కృష్ణమోహన్, మీడియా టుడే, మే 16:**
తెలంగాణ ప్రధాన ఎన్నికల అధికారి, ఐఏఎస్ అధికారి అయిన శ్రీ సి. సుదర్శన్ రెడ్డి, హైదరాబాద్‌లోని బీఆర్‌కేఆర్ భవన్‌లో ప్రత్యేక విస్తృత పునర్విమర్శ పై మీడియాతో ప్రసంగిస్తూ, **SIR** పక్రియను సవివరంగా వివరించారు. ఈరోజు, అనగా 16/05/2026న, జీహెచ్‌ఎంసీ కమిషనర్, హైదరాబాద్ జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్లు, జిల్లా ఎన్నికల అధికారులు మరియు ఎన్నికల రిజిస్ట్రేషన్ అధికారులతో (ఈఆర్‌ఓలు) వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సమావేశంలో, సీఈఓ జిల్లా ఎన్నికల అధికారులకు (డీఈఓలకు) ఎస్ఐఆర్ షెడ్యూల్ గురించి వివరించి, ఈ మొత్తం ప్రక్రియను సమర్థవంతంగా అమలు చేయడానికి ఒక వ్యూహాన్ని సిద్ధం చేయాలని వారికి సూచించారు. ఈ కార్యకలాపాలలో ఎన్యూమరేషన్ ఫారాల పంపిణీ, ఎన్యూమరేషన్ ఫారాలను (ఈఎఫ్) పూరించడం మరియు ఎన్యూమరేషన్ ఫారాలను సేకరించడం వంటివి ఉన్నాయి. రాజకీయ పార్టీలతో సమావేశాలు నిర్వహించాలని మరియు బూత్ స్థాయి ఏజెంట్ల (బీఎల్ఏల) భాగస్వామ్యాన్ని నిర్ధారించాలని కూడా సీఈఓ డీఈఓలకు సూచించారు. సమావేశాల మినిట్స్‌ను సరిగ్గా నమోదు చేయాలి. అంతేకాకుండా, ఎస్ఐఆర్ ప్రక్రియ మరియు ఈసీఐ నెట్ మొబైల్ అప్లికేషన్‌పై బీఎల్ఓ సూపర్‌వైజర్లు, బీఎల్ఓలు మరియు టెక్నికల్ టీమ్‌కు శిక్షణ ఇవ్వడానికి సంబంధించి కూడా సూచనలు జారీ చేయబడ్డాయి. తమతమ జిల్లాల్లోని వీవీఐపీ ఓటర్లను సరిగ్గా గుర్తించి, గుర్తించాలని, అలాగే డీఈఓ మరియు ఈఆర్ఓ స్థాయిలలో సహాయ కేంద్రాలను ఏర్పాటు చేయాలని సీఈఓ డీఈఓలు మరియు ఈఆర్ఓలందరినీ ఆదేశించారు. ఈ సమావేశంలో ఐఏఎస్ అధికారి, అదనపు సీఈఓ డాక్టర్ వాసం వెంకటేశ్వర రెడ్డి; ప్రభుత్వ అదనపు కార్యదర్శి శ్రీ శంకర్; సహాయ కార్యదర్శి ఎ.ఎస్. చారి; ఎస్‌జీడీసీకి చెందిన శ్రీ బి. చన్నయ్య; ఎస్‌జీడీసీకి చెందిన శ్రీమతి ఎన్. ప్రసూనాంబ,సంబంధిత నోడల్ అధికారులు మరియు పీఎం (ఐటీ) శ్రీ చిరంజీవి పాల్గొన్నారు.

# గ్రేటర్ హైదరాబాద్ లో అక్రమ నిర్మాణాలను ఎవరు ప్రోత్సాహిస్తున్నారు

**నిద్దురమత్తులో ఉన్నతాధికారులు**





**బాపట్ల కృష్ణమోహన్, మీడియా టుడే, మే 16:**
అంబర్ పేట బుర్జ్ గల్లి లో ఎటువంటి పర్మిషన్ లేకుండా నాలుగు ఫ్లోర్ వేసి కడుతున్నారు. అధికారులు చూసి చూడనట్టు వివరిస్తున్నారు ఈ భవనంపై జిహెచ్ఎంసి అధికారులు పూర్తిగా నిర్లక్ష్యం వహిస్తూ అక్రమార్కులతో చేతులు కలిపారు గతంలో కూడా రెండు సార్లు పేపర్లో మరియు ట్విట్టర్ లో వచ్చింది. అయినా అధికారులు పట్టించుకోవడం లేదు. ఈ బిల్డింగు అసలు పర్మిషన్ లేదు. డిప్యూటీ కమీషనర్ మారుతి దివాకర్,టౌన్ ప్లానింగ్ ఏసీపీ కృష్ణవేణి సెక్షన్ ఆఫీసర్ సత్య వర్ధన్ ఎవరు కూడా యాక్షన్ తీసుకోవడం లేదు ఎందుకు?. అధికారులే ఈ బిల్డింగు కలర్ వేయించి వైట్ పెయింట్ వేయించారు గత నాలుగు నెలల నుంచి పేపర్ లో వస్తుంది ఎవరు కూడా పట్టించుకోవడం లేదు అంటే అర్థం అవినీతి జరుగుతుంది. జిహెచ్ఎంసి ఆదాయానికి గండి కొడుతున్న అధికారులు. ఈ అధికారులు ప్రతినెల జీతం తీసుకుంటున్నారు కానీ జిహెచ్ఎంసి కి వచ్చే ఆదాయాన్ని వీళ్ళు నిర్లక్ష్యం చేస్తూ అక్రమ నిర్మాణదారుడైన బిల్డింగ్ సహకరిస్తున్నారు. ఈ బిల్డింగ్ వెంటనే సీజ్ చేయాలి జిహెచ్ఎంసి కి వచ్చే ఆదాయానికి డబ్బు కట్టాలి. ఇట్లా అధికారులు నిర్లక్ష్యం వహిస్తూ జిహెచ్ఎంసి ఆదాయానికి గండి కొడుతున్నారు ఇది మంచి పద్ధతి కాదు సీఎం రేవంత్ రెడ్డి మున్సిపల్ శాఖ మంత్రి కదా ప్రభుత్వం నడవాలంటే జిహెచ్ఎంసి ఆదాయానికి డబ్బు కట్టాల్సిందే లేని యెడల బిల్డింగ్ ని సీజ్ చేయండి.

# సిక్కిం రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు ఉపరాష్ట్రపతి హాజరు



**గ్యాంగ్‌టక్, మే 16**
సిక్కిం రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో పాల్గొనేందుకు భారత ఉపరాష్ట్రపతి సి. పి. రాధాకృష్ణన్ శనివారం గ్యాంగ్‌టక్‌కు చేరుకున్నారు. ఆయన రాక సందర్భంగా రాష్ట్ర ప్రముఖులు ఘన స్వాగతం పలికారు. గ్యాంగ్‌టక్‌లోని లోక్ భవన్‌కు చేరుకున్న ఉపరాష్ట్రపతికి సిక్కిం గవర్నర్ ఓం ప్రకాశ్ మాథూర్, ముఖ్యమంత్రి ప్రేమ్ సింగ్ తమాంగ్‌తో పాటు పలువురు ప్రముఖులు ఆత్మీయ స్వాగతం తెలిపారు. ఉపరాష్ట్రపతి రాక సందర్భంగా ప్రత్యేక గౌరవ వందనం నిర్వహించారు. రాష్ట్ర ప్రోటోకాల్ ప్రకారం ఆయనకు అధికారిక మర్యాదలు అందజేశారు. సిక్కిం రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఈ వేడుకల్లో పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు, సాంస్కృతిక బృందాలు పాల్గొంటున్నాయి. రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు సిక్కిం సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించేలా నిర్వహిస్తున్నట్లు అధికారులు తెలిపారు. ఉపరాష్ట్రపతి పాల్గొనడం ఈ వేడుకలకు మరింత ప్రాధాన్యతను తీసుకువచ్చిందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమం, జాతీయ ఐక్యత వంటి అంశాలపై ప్రత్యేక కార్యక్రమాలు కూడా నిర్వహించనున్నట్లు సమాచారం.

# ప్రసాదం తిన్న 62 మంది అస్వస్థత..

**ఉత్తర ప్రదేశ్, మే 16:**
ఉత్తర ప్రదేశ్‌లోని ఒక గ్రామంలో నిర్వహించిన ఆధ్యాత్మిక కార్యక్రమం అనంతరం ప్రసాదం తిన్న భక్తులు ఒక్కసారిగా అస్వస్థతకు గురవడంతో కలకలం రేగింది. ఈ ఘటన కన్నౌజ్ జిల్లాలోని సిమౌపూర్ గ్రామంలో శుక్రవారం రాత్రి చోటుచేసుకుంది. ఘటనలో మొత్తం 62 మంది వరకు అనారోగ్యానికి గురైనట్లు అధికారులు వెల్లడించారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం సిమౌపూర్ గ్రామానికి చెందిన మున్నాలాల్ కశ్యప్ తన నివాసంలో ఆధ్యాత్మిక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బంధువులు, సన్నిహితులు, గ్రామస్థులను ఆహ్వానించారు. కార్యక్రమం ముగిసిన అనంతరం హాజరైన వారికి భోజన ప్రసాదం పంపిణీ చేశారు. అయితే ప్రసాదం తీసుకున్న కొన్ని గంటలకే పలువురిలో అస్వస్థత లక్షణాలు కనిపించాయి. మొదట కడుపునొప్పి, వాంతులు, విరేచనాలు మొదలవగా ఆ తర్వాత కొందరి ఆరోగ్య పరిస్థితి మరింత బలహీనంగా మారింది. దీంతో కుటుంబ సభ్యులు ఆందోళనకు గురయ్యారు. ప్రాథమికంగా బాధితులను సమీపంలోని ప్రైవేటు క్లినిక్‌లకు తరలించి చికిత్స అందించారు. అయితే ఒకేసారి పెద్ద సంఖ్యలో ఒకే రకమైన లక్షణాలు బయటపడటంతో పరిస్థితి తీవ్రతరమైందని భావించిన వైద్యులు వారిని జిల్లా ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. మొత్తం 62 మంది ఆస్పత్రిలో చేరినట్లు సమాచారం. ప్రస్తుతం వారికి వైద్యుల పర్యవేక్షణలో చికిత్స కొనసాగుతోంది. బాధితుల పరిస్థితి స్థిరంగానే ఉందని, ఎవరికీ ప్రాణాపాయం లేదని వైద్యాధికారులు వెల్లడించారు. ఇదిలా ఉండగా ఘటనకు గల అసలు కారణాలపై అధికారులు దర్యాప్తు ప్రారంభించారు.

# పాకిస్థాన్‌కు భారత సైన్యాధిపతి ఘాటు హెచ్చరిక

**ఉగ్రవాదానికి మద్దతిస్తే పరిణామాలు తీవ్రం**

**దేశ భవిష్యత్తును పాక్ తానే నిర్ణయించుకోవాలి**

**ఉగ్రవాదంపై రాజీ ఉండదన్న భారత వైఖరి**




**న్యూఢిల్లీ, మే 16**
పాకిస్థాన్ ఉగ్రవాదులకు మద్దతు కొనసాగించి వారిని భారత్‌పైకి ప్రేరేపిస్తే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని భారత సైన్యాధిపతి ఉపేంద్ర ద్వివేది ఘాటుగా హెచ్చరించారు. ఉగ్రవాదాన్ని ప్రోత్సహించడం కొనసాగిస్తే ప్రపంచ చరిత్రలో పాకిస్థాన్‌కు స్థానం ఉండాలా లేదా అన్నది ఆ దేశమే నిర్ణయించుకోవాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. న్యూఢిల్లీలోని మానేక్‌షా కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్న ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. దేశ భద్రత విషయంలో భారత్ ఎలాంటి రాజీకి సిద్ధంగా ఉండదని, ఉగ్రవాదాన్ని కఠినంగా ఎదుర్కొంటూనే ఉంటామని తెలిపారు. కార్యక్రమంలో భాగంగా గతంలో చేపట్టిన "సింధూర్ ఆపరేషన్" తరహా పరిస్థితులు మళ్లీ ఏర్పడితే భారత వైఖరి ఎలా ఉంటుందని ప్రశ్నించగా, దీనికి సమాధానంగా ఆయన పాకిస్థాన్‌కు నేరుగా హెచ్చరికలు జారీ చేశారు. దేశ భద్రతకు ముప్పు ఏర్పడితే తగిన చర్యలు తీసుకోవడం కొనసాగుతుందని పేర్కొన్నారు. భారత్‌పై ఉగ్రవాద కార్యకలాపాలు ప్రోత్సహించే శక్తులను ఎట్టి పరిస్థితుల్లో సహించబోమని ఆయన స్పష్టం చేశారు. దేశ సార్వభౌమత్వాన్ని కాపాడేందుకు అవసరమైన ప్రతి చర్య చేపడతామని వెల్లడించారు. గత ఏడాది మే ఏడో తేదీన భారత దళాలు "సింధూర్ ఆపరేషన్" చేపట్టిన విషయం తెలిసిందే. పాక్ ఆక్రమిత కశ్మీర్‌లో ఉన్న ఉగ్రవాద స్థావరాలపై లక్ష్యబద్ధంగా దాడులు నిర్వహించి వాటిని ధ్వంసం చేశాయి. ఆ తర్వాత పాకిస్థాన్ ప్రతిదాడులకు ప్రయత్నించినప్పటికీ భారత బలగాలు సమర్థంగా తిప్పికొట్టాయి. దాదాపు ఎనభై ఎనిమిది గంటల పాటు ఇరు దేశాల మధ్య ఉద్రిక్త పరిస్థితులు కొనసాగగా, అనంతరం మే పదో తేదీన కాల్పుల విరమణ అమలులోకి వచ్చింది.

# వైద్య రంగంలో స్వదేశీ ఆవిష్కరణలకు ప్రోత్సాహం

**వైద్య సాంకేతికతపై ప్రత్యేక దృష్టి**

**ఆరోగ్య రంగ సంస్కరణలపై కీలక వ్యాఖ్యలు**

**ఘనంగా నిర్వహించిన పట్టాభిషేక వేడుకలు**

**న్యూఢిల్లీ, మే 16** కేరళలోని తిరువనంతపురం శ్రీ చిత్ర తిరునాళ్ వైద్య విజ్ఞాన, సాంకేతిక సంస్థ నలభై రెండో బ్యాచ్ వార్షిక పట్టాభిషేక కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కేంద్ర శాస్త్ర సాంకేతిక, భూవిజ్ఞాన శాఖ సహాయ మంత్రి జితేంద్ర సింగ్ వర్చువల్ విధానంలో హాజరై ప్రసంగించారు. కార్యక్రమంలో కేంద్ర ఆరోగ్య శాఖ కార్యదర్శి పుణ్య సలిలా శ్రీవాస్తవ కూడా పాల్గొన్నారు. వైద్య పరికరాల తయారీలో స్వదేశీ ఆవిష్కరణలు, తక్కువ వ్యయంతో సాంకేతిక పరిజ్ఞానం అభివృద్ధి చేయడంలో ఈ సంస్థ కీలకపాత్ర పోషిస్తోందని జితేంద్ర సింగ్ ప్రశంసించారు. పరిశోధనలను పరిశ్రమలకు అనుసంధానం చేసి సాంకేతికత బదిలీలో కూడా సంస్థ విజయవంతంగా ముందుకు సాగుతోందని పేర్కొన్నారు. దేశంలో ఆరోగ్య సేవలను మరింత ప్రజలకు చేరువ చేసే లక్ష్యంతో అమలు చేస్తున్న ఆయుష్మాన్ భారత్ కార్యక్రమంపై కూడా ఈ సందర్భంగా చర్చించారు. ఆరోగ్య సంరక్షణలో సమగ్ర విధానాన్ని అనుసరిస్తూ సంక్షేమం ఆధారిత వైద్య సేవలు, డిజిటల్ ఆరోగ్య వ్యవస్థలను మరింత బలోపేతం చేస్తున్నట్లు తెలిపారు. వైద్య పరికరాలు, సాధారణ ఔషధాల రంగంలో పరిశోధనలకు ఊతమిచ్చేలా పలు నియంత్రణ




సంస్కరణలు చేపడుతున్నట్లు పుణ్య సలిలా శ్రీవాస్తవ పేర్కొన్నారు. పరిశోధన ప్రక్రియలను సులభతరం చేసి వైద్య రంగంలో ఆవిష్కరణలకు మరింత అవకాశాలు కల్పిస్తున్నామని తెలిపారు. ఇంజినీర్లు, వైద్యులు కలిసి పనిచేస్తూ వైద్య పరికరాల తయారీలో కొత్త ఆవిష్కరణలు తీసుకురావడం అభినందనీయమని ఆమె పేర్కొన్నారు. అభివృద్ధి చెందిన భారత నిర్మాణంలో విద్యార్థులు నైతిక విలువలు, మానవత్వం, శాస్త్రీయ దృక్పథాన్ని పాటించాలని పిలుపునిచ్చారు. ఈ పట్టాభిషేక కార్యక్రమంలో మొత్తం 130 మంది విద్యార్థులు వివిధ కోర్సుల్లో పట్టాలు అందుకున్నారు. అత్యున్నత వైద్య విద్య, ప్రజారోగ్యం, పరిశోధన, న్యూరో విజ్ఞాన శాస్త్ర విభాగాలకు సంబంధించిన పలు కోర్సుల విద్యార్థులకు డిగ్రీలు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమం విద్యార్థుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపిందని నిర్వాహకులు తెలిపారు.

Printed, Published, Editor and owned by K.Koteshwar Rao, Ph.9052477378,#6-1-106, 1st Floor, shop No. 13&14&, near Post office Khairatabad, Hyderabad-04, T.S. RNI No. APTEL/2013/54465, Volme: 12, Issu:103